భద్రాద్రి మాస్టర్‌ప్లాన్‌కు

గ్రీన్‌సిగ్నల్!

చినజీయర్‌స్వామిని కలిసిన మంత్రి తుమ్మల, ఆర్కిటెక్ట్ ఆనంద్‌సాయి

రామాలయ అభివృద్ధి ప్రణాళికలపై కుదిరిన ఏకాభిప్రాయం

వారంలో సీఎంకు అందజేత

కేసీఆర్ ఆమోదమే తరువాయి

16



హైదరాబాద్‌లో చినజీయర్‌స్వామిని కలిసి భద్రాద్రి మాస్టర్‌ప్లాన్‌పై చర్చిస్తున్న మంత్రి తుమ్మల, ఆర్కిటెక్ట్ ఆనంద్‌సాయి

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



16

భద్రాద్రి

కొత్తగూడెం

మంగళవారం 1 ఆగస్టు 2017



అమ్మపాలు.. అమృతం

బిడ్డ ఆరోగ్యానికి తల్లిపాలే శ్రేయస్కరం

ముర్రుపాలతో ఎదుగుదలకు పునాది

అపోహలు వీడండి.. అవగాహన పెంచుకోండి

నేటినుంచి తల్లిపాల వారోత్సవాలు

క్యార్.. క్యార్ మని బిడ్డ ఏడ్చిందంటే.. తల్లి పాల కోసమేనని అర్థం. తల్లి పాలు బిడ్డకు ఎంతో శ్రేష్ఠం.. సంపూర్ణ ఆహారం.. దీర్ఘాయుష్షునిచ్చే అమృతం. మొదటి ఆరు నెలలు శిశువుకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి. ఫలితంగా జీర్ణకోశ సంబంధ సమస్యలు ఉండవు. వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. కానీ ఇటీవల కాలంలో పాశ్చాత్య సంస్కృతి మోజులో పడుతున్న చాలామంది అతివలు పాలివ్వడం వల్ల అందం చెడిపోతుందనే అపోహ పడుతున్నారు. అలాంటి వారిలో అవగాహన పెంచడానికి ప్రభుత్వం ప్రతీ ఏటా లాగానే నేటినుంచి 'తల్లిపాల వారోత్సవాల'ను నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం...

సెంటర్‌స్ప్రెడ్‌లో..

- అశ్వారావు పేట రూరల్/ఖమ్మంకమాన్‌బజార్

నూతన ఒరవడి



పాఠశాలల్లో '3ఆర్స్'కు నేడు శ్రీకారం

విద్యార్థుల్లో అభ్యసనా శక్తి పెంపే లక్ష్యంగా కార్యక్రమం

60రోజుల యాక్షన్‌ప్లాన్‌తో అమలుకు అంతా సిద్ధం

11

ఉపాధ్యాయులకు నిర్వహణ ఓ సవాల్!

ఇరుజిల్లాల్లో పూర్తయిన బేస్‌లైన్ టెస్ట్



పాల్వంచలో మొక్కలు నాటుతున్న వివిధ శాఖల అధికారులు (ఫైల్)

20రోజులు.. 55%

జిల్లాలో ముమ్మరంగా మూడోవిడత హరితహారం

లక్ష్యం 1.60కోట్లు.. నాటిన మొక్కలు 87.58 లక్షలు

ఉత్సాహంగా పాల్గొంటున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

వర్షాలుంటే మరింత ముందుకు...

11

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన హరితహారం కార్యక్రమం జిల్లాలో ఉత్సాహంగా సాగుతోంది. ప్రజాప్రతినిధులు, అధికారులతో పాటు విద్యార్థులు, యువత, అన్నిరంగాల ప్రజలు భాగస్వాములవుతున్నారు. మూడోవిడత కార్యక్రమం ప్రారంభమైన 20రోజుల్లో 55శాతం లక్ష్యం పూర్తయ్యింది. అయితే ఇటీవల వరుణుడు ముఖం చాటేయడం... మొక్కలు నాటే కార్యక్రమానికి అవాంతరంగా మారింది.

- ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం

మోదం.. ఖేదం

ఉద్రిక్తంగా కేటీపీఎస్

అయోమయంలో కాంట్రాక్టు కార్మికులు

కొందరు వేడుకల్లో..

మరికొందరు నిర్వేదంలో..

16

తండాలకు.. పంచాయతీ యోగం..?

గుర్తింపునకు ప్రభుత్వ యోచన

జిల్లాలో 137, ఖమ్మం జిల్లాలో 65 కొత్తవి..

ప్రభుత్వానికి అధికారుల నివేదిక

8

ఈ ఏడాది చివరి నాటికి ఏర్పాట్లు పూర్తి..?

అడవిపల్లెలో రెండిళ్లకో ఉద్యోగి

గడ్డంపల్లి గ్రామంలో అటెండర్ నుంచి తహసీల్దార్ వరకు..

గ్రామంలో అందరూ అక్షరాస్యులే.. ● ఆదర్శంగా నిలుస్తున్న మన్యం గ్రామం

మన్యం గ్రామంలో విద్యా కుసుమాలు విరబూశాయి. ఉద్యోగ ఫలాలు అందిస్తున్నాయి. మారుమూల కుగ్రామంలో అక్షర సుగంధ పరిమళాలు వెదజల్లుతున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలో 60 గ్రామాలు. ఈ ఊళ్ళనింటిలోకెల్లా చాలా చిన్నది గడ్డంపల్లి గిరిజన గ్రామం. కాని ఇక్కడ విద్యావంతులు అధికం. 54 ఇళ్లున్న ఈ గిరిజన పల్లెలో ప్రతిఒక్కరూ సంతకం చేయగలరు. రెండిళ్లకో ప్రభుత్వ ఉద్యోగి ఉండటం ఇక్కడి ప్రత్యేకత. అటెంటర్ నుంచి తహసీల్దార్ వరకు వివిధ కొలువుల్లో ఉన్నారు. ఇక్కడ కనీసం పదో తరగతి వరకు చదవని యువతే లేదు.

- పినపాక



గడ్డంపల్లి గ్రామం

గడ్డంపల్లిలో ప్రతి ఒక్కరికీ చదువంటే మక్కువ. వ్యవసాయమే జీవనాధారమైన ఈ పల్లెల్లో యువత మొదలు వృద్ధుల వరకు ప్రతిఒక్కరూ కనీసం సంతకం చేయగల అక్షరజ్ఞానం కలిగిఉన్నారు. ఈ గ్రామంలో కనీసం పదో తరగతి వరకు చదవని యువతీ యువకులు లేరు. మండలంలోని మొత్తం 106 గ్రామాల్లోకెల్లా ఇక్కడే అత్యధికులు విద్యావంతులు, ఉద్యోగుఉన్నారు.

వివరాలివే..

గ్రామానికి చెందిన కలివేటి బ్రహ్మయ్య తహసీల్దార్‌గా జిల్లాల్లోని వివిధ మండలాల్లో పనిచేసి ఇటీవలే పదవీవిరమణ పొందారు. పోలిబోయిన అరుణ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యురాలుగా దుమ్ముగూడెం, మండలంలో పనిచేస్తున్నారు. ఏడుగురు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నారు. పోలీస్ వృత్తిలో ముగ్గురు పలు ప్రభుత్వ కార్యాలయాల్లో అటెండర్లుగా, ముగ్గురు అంగన్‌వాడీ సూపర్‌వైజర్లుగా ఒకరు, వీఆర్‌వోగా ఒకరు ఏఎన్‌ఎంగా మరొకరు, ఫారెస్ట్ గార్డు, ల్యాబ్ టెక్నీషియన్, హోంగార్డులుగా యువకులు పనిచేస్తున్నారు.

రాజకీయాల్లోనూ..

ఇదే గ్రామానికి చెందిన గుమ్మడిశెట్టి అనే వ్యక్తి 1976లోనే ఇంజనీరింగ్ చదివి గిరిజన అభ్యుదయ సంఘంలో ప్రధాన కార్యదర్శిగా పనిచేసి అనంతరం మండల ఎంపీపీగా కూడా పనిచేశారు. ఆయన స్ఫూర్తితోనే గ్రామస్థులు చదువులపై ఎక్కువ శ్రద్ధ చూపుతున్నారు. ఇక్కడివారు రాజకీయ రాంగాల్లోనూ రాణిస్తున్నారు. గుమ్మడిపుల్లయ్య అనే వ్యక్తి ట్రైకార్ చైర్మన్‌గా పనిచేయగా, పడిగ నాగయ్య అనే గిరిజన విద్యావంతుడు రెండేళ్ల క్రితం వరకూ పినపాక ఎంపీపీగా పనిచేశారు. ఈయన భద్రాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మెంబరుగా, జిల్లా టెలికాం అడ్వయిజరీ కమిటీ సభ్యులుగా కూడా పనిచేశారు. ఈ పల్లెలో హైస్కూల్ సౌకర్యం లేకపోయినప్పటికీ విద్యార్థులు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న పినపాకకు నడిచివెళ్లి చదివారు. ఇపుడు చదువులు పూర్తిచేసిన పలువురు ఉద్యోగ ప్రయత్నాల్లో ఉన్నారు.

గిరిజన గ్రామాలకే ఆదర్శం మా గ్రామం
- కలివేటి బ్రహ్మయ్య, రిటైర్డ్ తహసీల్దార్



మా గ్రామంలోని యువతీ, యువకులందరూ విద్యావంతులే. గ్రామస్థులు ఎక్కువ మంది ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. గిరిజన గ్రామాలకే మా గ్రామం ఆదర్శంగా నిలుస్తోంది. 35ఏళ్ల క్రితం రెవెన్యూశాఖలో ఉద్యోగం పొంది అంచెలంచెలుగా ఎదిగి తహసీల్దార్‌గా పేదలకు అనేక సేవలందించా. ఈ వృత్తినాకు ఎంతో సంతృప్తినిచ్చింది. గ్రామంలోని యువకులంతా ఖాళీగా ఉండకుండా కాంపిటేటివ్ ఎగ్జామ్స్ కోస నిత్యం ప్రిపేరవుతూ ఉంటారు.

తల్లితండ్రుల ప్రోత్సాహంతోనే చదువుకున్నా
- పి.అనిల్‌కుమార్, ఉపాధ్యాయుడు



కష్టనష్టాలకు ఓర్చి మా తల్లితండ్రులు మమ్మల్ని బాగా చదివించారు. వారి ప్రోత్సాహం వల్లే నేను ఉపాధ్యాయ వృత్తిలో స్థిరపడ్డాను. 2001లో ఉద్యోగం సంపాదించి ప్రస్తుతం మణుగూరు మండలం సాంబాయిగూడెం జిల్లా పరిషత్ పాఠశాలలో పనిచేస్తున్నా. మా గ్రామంలోని అందరూ తమ పిల్లలను బాగా చదివించాలని ఆశపడుతున్నారు. దానికి తగినట్లుగానే పిల్లలంతా చక్కగా పాఠశాలకు వెళుతున్నారు. పునాది గట్టిగా ఉంటేనే భవిత బాగుంటుంది.

వైద్యవృత్తిలో స్థిరపడ్డా..
- పొలెబోయిన అరుణ, ప్రభుత్వ వైద్యురాలు



మా గ్రామస్థులు చదువు పట్ల బాగా మక్కువ చూపిస్తారు. చదువుకుంటనే మా గ్రామంలో విలువ. ఈ ఉద్దేశ్యంతోనే చిన్ననాటి నుంచి బాగా చదివాను. ప్రభుత్వ వైదుయరాలిగా ఉద్యోగం సంపాదించి ప్రస్తుతం దుమ్ముగూడెం మండలంలో పనిచేస్తున్నా. పట్టుదల, కృషి ఉంటే అందరూ విజయాలు సాధిస్తారు. ఆడ, మగ అనే బేధం లేకుండా అందరూ విద్యావంతులై ఆదర్శంగా నిలుస్తున్నారు. మా గ్రామాన్ని మిగతా వారు ఆదర్శంగా తీసుకొంటున్నారు.

పేదరికం జీవిత పాఠాలను నేర్పింది

బి.సత్యనారాయణ, సబ్ ఇన్‌స్పెక్టర్, పాల్వంచ రూరల్

ఇంటర్వ్యూ Interview



పేదరికం జీవిత పాఠాలను నేర్పింది. చిన్నపాటి వ్యవసాయ కుటుంబం భవిష్యత్తును నిర్దేశించింది. తల్లిదండ్రులు స్ఫూర్తిదాయకంగా నిలిచారు. సర్కారు బడిలో చదివి చక్కని ఉద్యోగం సాధించారు. ఆద్యాంతం కష్టాలను దిగమింగి ఉన్నత స్థానం సాధించారు. ప్రజల మధ్యలో ఉండి ఫ్రెండ్లీ పోలీసింగ్ ఐకాన్ పేరుతెచ్చుకున్నారు పాల్వంచ రూరల్ ఎస్ఐ బి.సత్యనారాయణ. 'ఆంధ్రజ్యోతి' ఆత్మీయ పలుకరింపుతో కాసేపు ముచ్చటించారు. ఆ వివరాలు ఈయన మాటల్లోనే..

- పాల్వంచ రూరల్

చదువంటే ఇష్టం

నాకు చదువంటే ఎంతో ఇష్టం. చిన్నప్పుడు పలక పట్టుకుంటే నిండేదాకా ఎకబిగిన రాసేవాణ్ని. చందమామ కథలు చదవడం ఇష్టం. డోర్నకల్ మండలం ములకలపల్లి మా సొంతూరు. అమ్మా..నాన్నలకు తోడుగా ఉంటూ పొలం పనులకు వెళ్లే వాడిని.

పది వరకు సొంతూరులోనే..

ఒకటో తరగతి నుంచి 10వతరగతి వరకు స్వగ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివా. ఆతర్వాత ఇంటర్మీడియట్ ఖమ్మం నయాబజార్ కళాశాలలో పూర్తిచేశా. ఆతర్వాత డిగ్రీ, ఎస్సార్ అండ్ బీజీఎన్నార్ కాలేజీ ఖమ్మంలో చదివి ఎంఏ చరిత్ర కాకతీయ వర్సిటీలో పూర్తిచేశా.

2005లో ఉద్యోగంలోకి

క్రీడలపై ఉన్న మక్కువ తో అప్పటికే రాష్ట్రస్థాయిలో క్రీడాకారుగా గుర్తింపు ఉంది. ఎస్ఐ ఎంపికలకు వెళ్లి అర్హత పొందాను. 2005లో ఎస్ఐగా ఉద్యోగంలో చేరాను. పేదరికం నుంచి ఈఉద్యోగంలో చేరిన తర్వాత పేదల సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తుంటే ఎంతో తృప్తినిస్తుంది.

బస్సు మిస్సయితే కాలేజీ బంద్

ఇంటర్,డిగ్రీ చదువుకునే రోజుల్లో మా ఊరి నుంచి వెళ్లే ఎర్రబస్సు ఒకటే ఉండేది. ఉదయం లేవగానే పొలం పనులు చూసుకొని ఎర్రబస్సుకోసం ఎదురుచూస్తుండేవాళ్లం. అది మిస్సయితే ఆరోజు కాలేజీకి డుమ్మానే. ఉదయం, సాయంత్రం మాత్రమే బస్సుసౌకర్యం ఉండేది. బస్సులో కిక్కిరిసిన జనాలు ఉండేవాళ్లు. అయినా తిప్పలు పడి కాలేజీకి వెళ్లేవాళ్లం. పరీక్షలు వస్తున్నయ్యంటే అందరం కలిసి చదువుకొనేవాళ్లం. ఒకరి పుస్తకాలు మరొకరు వంతుల వారీఆ చదవడం ఇప్పటికీ గుర్తుంది.

---

665 ఉద్యోగాలకు సింగరేణి ప్రకటన

ఉద్యోగం

రాష్ట్రంలోని నిరుద్యోగ

షెడ్యూల్డ్ తెగల అభ్యర్థులకు సదవకాశం

సద్వినియోగం చేసుకోవాలని కోరిన

సింగరేణి సీఎండీ శ్రీధర్

ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం: తెలంగాణ రాష్ట్రంలోని షెడ్యూల్డ్ తెగల నిరుద్యోగ యువత కోసం సింగరేణి సంస్థ పెద్ద ఎత్తున ఉద్యోగ నియామకాలకు ప్రకటన వెలువడింది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీఎండీ ఎన్. శ్రీధర్ పేర్కొన్నారు. సింగరేణి సంస్థలో ఒకేసారి 665బదిలీ వర్కర్ ఉద్యోగాలను ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన షెడ్యూల్డ్ తెగల అభ్యర్థులతో భర్తీ చేయడానికి సంస్థ సోమవారం నోటిఫికేషన్ విడుదల చేసిందని తెలిపారు. ఈ ఏడాది జనవరి 1తేదీ నాటికీ 18 ఏళ్లు నిండి 45 ఏళ్లు దాటని తెలంగాణ రాష్ట్రానికి చెందిన షెడ్యూల్డ్ తెగల (పురుషులు) అభ్యర్థులు అర్హులని తెలిపారు. దీనికిగాను 10వ తరగతి లేదా దానికి సమానమైన విద్యార్హతతో ఉత్తీర్ణులై ఉండాలన్నారు. వచ్చిన దరఖాస్తుదారుల్లో అర్హులకు తెలుగు మాధ్యమంలో రాత పరీక్ష నిర్వహిస్తామన్నారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు సింగరేణికి వెబ్‌సైట్‌లోని కెరీర్స్ పేజీలో ఉన్నాయని తెలిపారు. ఆగస్టు ఏడో తేదీ నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. సెప్టెంబర్ రెండో తేదీ వరకు అవకాశం ఉందన్నారు. పూర్తి వివరాలతో కూడిన హార్డ్‌కాపీని సెప్టెంబర్ 12తేదీలోగా ప్రకటనలో పేర్కొన్న చిరునామాకు పంపించాలన్నారు.



నియామకాల ప్రక్రియ పారదర్శకత పద్ధతిలో త్వరితగతిన పూర్తిచేయాలని జీఎం (పర్సనల్) ఆర్‌సీఐఆర్ అండ్ పీఎంను సంస్థ సీఎండీ ఎన్. శ్రీధర్ ఆదేశించారు. ఇటువంటి సదవకాశాన్ని తెలంగాణ రాష్ట్రంలోని షెడ్యూల్డ్ తెగల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు.

ఆధ్యాత్మికం

రామయ్యకు ఘనంగా

నిత్య కల్యాణం

భద్రాచలం: స్వామి వారికి నిత్య కల్యాణ మండపంలో నిత్య కల్యాణం సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అంతకు ముందు స్వామి వారిని నిత్య కల్యాణ మండప వేదిక వద్దకు తీసుకురాగా సహస్రనామార్చన తొలుత నిర్వహించారు.



స్వామివారు, అమ్మవారు

మినీ లోకం



ఆశ్రమ పాఠశాలలో ప్రక్షాళన

ఐలాపురం ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎంతో పాటు నలుగురు ఉపాధ్యాయులపై బదిలీవేటు

'ఆంధ్రజ్యోతి' వరుస కథనాలకు స్పందన

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

పినపాక: పినపాక మండలం ఎల్సిరెడ్డిపల్లి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల ప్రక్షాళనకు ఐటీడీఏ అధికారులు పూనుకున్నారు. పాఠశాల హెచ్‌ఎం లీలలపై అధికారులు ఘాటుగా స్పందించారు. జూలై17న పాఠశాల హెచ్‌ఎం సునీత సమీప బంధువైన యువకుడు అదే పాఠశాలకు చెం దిన 8వ తరగతి విద్యార్థినిపై లైంగిక దాడికి యత్నించిన విషయం విధితమే. దీనిపై 18వ తేదీ నుంచి 'ఆంధ్రజ్యోతి'లో వరుస కథనాలు వెలువడ్డాయి. దీంతో స్పందించిన జిల్లా కలెక్టర్ సోమవారం హెచ్‌ఎం సునీతతో పాటు మరో నలుగురు ఉపాధ్యాయులపై వేటు వేశారు. తప్పును కప్పిపుచ్చుకునేందుకు హెచ్‌ఎం 'ఆంధ్రజ్యోతి'పై అక్కసు వెల్లగక్కినప్పటికీ ఆమె లీలలపై కథనాలు వెలువడ్డాయి. దీనికి స్పందించిన ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ రామ్మూర్తి, ఏటీడీవో జహీరుద్దీన్‌లు ఆశ్రమ పాఠశాలలో సుదీర్ఘంగా విచారణ జరిపారు. ఈ విచారణ క్రమంలో కూడా ఉపాధ్యాయులు రెండు వర్గాలుగా విడిపోయి కొంత మంది గిరిజన ఉపాధ్యాయులు హెచ్‌ఎంకు వత్తాసు పలకగా.. మరికొందరు ఉపాధ్యాయులు పాఠశాలలో జరుగుతున్న పరిణామాలను పూసగుచ్చినట్లు వివరించారు. ఇదే సమయంలో విద్యార్థులు కూడా తమకు ఎదురైన ఇబ్బందులను విచారణ అధికారులకు వివరించగా హెచ్‌ఎంతో పాటు మరో నలుగురు ఉపాధ్యాయులపై ఐటీడీఏ ఇన్‌చార్జ్ పీవో, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు బదిలీవేటువేశారు. హెచ్‌ఎం సునీతను ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలం మూలపోచారంకు బదిలీ చేయగా.. ఉపాధ్యాయులు నందాను కిన్నెరసానికి, బాలాజీని ఐటిడిఏ ఆఫీస్‌కు, ఉమాదేవిని జూలూరుపాడు మండలం పడమటి నర్సాపురం పాఠశాలకు బదిలీ చేశారు. పిడి పద్మను దుమ్ముగూడెం మండలం గౌరారానికి బదిలీ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీచేశారు. ఒకేసారి ఐదుగురు గిరిజన ఉపాధ్యాయులపై బదిలీవేటు పడటం సబ్‌డివిజన్‌లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

బాల కార్మికులతో పనులు చేయిస్తే చర్యలు

● జిల్లా పిల్లల సంరక్షణాధికారి శివకుమారి

ఇల్లెందురూరల్: బాలకార్మికులతో పనులు చేయిస్తే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని డిస్ట్రిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శివకుమారి హెచ్చరించారు. సోమవారం ఐసీడీఎస్ ఇల్లెందు కార్యాలయంలో 'ఆపరేషన్ ముస్కాన్' ద్వారా బాలకార్మికుల తల్లిదండ్రులకు, యజమానులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మా ట్లాడుతూ 14 సంవత్సరాల లోపు చిన్నారులను పనిలో పెట్టుకున్న, వారితో పనులు చేయించుకున్న వారిపై ఎఫ్ఐఆర్ నమోదుచేస్తామని హెచ్చరించారు. ఈ ఏడాది ఆపరేషన్ ముస్కాన్ ద్వారా జిల్లాలో 130 కేసులను నమోదుచేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా చైల్డ్‌వెల్ఫేర్ కమిటీ సభ్యులు రామ్మూర్తి, గాంధీ, రాజేశ్వరీ, అసిస్టెంట్ లేబర్‌ఆఫీసర్ ఈ. ఉప్పలయ్య, సీడీపీవో దయామని పాల్గొన్నారు.



దుకాణాల యజమానులతో మాట్లాడుతున్న సీడబ్ల్యూసీ అధికారులు

30 నుంచి జోనల్‌స్థాయి క్రీడలు

భద్రాచలంటౌన్: జిల్లాలోని ఎనిమిది జోన్లలో ఈనెల 30 నుంచి జోనల్‌స్థాయి క్రీడలు ప్రారంభించనున్నట్లు జిల్లా క్రీడల అధికారి బోళ్ల వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పాఠశాలల క్రీడలు యు/14, బాలుర, బాలికలు యు/17 విభాగాల్లో క్రీడలు జరుగనున్నాయని తెలిపారు. కొత్తగూడెం, చంద్రుగొండ, అశ్వారావుపేట, పాల్వంచ, ఇల్లందు, పినపాక, మణుగూరు, భద్రాచలంలోని జోన్లలో ఈ క్రీడలు జరుగుతాయని తెలిపారు. ఈనెల 30నాటికి మండల స్థాయిలో సెప్టెంబరు 8న జోనల్‌స్థాయి క్రీడలు, సెప్టెంబరు 9, 10తేదీల్లో జిల్లా స్థాయిలో క్రీడలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని 23 మండలాలను ఎనిమిది జోన్లుగా విభజించి క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

రేషన్‌బియ్యం పట్టివేత

ఇల్లెందుటౌన్: మహబూబాబాద్ జిల్లాలోని గార్ల నుంచి అక్రమంగా కాకినాడ పోర్టుకు తరలిపోతున్న రేషన్‌బియ్యాన్ని సోమవారం ఇల్లెందు పోలీసులు పట్టుకున్నారు. సోమవారం ఇల్లెందులోని స్ట్రట్‌ఫిట్ బస్తీ సమీపంలో వాహనాలు తనిఖీచేస్తుండా ఓ వాహనంలో అక్రమంగా తరలుతున్న సుమారు 30క్వింటాళ్ల రేషన్‌బియ్యాన్ని గుర్తించారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నట్లు సీఐ వేణుచందర్ తెలిపారు. బోలిరో వాహనంతోపాటు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు.

ఎన్డీదళ సభ్యుడి అరెస్ట్



వివరాలు వెల్లడిస్తున్న ఎస్సై ప్రవీణ్

ఇల్లెందు: న్యూడెమోక్రసీ రాయలవర్గానికి చెందిన మధు దళం సభ్యుడు జోగరవి ఎలియాస్ రమేష్‌ను సోమవారం సాయంత్రం పోలీసులు అరెస్ట్‌చేశారు. ఇల్లెందు మండలం మర్రిగూడెం సమీపంలో మావోయిస్టు వారోత్సవాల సందర్భంగా కొమరారం ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా రవి పారిపోతూ పట్టుబడినట్లు ఎస్ఐ తెలిపారు. రవి శెట్టిపెల్లి ఏరియాలో జేసీబీ, ద్విచక్ర వాహనాలు దగ్ధం చేసిన కేసులో నిందితుడిగా వున్నట్లు తెలిపారు. రవి ఇల్లెందు మండలం ఏడుప్పలగూడెం గ్రామానికి చెందినవాడు.

వేర్వేరు కారణాలతో

ఇద్దరి ఆత్మహత్యాయత్నం

దమ్మపేట/దుమ్ముగూడెం: తండ్రి మందలించాడని విద్యార్థిని బాత్‌రూం క్లీనింగ్ యాసిడ్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఈ సంఘటన దమ్మపేట మండలంలోని అంకంపాలెం బాలికల ఆశ్రమ పాఠశాలలో సోమవారం జరిగింది. చంద్రుగొండ మండలం, సత్యనారాయణపురం గ్రామానికి చెందిన చందన ఎనిమిదో తరగతి చదువుతోంది. ఇటీవల ఆమె తండ్రి సమ్మయ్య పాఠశాలకు వచ్చిన సమయం వాచ్‌మెన్ చందనపై ఫిర్యాదు చేసింది. తదనంతర కాలంలో పాఠశాలలో ఆటలకు డబ్బులు కట్టాలని డబ్బులు పంపాలని తండ్రిని కోరింది. ఈవిషయాన్ని సమ్మయ్య హెచ్‌ఎంను అడగగా ప్రస్తుతం ఆటలేమి లేవని చెప్పడంతో సీతయ్య మందలించారు. మనస్తాపం చెంది సోమవారం బాత్‌రూం క్లీనింగ్ యాసిడ్‌ను సేవించింది. ఈ విషయాన్ని గుర్తించిన హెచ్‌ఎం విజయలక్ష్మి సత్తుపల్లికి తరలించి చికిత్స చేయించారు. అనంతరం ఖమ్మంకు తరలించారు.

దుమ్ముగూడెం మండలంలోని చినబండిరేవుకు చెందిన పర్వతాలు విషపుగుళికలు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. అతడిని భద్రాచలం తరలించారు.

వ్యక్తిపై ఎలుగుబంటి దాడి



గాయపడ్డ వ్యక్తిని కావడిపై తీసుకొస్తున్న దృశ్యం

అశ్వాపురం: మండలంలోని మారుమూల గ్రామం వేములూరుకు చెందిన ఓగిరిజనుడు సోమవారం ఎలుగుబంటి దాడిలో తీవ్రంగా గాయపడ్డాడు. వేములూరుకు చెందిన కుంజం బొజ్జయ్య(40) అనే గిరిజనుడు మరో వ్యక్తితో కలిసి సమీపంలోని పొలానికి బయలుదేరారు. మార్గమధ్యలో అటవీమార్గంలో వెనుకగా వెళుతున్న బుజ్జయ్యపై దాడికి పాల్పడింది. ఈ సందర్భంగా చేతిలో ఉన్న గొడ్డలితో బొజ్జయ్య ఎలుగుబంటిని ప్రతిఘటించడంతో పారి పోయింది. మళ్లీ దాడిచేస్తుందేమోనే భయంతో బొజ్జయ్య పరుగెత్తడంతో గమనించిన ఎలుగుబంటి తిరిగి దాడిచేయ డంతో ఎడమ చెయ్యివిరిగి తవ్రంగా గాయపడ్డాడు. వేములూరుకు రహదారి మార్గం లేకపోవడంతో గొందిగూడెం సర్పంచ్ పాయం భద్రమ్మ చొరవతో ఆస్పత్రికి తరలించారు.

విజయవాడలో చోరీ.. భద్రాచలంలో విక్రయం..

రూ.20 లక్షల విలువైన బంగారం మారకం జరిగిందంటూ ప్రచారం?

భద్రాచలంలో విచారణ నిర్వహించిన విజయవాడ పోలీసులు

దుకాణాలు మూసివేసి బెజవాడ వెళ్లిన వ్యాపారులు

భద్రాచలం: ఇటీవల ఏపీలోని విజయవాడ నగరంలో జరిగిన బంగారు నగల చోరీ కేసులో నిందితులు భద్రాచలంలోని పలు బంగారం విక్రయించే దుకాణాల్లో దొంగ బంగారం అమ్మారని ప్రచారం సాగుతోంది.ఈ నేపధ్యంలో విజయవాడ సిటీ క్రైం బ్రాంచి పోలీసులు నిందితుల సహాయంతో భద్రాచలంలో ఏయే దుకాణాల్లో బంగారం విక్రయించారో తెలుసుకునేందుకు ఇటీవల పలు దఫాలు భద్రాద్రికి రావడం జరిగింది. ఈ క్రమంలో బంగారు నగల చోరీ కేసులో నిందితులు పేర్కొన్నదుకాణ యజమానులను వివరాలు అడిగి వాస్తవమా కాదా అనే విషయంపై విచారణ చేసినట్లు సమాచారం. ఈ క్రమంలో భద్రాచలంలోని బంగారు దుకాణాల్లోనే కాకుండా పట్టణంలోని పలువురికి సదరు నిందితులు దొంగిలించిన బంగారం విక్రయించారనే ప్రచారం ఉంది. అయితే ఎవరికి ఎంత విక్రయించారు, అనే విషయంపై అధికారికంగా స్పష్టత లేకపోయినా రూ.20 లక్షల వరకు మారకం జరిగిందంటూ జోరుగా ప్రచారం సాగుతోంది. భద్రాద్రిలో సుమారు 350 గ్రాములకు పైగా బంగారం పలు దుకాణదారుల వద్ద నుంచి రికవరీ చేసినట్లు సమాచారం. ఈ విషయంలో తాజాగా భద్రాచలానికి చెందిన ఒక దుకాణ యజమానిని విచారణ నిమిత్తం పోలీసులు తీసుకెళ్లినట్లు వినికిడి. ఈ క్రమంలో సదరు దుకాణం యజమాని తనకు ఏ మాత్రం సంబం ధం లేదని యూనియన్ నాయకుల వద్ద వాపోయినట్లు తెలింది. దీంతో మద్దతుగా సోమ వారం భద్రాచలంలో బంగారం దుకాణాలు అన్ని మూసివేసి విజయవాడ వెళ్లినట్లు సమాచారం.

క్వార్టర్ల కేటాయింపునకు అధికారులకు కౌన్సెలింగ్

మణుగూరు: ఏరియాలోని అధికారులు నివాసముం డే సీ టైపులో ఖాళీగా ఉన్న క్వార్టర్ల కేటాయింపు కోసం సోమవారం జీఎం కార్యాలయంలో అధికారులకు కౌన్సెలింగ్ నిర్వహించినట్లు ఏరియా పర్సనల్ మేనేజర్ రాజేంద్రకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. నూతనంగా ఏరియాలో పదవీ బాధ్యతలు స్వీకరించిన అధికారులకు ఇది ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు.

సినిమాలు

మణుగూరు

- సత్యభాస్కర — గౌతమ్‌చంద్
- సీతారామ — ఫిదా

పినపాక మండల అధికారుల సమాచారం

తహసీల్దార్:9652528386
ఎంపీడీవో : 9440906951
ఎంఈవో : 9959087110
సీఐ బయ్యారం : 9440795328
ఎస్ఐ, కరకగూడెం:9440904284
ఎస్ఐ బయ్యారం:9440904283
రేంజ్ అధికారి : 9440816277
విద్యుత్ ఏడీఈ : 9440811536
వెలుగు ఏపీఎం : 9704789715
సీడీపీవో : 7095556826
పీఆర్ ఏఈ : 9959156956
ఇరిగేషన్ ఏఈ : 9652177622
ఐటీడీఏ ఏఈ : 8142574999
వ్యవసాయాధికారి : 72888942

ఆదాయం ఘనం.. అభివృద్ధి శూన్యం

దాతలు సాయం చేయాలంటున్న కమిటీ సభ్యులు ● ఇదీ పెద్దమ్మతల్లి ఆలయ పరిస్థితి



భక్తుల కోర్కెలు తీర్చే పెద్దమ్మ తల్లి ఆలయం అభివృద్ధికి నోచుకోవడం లేదు. సుమారు 14 సంవత్సరాలుగా భక్తుల పూజలందుకుంటున్నా.. ఆలయ అభివృద్ధికి కార్యాచరణ ఏర్పడటం లేదు. 2004వ సంవత్సరంలో ఆలయ నిర్వాహణకు స్థానికులు కొందరు కలిసి.. కమిటీ ఏర్పడ్డారు. వివిధ శుభకార్యాలు సైతం ఇక్కడ భారీగానే జరుగుతుంటాయి.. ఆహ్లాదకర వాతావరణంలో ప్రజలు ఇక్కడ కొద్ది సేపు సేదదీరుతుంటారు... దాతలు సాయం చేసి.. అభివృద్ధికి సహకరించాలని మిటీ సభ్యులు కోరుతున్నారు.

కరకగూడెం: మండల పరిధిలోని రాళ్లవాగు పరిసరాల వద్ద వెలసిన పెద్దమ్మతల్లి ఆలయం ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎంతో ప్రసిద్ధిగాంచింది. భక్తుల రాక, శుభకార్యా నిర్వహణతో ఆదాయం బాగానే గడిస్తున్నా.. అభివృద్ధి మాత్రం జరడం లేదు. వివిధ సందర్భాల్లో శుభ కార్యాలు విరివిగా జరుగుతుంటాయి. భక్తులు వేలాదిగా తరలివస్తుంటారు. మొక్కులు సైతం ఇక్కడే తీర్చుకుంటారు. పుట్టు వెంకట్రకలు, నామకరణ వేడుకలు, ఇతర శుభకార్యాలకు ఈ ఆలయం ప్రసిద్ధి గాంచింది. ఫంక్షన్ హాలును తలపించేలా భారీ సెట్టింగులతో కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. ఆలయ సమీపంలో రాళ్లవాగు నిత్యం నీరు ప్రవహించడంతో, చుట్టూ ఉన్న చెట్లతో ఆహ్లాదకర వాతావరణం కనిపిస్తుంటుంది.

కానరాని అభివృద్ధి

ఇంత ప్రసిద్ధిగాంచిన పెద్దమ్మతల్లి ఆలయం అభివృద్ధికి నోచుకోవడం లేదు. 2003వ సంవత్సరంలో విగ్రహ ప్రతిష్టాపన జరిగింది. 2004వ సంవత్సరంలో స్థానికులు కొంత మంది కలిసి.. కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. ఆలయ నిర్వాహణ తదితర కార్యక్రమాలను కమిటీ పర్యవేక్షిస్తుంటుంది. 2012లో చుట్టుపక్కల గ్రామాల నుంచి చందాలు వసూలు చేసి.. ఆలయానికి శ్లాబ్, బేస్‌మెంట్ వేశారు. ఆలయానికి రక్షణ లేకపోవడంతో అనేక సార్లు హుండీ చోరీకి గురైంది. దాతలు ఇచ్చిన డబ్బులు, ఆలయానికి వచ్చే వాటితో ఆలయ నిర్వహన, అర్చకుడికి వేతనాలు చెల్లిస్తున్నారు. మిగతా అభివృద్ధి పనులకు దాతలు సాయం కోరుతున్నామని ఆలయ కమిటీ అధ్యక్షుడు సారిక లింగయ్య తెలిపారు. దాతలు ముందుకొస్తే.. అభివృద్ధి జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.



ఆహ్లాదాన్ని పంచే చెట్లు



శుభకార్యం కోసం ఏర్పాటుచేసిన సెట్టింగ్

రెండు కేసుల్లో ముద్దాయికి జైలు శిక్ష

● తీర్పువెలువరించిన ప్రథమశ్రేణి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్

మణుగూరు రూరల్: రెండు వేర్వేరు దొంగతనం కేసుల్లో ఒకే ముద్దాయికి 50 రోజుల జైలు శిక్షతో పాటు ఒక్కో కేసులో రూ. 1500 జరిమాన విధిస్తూ మణుగూరు ప్రధమ శ్రేణి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఎన్.శ్యామ సుందర్ సోమవారం తీర్పునిచ్చారు. వివరాలిలా ఉన్నాయి. 2012 జూన్ 8న ఆదర్శనగర్ ప్రాంతానికి చెందిన లోడిగ రామారావు ఇంట్లో అశోక్‌నగర్ ప్రాంతానికి చెందిన మందా శివ ప్రసాద్ దొంగతనానికి పాల్పడ్డాడు. ఆ సందర్భంలో రెండు నోకియా సెల్ ఫోన్‌లను ఎత్తుకెళ్లాడు. అదే సంవత్సరం జూలై 5న అశోక్‌నగర్‌లోని సహారా ఇండియా బ్రాంచ్ కార్యాలయంలో చోరీకి పాల్పడి టేబుల్‌లో ఉన్న రూ.45 వేలను శివప్రసాద్ దొంగిలించాడు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన పోలీసులు రెండు చోరీలకు పాల్పడిన శివప్రసాద్‌ను అరెస్ట్ చేశారు. అనంతరం అతడిని కోర్టుకు తరలించారు. ఆ రెండు సాక్ష్యాధారాలను పరిశీలించిన మెజిస్ట్రేట్ నేరం రుజువైనందున ముద్దాయి శివ ప్రసాద్‌కు రెండు కేసుల్లో 50 రోజుల జైలు శిక్షతోపాటు రూ.1500 జరిమానా విధించారు. ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ దుర్గ వాదించగా.. కోర్టు కానిస్టేబుల్ సాయి కేసుకు సహకరించారు.

'ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి'

గుండాల: ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని 9న ఘనంగా నిర్వహించాలని తుడుందెబ్బ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుంపిడి వెంకటేశ్వర్లు కోరారు. సోమవారం గుండాలలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదివాసీలకు అడవి హక్కులు కల్పించేందుకు అనేక మంది మేధావులు త్యాగాలు చేశారని, వారి త్యాగాలను స్మరించుకుంటూ ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో తుడుందెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి జవ్వాజీ లక్ష్మీనారాయణ, మండల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, గోవింద నర్సింహరావు, నాయకులు కిషన్ పాల్గొన్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ తీగలు..

●భయాందోళనలో ప్రజలు ● పట్టించుకోని ట్రాన్స్‌కో సిబ్బంది



చెట్ల మధ్యలో విద్యుత్ తీగలు

మణుగూరు రూరల్: మండలంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ తీగలు ప్రమాదకరంగా మారాయి. ఇళ్లకు అతిసమీపంలో తీగలు వేలాడుతుండటంతో ఏ క్షణాన ఏమి జరుగుతుందోనని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. చెట్ల మధ్యలోని తీగల వల్ల వర్షాలు పడిన సమయంలో, ఈదురుగాలులు వచ్చినప్పుడు విద్యుత్ సరఫరా నిలిచిపోతోందని ప్రజలు వాపోతున్నారు. టీడీపీ సెంటర్ రిక్వెస్ట్ బస్‌స్టాప్ వద్ద ఉన్న చెట్టు కొమ్మల మధ్య నుంచి విద్యుత్ తీగలు వెళ్లి ప్రమాదకరంగా మారాయి. పాత డీఎస్పీ కార్యాలయం పక్కనే ఉన్న చెట్ల కొమ్మల మధ్యనే విద్యుత్ తీగలు చిక్కుకుని.. తరచూ విద్యుత్ అంతరాయానికి కారణమవుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. వీటితోపాటు మండలంలో పలు ప్రాంతాల్లో విద్యుత్ తీగలు చెట్ల మధ్యలోకి చేరి ప్రమాదభరితంగా ఉన్నాయి. వర్షాలుపడే సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయ్యి చెట్ల మధ్యలో నిప్పులు చెలరేగి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఇంత జరుగుతున్నా.. చెట్ల మధ్య నుంచి విద్యుత్ తీగలను తొలగించాలన్న ఆలోచన ట్రాన్స్‌కో అధికారులకు రావడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన ట్రాన్స్‌కో అధికారులు స్పందించి విద్యుత్ తీగలను తొలగించాలని కోరుతున్నారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్

మణుగూరు రూరల్: మండలంలోని పగిడేరు గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్టీ కాలనీలో 14వ ఆర్థిక సంఘం నిధులతో నిర్మించే సీసీ రోడ్డుకు సర్పంచ్ తాటి భిక్షం సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు మాదారి కృష్ణ, నల్లగట్ల వీరమ్మ, సక్కుభాయమ్మ, నాంపల్లి చిరంజీవి, వట్టం నారాయణ, లక్ష్మీ, రమణ తదితరులు పాల్గొన్నారు

'ఎస్ఎంహెచ్‌లను కొనసాగించాలి'

భద్రాచలంటౌన్: రెండు దశాబ్దాలుగా ఉన్న భద్రాచలం ఎస్ఎంహెచ్‌లను యధాతథంగా కొనసాగించాలని జీవిస్పీ రాష్ట్ర కన్వీనర్ సోందె వీరయ్య అన్నారు. సోమవారం ఐటీడీఏ దర్బారులో డీడీ రామ్మూర్తికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీడీఏ అధికారులు స్వయం పాలన చట్టాలపై ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మహేశ్వరి, సంధ్య, శిరీషా, జ్యోతి, మహేష్ పాల్గొన్నారు.

సినిమాలు

భద్రాచలం

- ఉదయభాస్కర్ దువ్వాడ జగన్నాథం
- విజయభాస్కర్ దువ్వాడ జగన్నాథం
- గోపాలకృష్ణ దువ్వాడ జగన్నాథం
- శివం (సారపాక) బాహుబలి

దుమ్ముగూడెం అధికారుల సమాచారం

తహసీల్దార్	:7680026361
ఎంపీడీఓ	:9440906956
ఎస్ఐ	:9440795307
ఎంఈఓ	:9912170410
రేంజిఅధికారి	:9440810347
విద్యుత్‌శాఖ ఏఈ	:9440811554
మండల ఏఓ	:7288894265
పీఆర్ జేఈ	:9440564966
ఈఓఆర్డీ	:9492091891
ఎక్సైజు సీఐ	:9440902683
వెటర్నరీ వైద్యుడు	:9704068729
దుమ్ముగూడెం పీహెచ్‌సీ	:9989027131
నరసాపురం పీహెచ్‌సీ	:8977425496
పర్ణశాల పీహెచ్‌సీ	:9963300896
తాలిపేరు డీఈ	:7075238444
ఇరిగేషన్ ఏఈ	:9100040649
టెలికాం ఏఈ	:9441558855

మిర్చి వద్దు.. పత్తే ముద్దు

- గిరిజన గ్రామాల్లో తగ్గిన సాగు
- పత్తిపంటపైనే గిరిజనుల ఆసక్తి
- మండలంలో జోరుగా నాట్లు

చర్ల: గత ఏడాది గిరిజన గ్రామాల్లోని రైతులను మిర్చి పంట భారీగా దెబ్బతీసింది. ఒక్కో ఎకరానికి పెట్టుబడి కూడా రాక రైతు కుదేలయ్యాడు. ప్రతీ ఎకరంపై సుమారు రూ.30 వేల నుంచి 40 వేల రూపాయల నష్టాన్ని రైతు చవిచూశాడు. తీసుకున్న భూమికి కౌలు కూడా చెల్లించలేక అప్పుల ఊబిలో కూరుకు పోయాడు. దీంతో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని మిర్చి పంట వద్దు...పత్తినే ముద్దు అంటూ పత్తి పంటను సాగు చేస్తున్నాడు. ఇప్పటికే మండలంలోని గిరిజన గ్రామాల్లోని రైతులు పత్తి పంట సాగు మొదలు పెట్టారు. విత్తునాటి పంటను సాగు చేస్తున్నారు. 2015 సంవత్సరంలో మిర్చి పంట రైతులకు కాసులు కురిపించింది. క్వింటా 15 వేల వరకు పలికింది. గత సంవత్సరం పలికిన ధరనే ఈ ఏడాది వస్తుందని చర్ల మండలంలోని గిరిజన గ్రామాల రైతులు ఆశించారు. అనుకున్నదే తడువుగా కుర్నపల్లి, బోధనెల్లి, పూసుగుప్ప, వద్దిపేట, ఉంజుపల్లి, సుబ్బంపేట, పెద్దమిడిసిలేరు, తిప్పాపురం, కొత్తూరు, చిన్న మిడిసిలేరు, పెద్దిపల్లి ఇతర గ్రామాల్లో జోరుగా మిర్చి పంటను సాగు చేశారు. కానీ పంట అధికంగా చేతికి వచ్చినా ధర లేక పోవడంతో రైతులు అప్పుల పాలయ్యారు. కనీసం పంట పూర్తిగా అమ్మినా పెట్టుబడి రాని దుస్థితి నెలకొంది. దీంతో ఈ ఏడాది మిర్చి పంటకు స్వస్తి చెప్పి పత్తి పంట వైపు అడుగులు వేశారు ఈ ఏడాది వర్షాలు ప్రారంభంమైన మొదటి రోజునుంచే విత్తనాలు వేయడం మొదలు పెట్టారు. జోరుగా పత్తి పంటను సాగు చేస్తున్నారు.

ముందుకు రాని రైతులు

గత ఏడాది మిర్చిపంట మిగిల్చిన నష్టాల నుంచి మండలంలోని రైతులు ఇంకా తేరుకోలేదు. సొంత భూమి ఉన్న రైతులు చిన్నపాటి నష్టాలతో బయట పడగా, కౌలుకు తీసుకుని పంట సాగు చేసిన రైతులు అప్పులు ఊబిలో కూరుకు పోయారు. దీంతో ఈ ఏడాది మిర్చి పంట వైపు ఆశక్తి చూపడం లేదు. మండలంలోని గొంపల్లి, మొగళ్లపల్లి, కొత్తూరు, లింగాపురం పాడు, ఇతర గ్రామాల్లో ఇదే పరిస్థితి నెల కొనగా, గిరిజన గ్రామాల్లో కూడా నేడు ఇదే పరిస్థితి కనపడుతోంది.

పత్తి సాగు పెరిగింది

ఈ ఏడాది పత్తి సాగు పెరిగినట్లు చర్ల వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్ తెలిపారు. గత ఏడాది అన్ని గిరిజన గ్రామాల్లో కలుపుకుని సుమారు 1300 ఎకరాల్లో పత్తి పంటను సాగు చేశారని అన్నారు. ఈ ఏడాది సుమారు 1600 నుంచి రెండు వందల ఎకరాల్లో పత్తిని సాగు చేశారు. మిర్చిపై నమ్మకం లేకనే రైతులు పత్తివైపు చూస్తున్నారని తెలిపారు.



కుర్నపల్లి లో పత్తి సాగు



బోధనెల్లిలో..



ఏపుగా పెరుగుతున్న పత్తి మొక్క

ఇంటర్వ్యూ



పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి

- పంచాయతీ కార్యదర్శి ఆదిత్య

చర్ల: చర్ల మేజర్ పంచాయితీలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించినట్టు కార్యదర్శి వై.ఆదిత్య తెలిపారు. సోమవారం 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో వివరాలు వెల్లడించారు.

ఆంధ్రజ్యోతి: పారిశుధ్యంపై ఎలాంటి చర్యలు చేపట్టారు..?

కార్యదర్శి: డ్రెయిన్లలో పూడిక తీత, ఫాగింగ్, బోర్లు క్లీనింగ్, బ్లీచింగ్ చల్లుట తదితర పనులు చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: పంచాయితీలో బఫర్ స్టాక్ అందుబాటులో ఉందా..?

కార్యదర్శి: బఫర్ స్టాక్ అందుబాటులో ఉంచాము.

ఆంధ్రజ్యోతి: వాటర్ ట్యాంకులను క్లీనింగ్ చేయించారా..?

కార్యదర్శి: తొమ్మిది ఓవర్‌హెడ్ ట్యాంకులు, ఐదు మినీ ట్యాంకులు క్లీనింగ్ చేయించాం.

ఆంధ్రజ్యోతి: ఫాగింగ్ చేశారా..?

కార్యదర్శి: మలేరియాను దృష్టిలో ఉంచుకుని సీఆర్ కాలనీ, కొడిపెగుంపు, సాలిబజార్ తదితర ప్రాంతాల్లో ఫాగింగ్ నిర్వహించాం.

ప్రతీ గిరిజన కుటుంబానికి ప్రభుత్వ ఫలాలు

గిరిజన దర్బారులో ఐటీడీఏ ఏపీవో (జనరల్) భీమ్‌రావు

భద్రాచలంటౌన్: ప్రతి గిరిజన కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలు అందేలా యూనిట్ అధికారులు కృషి చేయాలని ఐటీడీఏ ఏపీవో(జనరల్) కె.భీమ్‌రావు అన్నారు. సోమవారం ఐటీడీఏ సమావేశం హాల్లో జరిగిన ప్రజావాణి గిరిజన దర్బారులో ఆయన మాట్లాడారు. ఐటీడీఏ ద్వారా గిరిజనుల కోసం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడూ పర్యవేక్షించాలన్నారు. వర్షాల కారణంగా గ్రామాల్లో ప్రజలకు ఎటువంటి వ్యాధులూ సోకకుండా పంచాయతీ ద్వారా పారిశుధ్యంపై దృష్టి సారించాలన్నారు. అధికారులు వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి.. వ్యాధుల బారిన పడిన ప్రజలను గుర్తించి చికిత్సలు అందించాలన్నారు. పీహెచ్‌సీలకు వచ్చే రోగులకు వ్యాధి తీవ్రతను బట్టి మందులు అందించాలన్నారు. వ్యాధుల నివారణపై ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీడీ సీహెచ్ రామ్మూర్తి, ఎస్‌డీసీ వెంకటేశ్వర్లు, అగ్రికల్చర్ ఏడీ సుజాత, జీసీసీ డీఎం వీరభద్రస్వామి, ఏపీవో పవర్ అనురాధ, ఏపీడీ జయశ్రీ, డీటీ ఆర్వోఎఫ్ ఆర్ శ్రీనివాస్, డీసీవో బురాన్, ఏవో తాతారావు, ఏపీడీ ఈజీఎస్ బలరాం తదితరులు పాల్గొన్నారు.



వినతులు స్వీకరిస్తున్న దృశ్యం

గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ

భద్రాచలంటౌన్: భద్రాచలం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సోమవారం హరితహారంలో భాగంగా మొక్కలు పంపిణీ చేశారు. ఈ మొక్కలను గ్రామ పంచాయతీ కార్యాలయంలో, పట్టణంలో కేసీఆర్ నగర్‌లో మొక్కలు నాటారు. పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ భూక్య శ్వేత, తహసీల్దార్ పీవీ రామకృష్ణ, ఎంపీడీవో ఎం.రమాదేవి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవాళికి మొక్కలు జీవనాధారమన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, పంచాయతీ వార్డు సభ్యులు మద్దాల రాంబాబు, రేణుక, కృష్ణ, బండారు శరత్‌బాబు, సరెళ్ల నరేష్, మడియం లక్ష్మి పగడాల రమణ, డేగల ఉషారాణి, ఇవోఆర్డీ వెంకటలక్ష్మి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



మొక్క నాటుతున్న దృశ్యం

భద్రాచలం ఎంపీటీసీ రాజీనామా

ఖమ్మం కలెక్టరేట్: భద్రాచలం ఎంపీటీసీ అజ్మీరా సుమిత్ర తన పదవికి రాజీనా మా చేశారు. వ్యక్తిగత కారణాలతో రాజీనా మా చేస్తున్నట్లు ప్రకటించారు. సోమవారం జడ్పీ సీఈవో మారుపాక నాగేశ్‌ను కలిసి తన రాజీనామా పత్రాన్ని అందచేశారు. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం రాజీనామా పత్రాన్ని కమీషనర్‌కు పంపించనున్నారు. అక్కడ ఖాళీ అయిన స్థానాన్ని భర్తీ చేసేందుకు ఎన్నికలను నిర్వహించనున్నట్లు తెలిసింది.



రాజీనామా లేఖను అందజేస్తున్న దృశ్యం

కరకగూడెంలో విస్తృతంగా వాహన తనిఖీలు



తనిఖీలు చేస్తున్న పోలీసులు

కరకగూడెం: మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో మండల పరిధిలోని భట్టుపల్లిలో సోమవారం కరకగూడెం ఎస్సై రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు చేశారు. ప్రయాణీకుల వివరాలు తెలుసుకుని.. ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు.

టీఎన్‌జీవో ఉపాధ్యక్షుడికి సన్మానం



శ్రీనివాసరెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

భద్రాచలం: తెలంగాణ నాన్ గెజిటేడ్ ఎంప్లాయిస్ యూనియన్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన ఎ.శ్రీనివాసరెడ్డిని సోమవారం భద్రాచలం ఆలయ సిబ్బంది సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల హక్కుల సాధనకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం శ్రీనివాసరెడ్డిని దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీవో అధ్యక్షుడు చల్లగుళ్ల నాగేశ్వరరావు, దేవస్థానం ఏఈవో శ్రావణ్‌కుమార్, రామాలయం ప్రధాన అర్చకులు పొడిచేటి జగన్నాధాచార్యులు పాల్గొన్నారు.

అర్చకుడు నవీన్ అంత్యక్రియలు పూర్తి

ఖమ్మం కమాన్‌బజార్: ఖమ్మం నగరంలోని పాండురంగాపురంలో అర్చకుడిగా జీవిస్తున్న పినపాక మండలం ఏడూళ్లబయ్యారానికి చెందిన నవీన్(23) అంత్యక్రియలు సోమవారం పూర్తయ్యాయి. ఎనిమిదేళ్లుగా పాండురంగాపురంలో ఉంటున్న నవీన్ శుభకార్యం నిమిత్తం ఆదివారం సమ్మక్క సారక్క ఆలయానికి స్నేహితుడితో కలిసి వెళ్లాడు. మరికొద్ది నిమిషాలలో గమ్యం చేరుకున్న సమయంలో ఆగి ఉన్న డీసీఎంను ఢీకొట్టడంతో నవీన్ అక్కడికక్కడే మృతిచెందాడు. పలువురు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన అంత్యక్రియలు సోమవారం నిర్వహించారు.

ఒడిషా టు ముంబై వయా ఖమ్మం

రైల్లో గంజాయి అక్రమరవాణా
14కిలోల సరకు పట్టివేత
కోణార్క్ ఎక్స్‌ప్రెస్ అడ్డాగా దందా..

ఖమ్మం క్రైం: ఖమ్మం మీదుగా ఒడిషా నుంచి ముంబైకి రైలు ద్వారా గం జాయి అక్రమ రవాణా సాగుతోంది.. సోమవారం భారీ సంఖ్యలో పట్టుబడిన గంజాయి గత ఎంతోకాలంగా సాగుతున్న ఈ స్మగ్లింగ్‌కు అద్దంపడుతోంది.. పద్నాలుగు కిలోల గంజాయి ఒక్కసారిగా పట్టుబడటం సంచలనంగా మారింది.. రైల్వే పోలీసులు కోణార్క్ ఎక్స్‌ప్రెస్ నుంచి ఈ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఇటీవల రాష్ట్రాన్ని కుదిపేసిన డ్రగ్స్ మాఫియా నేపథ్యంలో రైల్వే పోలీసులు గంజాయి వంటి మత్తుపదార్థాల రవాణాపై కూడా నజర్ పెంచటంతో వరుసగా గంజాయి అక్రమ రవాణా బాగోతాలు బయట పడుతున్నాయి. ఈనెల 21వతేదీ నుంచి ఏర్పాటైన టాస్క్‌ఫోర్స్ దాడుల ఫలితంగా వరంగల్ రైల్వే డివిజన్‌లో వరుసగా గంజాయి అక్రమ రవాణా వెలుగు చూడటం విశేషం. ఇవన్నీ కూడా ఒరిస్సా ప్రాంతం నుంచి ముంబయి వైపు వెళుతున్న రైళ్లలోనే వెలుగు చూడటం గమనార్హం.. ఇంతకు ముందు వరంగల్, కాజీపేటల్లో రైలు బోగీల్లో గంజాయి అక్రమ రవాణా బయటపడగా సోమవారం ఖమ్మంలో పట్టుకున్నదే అత్యధికం.. గంజాయి స్మగ్లింగ్‌కు రైళ్లు అనువుగా ఎంచుకుంటున్నారన్న సమాచారం మేరకు రైల్వే పోలీసులు నిఘా కట్టుదిట్టం చేశారు.. ఇందు కోసం సంబంధిత స్టేషన్ల పరిధిలోని ఎస్ఐ తదితర సిబ్బందిని టీంగా ఏర్పాటుచేసి ప్రతీభోగీని తనిఖీచేస్తు న్నారు. ఇందులో భాగంగా ఖమ్మం జీఆర్పీ సిబ్బంది విజయవాడ నుండి ఖమ్మం వరకు తనిఖీచేస్తుండగా డోర్నకల్ సిబ్బంది ఖమ్మం నుంచి డోర్నకల్ వరకు, వరంగల్ సిబ్బంది డోర్నకల్ నుంచి వరంగల్ వరకు తనిఖీలు నిర్వహిస్తున్నారు. విజయవాడ నుంచి తనిఖీచేస్తూ వస్తున్న ఖమ్మం రైల్వే పోలీసులు సోమవారం తెల్లవారు ఝామున మధిరస్టేషన్ దాటిన తరువాత ఎస్9 కోచ్‌లో అనుమానిత ట్రావెలర్ బ్యాగును గుర్తించి స్వాధీనం చేసుకోవటంతో భారీ సంఖ్యలో గంజాయి అక్రమరవాణా బయటపడింది.

కోణార్క్ ఎక్స్‌ప్రెస్ అడ్డాగా...

మత్తుపదార్థాన్ని తరలించేందుకు కోణార్క్ ఎక్స్‌ప్రెస్ అనువుగా ఉండటంతో స్మగ్లర్లు రాజమార్గంలో గంజాయిని తరలిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతాలైన ఒరిస్సా భువనేశ్వర్, బరంపురం, విశాఖ మన్యం ప్రాంతాల్లో అక్రమంగా సాగుచేస్తున్న గంజాయిని రవాణా చేసేందుకు కోణార్క్ ఎక్స్‌ప్రెస్ అనువుగా మారింది.. గంజాయి వినియోగం ఇతర ప్రాంతాలతో పోలిస్తే హైదరాబాద్, ముంబయి తదితర మెట్రో నగరాల్లో అధికంగా ఉండటంతో ఒరిస్సా, విశాఖ ప్రాంతాల నుంచి ఎగుమతి అవుతోంది.. ఏజెన్సీ ప్రాంతాల్లో కిలోగంజాయిని వెయ్యి పదిహేను వందల చొప్పున కొనుగోలుచేసి స్మగ్లర్లు ముంబయి తదితర డిమాండ్ ప్రాంతాల్లో కిలోరూ.10వేల వరకు విక్రయిస్తున్నట్లు సమాచారం.. గంజాయిని నేరుగా వ్యక్తులు రవాణా చేయకుండా దానిని ట్రావెలర్ బ్యాగులు, తదితర లగేజీల్లో ఎవరికి అనుమానంరాని విధంగా ప్యాక్ చేసి రిజర్వు భోగీల్లోకి చేరుస్తారు.. కోచ్‌లలోని సీట్ల కింద ఈ బ్యాగులను అమరుస్తారు.. భోగీల్లోని ప్రయాణికులు ఎవరికి వారు ఆబ్యాగ్ ఎదుటి వాళ్లదో ఇంకె వరిదో అని భావిస్తుంటారు. అలా గమ్యస్థానం వరకు ప్రయాణిస్తుంది.. ఈ బ్యాగును రైలు బోగీలో చేర్చిన వ్యక్తులు దానిని స్వాధీనం చేసుకోవాల్సిన వారికి ఆవివరాలను ఫోన్ ద్వారా చేరవేస్తారు.. లేదా వారే పక్క బోగీల్లో ప్రయాణిస్తూ ఎప్పటికప్పుడు బోగీలోతాము ఉంచిన బ్యాగును గమనిస్తుంటారు. ఖమ్మంలో బయటపడిన గంజాయి రవాణాలో సైతం ఇదే ఫార్ములా అనుసరించి ఉంటారని రైల్వే పోలీసులు అంచనావేస్తున్నారు.



వివరాలు వెల్లడిస్తున్న ఖమ్మం రైల్వే పోలీసులు

తిరుమలాయపాలెంలో
మరో రెండుకిలోల పట్టివేత



వివరాలు వెల్లడిస్తున్న ఖమ్మంరూరల్ ఏసీపీ సురేష్‌కుమార్

తిరుమలాయపాలెం: వివిధప్రాంతాలకు అక్రమంగా రవాణ చేసేందుకు ప్రయత్నిస్తున్న ఇద్దరు వ్యక్తులను తిరుమలాయపాలెం పోలీసులు అరెస్టుచేసి సోమవారం కోర్టుకు రిమాండ్‌కు చేశారు. వివరాలను తిరుమలాయపాలెం పోలీస్‌స్టేషన్‌లో రూరల్ ఏసీపీ కె.సురేష్‌కుమార్ విలేకరులకు వెల్లడించారు. మహారాష్ట్రకు చెందిన ఎస్‌కె నూర్ మహబాద్‌జిల్లా మరిపెడ బంగ్లాలో పదేళ్లనుంచి వస్త్రవ్యాపారం చేస్తున్నాడు. నూర్‌కు గంజాయి తాగేఅలవాటు ఉంది. ఇతనికి మహబాద్ జిల్లా కురవి మండలం చింతపల్లి పంచాయతి శివారు కొత్తూరు గ్రామానికి చెందిన జాటోతు తులిశ్యతో పరిచయం ఏర్పడింది. వీరిద్దరు కలిసి ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో గూడూరు ఏరియాలో గంజాయిని తక్కువ డబ్బులకు కొనుగోలుచేసి ఖమ్మంలోని వ్యక్తులకు విక్రయించేవారు. ఈనెల 30న సుబ్లేడుక్రాస్ రోడ్డు వద్ద ఖమ్మం వెళుతూ అనుకోకుండా పోలీసు లకు చిక్కారు. విచారణ అనంతరం వారినుంచి రెండుకేజీల రెండు వందల గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని కోర్టుకు రిమాండ్ చేసినట్లు ఏసీపీ వివరించారు. ఈసమావేశంలో కూసుమంచి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కిరణ్‌కుమార్, ఏఎస్ఐ వెంకటాచారి, సిబ్బంది చిరంజీవి, రత్నం, మైసయ్య, హమీద్, శ్రీను పాల్గొన్నారు.

నకిలీపాస్ పుస్తకాలపై
స్పెషల్ టాస్క్‌ఫోర్స్ బృందాలు

- సమగ్ర విచారణ నిర్వహించాలి
- పోలీస్ అధికారులతో కలెక్టర్ సమీక్ష



సమీక్షలో మాట్లాడుతున్న ఖమ్మం కలెక్టర్ లోకేష్‌కుమార్

ఖమ్మం కలెక్టరేట్: సత్తుపల్లి నియోజకవర్గంలో నకిలీ పాస్ పుస్తకాలతో రుణాలు పొందిన అవకవతకలకు పాల్పడిన సంఘటనపై క్షేత్రస్థాయి విచారణ చేపట్టేందుకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలను నియమించినట్లు జిల్లా కలెక్టర్ డీఎస్ లోకేష్‌కుమార్ స్పష్టంచేశారు. క్షేత్రస్థాయిలో సమగ్రంగా విచారణ నిర్వహించి వాస్తవ దోషులను వెలికితీయాలని ఆయన ఆదేశించారు. సోమవారం స్పెషల్ బ్రాంచి కాన్ఫరెన్స్ హాల్లో సత్తుపల్లి నియోజకవర్గం పోలీస్ అధికారులు , మండల తహసీల్దార్లు, టాస్క్‌ఫోర్స్ బృందాలతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆయా మండలాల తహసీల్దార్లతో ముం దుగా వివరాలను సేకరించారు. ఆ తర్వాత నకిలీ పాస్ పుస్తకా లతో బ్యాంకుల్లో రుణాలు తీసుకున్నారన్న నేపథ్యంలో నకిలీ దందాలో ఎవరి పాత్ర ఎంత మేరకు ఉందో తేల్చేందుకు టాస్క్‌ఫోర్సు బృందానికి, సత్తుపల్లి సీఐ ఆంజనేయులకు బాధ్యతలను అప్పగించారు. సత్తుపల్లి వెళ్లి వెంటనే విచారణ చేపట్టాలని ఆదేశించారు. నకిలీ ధ్రువీకరణ పత్రాలు తయారీ గ్యాంగ్‌లపై దందాలపై నిఘూడ నిఘా వేయాలని ఆదేశించారు.

పోలీస్‌కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ మాట్లాడుతూ చట్టవ్యతిరేఖ చర్యలను ముందస్తుగానే పసిగట్టి సమాచారం సేకరిం చడం, అనంతరం దాడులుచేసి నివారించడం స్పెషల్ ఆపరే షన్ టీం బాధ్యత లని ఆయన తెలిపారు. ఇటీవలె కాలంలో కొందరు ఆక్రమార్జనే ధ్యేయంగా అడ్డదారిల సోమ్ముచేసుకు నేందుకు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని అలాంటి వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని సీపీ హెచ్చరించారు. నకిలీ పాస్‌పుస్తకాల కేసులో పూర్తిస్థాయి సమాచారాన్ని త్వరలో సేకరిస్తామని స్పష్టంచేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డితో పాటు, సీఐలు సారంగపాణి, శ్రీనివాసరెడ్డి, పలువురు తహసీల్దార్లు పాల్గొన్నారు.

రెవెన్యూ శాఖలో ఉద్యోగుల
చేతివాటం

● అక్రమార్కుల చేతికి పాస్ పుస్తకాలు ● వెలుగులోకి వస్తున్న కొత్త కోణం..

● రెవెన్యూ, పోలీసు అధికారులతో జిల్లా అధికారుల సమావేశం ● కేసు పురోగతిపై సమీక్ష

సత్తుపల్లి: సంచలనం కలిగించిన నకిలీ, ఫోర్జరీ పాస్‌పుస్తకాలు పెట్టి ఐవోబీలో రుణాలు పొందిన వ్యవహారంలో రెవెన్యూ సిబ్బంది చేతి వాటం కారణంగానే పాస్‌పుస్తకాలు అక్రమార్కుల చేతికి చేరినట్లు కొత్తగా వెలుగులోకి వస్తోంది. రెవెన్యూలో కొందరు క్రింది స్థాయి సిబ్బంది పాస్‌పుస్తకాలను అక్రమార్కులకు అమ్ముకున్న కారణంగానే కొన్ని పాస్‌పుస్తకాలు అక్రమార్కుల చేతికి చేరాయని అంటున్నారు. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు సత్తుపల్లి శాఖలో అక్రమంగా నకిలీ, ఫోర్జరీ డాక్యుమెంట్లు పెట్టి పెద్ద మొత్తంలో రుణాలు పొందిన కేసు విచారణ సందర్భంగా రోజుకో ఆసక్తి కరమైన అంశం వెలుగులోకి వస్తోంది. ఈ క్రమంలో ఐవోబీలు దొరికిన డాక్యుమెంట్లు పరిశీలన సందర్భంగా కొన్ని అక్రమార్కులు స్వంతంగా ముద్రించుకున్నట్లు వెల్లడి కాగా మరి కొన్ని అసలు పాస్‌పుస్తకాలను చేజిక్కించుకొని వాటిలో వివరాలు నమోదు చేసి వీఆర్వో, తహసీల్దార్, సబ్ రిజిస్ట్రార్, ఆర్డీవో సంతకాలు ఫోర్జరీచేసి తయారుచేసుకున్నారు. వీటిని బ్యాంకుల్లో పెట్టి పంట రుణాలు పొందారు. దీంతో రెవెన్యూ శాఖలో కిందిస్థాయి సిబ్బంది పాత్రమే అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గతంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలో పని చేసి మృతి చెందిన ఒక వీఆర్వో పెద్దమొత్తంతో పాస్‌పుస్తకాలను ప్రైవేటు వ్యక్తులకు విక్రయించటంతో అక్కడ పాస్‌పుస్తకాలు దుర్వినియోగం అయినట్లు చెపుతున్నారు. ఇక సత్తుపల్లి, పెనుబల్లి, వేంసూరు మండలాల్లో కూడా కొందరు వ్యక్తులు అసలు పాస్‌పుస్తకాలను బయటికి ఇచ్చారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వీటన్నింటినీ విచారణ సందర్భంగా అధికారులు పరిగణలోకి తీసుకుంటున్నారు. దీనితో పాటు పాస్‌పుస్తకాలు అక్రమార్కులకు ఎలా చేరాయనే విషయంపై ప్రత్యేకంగా రెవెన్యూ శాఖా పరమైన విచారణ జరపాలని జిల్లాఅధికారులు నిర్ణయం తీసుకోనున్నారని అంటున్నారు. పాస్‌పుస్తకాలు ప్రైవేటు వ్యక్తులకు చేరిన విషయంపై స్వంత శాఖలో ఎవరికైనా సంబంధం ఉంటే చర్యలు కూడా తీసుకునే అవకాశాలు ఉన్నాయి.

కొనసాగుతున్న దర్యాప్తు..

అక్రమ రుణాల కేసు అధికారులు చాలెంజ్‌గా తీసుకొని దర్యాప్తును ము మ్మరం చేసారు. ఈ క్రమంలో ముష్టిబండకు చెందిన ఒక ప్రధాన వ్యక్తిని పో లీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిసింది. స్టాంపులు తయా రుచేసే వ్యక్తిని కూడా సోమవారం పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఇప్పటికే ఈ కేసులో బ్యాంకు అధికారులకు, రుణ గ్రహీతలకు మధ్య దళారులుగా పనిచేసిన అన్ని స్టేజిల్లోని వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నారు. మీసేవా పహణీలు సృష్టించిన వారు, స్టాంపులు చేసిన వారు, నోడ్యూస్ ఇచ్చే వారు, పాస్‌పుస్తకాలు ముద్రించిన వారు, పాస్‌పుస్తకాల పై ఫోర్జరీ సంతకాలు చేసిన వారు ఇలా ఒక్కో రకంగా నిందితులు ఉండ టం తో దాదాపు వారందరిని ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. ఈ కేసు విచారణ దాదాపు ఒక కొలిక్కి వచ్చే పరిస్థితి కనిపిస్తోంది.

కమిషనర్, కలెక్టర్ సమీక్ష..

అక్రమ రుణాల కేసు పురుగతిని ఖమ్మం పోలీసు కమీషనర్, కలెక్టర్‌లు సోమవారం ఖమ్మంలో సమీక్షించినట్లు తెలిసింది. సత్తుపల్లి, పెనుబల్లి, వేంసూరు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట తహసీల్దార్‌లు దొడ్డే పుల్లయ్య, శ్రీనివాస్, ఎన్‌టి.ప్రకాశరావు, భద్రకాళిలతో పాటు కల్లూరు ఏసీపీ బల్లా రాజే ష్, సత్తుపల్లి సీఐ రాజేంద్ర ప్రసాద్‌లను పిలిపించి కేసు పురోగతిని సమీక్షించారు. ఈ సంద్బంగా ప్రత్యేక విచారణ బృందం నియమకాన్ని వారు వెల్లడించి రెవెన్యూ అధికారుల సహకారంతో కేసు పరిధిని అవసరమైతే విస్తరించి విచారించాలని ఆదేశించారు. పాస్‌పుస్తకాలు అక్రమార్కుల చేతికి ఎలా చిక్కాయనే అనుమానాన్ని కూడా జిల్లా అధికారులు ఈ సందర్భంగా వ్యక్తం చేసినట్లు తెలిసింది. అయితే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సమయంలోని పాస్‌పుస్తకాలు పక్క జిల్లా నుంచి వచ్చాయని, కొందరు అక్రమంగా పాస్‌పుస్తకాలు ముద్రించుకున్నారని, రద్దుచేసిన పాస్‌పుస్తకాలన కొందరు వినియోగించుకున్నారని తహసీల్దార్‌లు ఉన్నతాధికారులకు వివరణ ఇచ్చుకున్నట్లు తెలిసింది.

ముందేచెప్పిన 'ఆంధ్రజ్యోతి'..

ఈ కేసు విచారణకు ప్రత్యేకంగా అధికారులను ప్రభుత్వం నియమించబోతోందని ఆదివారం ఆంధ్రజ్యోతి ముందుగానే కథనం ప్రచురించిన విషయం విదితమే. కేసు పరిధి రోజు రోజుకూ విస్తరిస్తూండటంతో పాటు స్థానిక పోలీసులకు అధికారులకు పనిభారం పెరగటంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ కేసు సంచలనంగా మారటంతో ప్రభుత్వం కూడా ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఈ కేసులో నిందితులు వేర్వే స్టేజీల్లో ఉండటంతో నిందితుల సంఖ్య కూడా పెరుగుతోంది. వారిని విచారింటం, అవసరమైతే నిందితులు ఎక్కడెక్కడ ఉన్నారో వారిని పట్టుకోవటం, అవసరమైన సాక్ష్యాలు సేకరించటం లాంటి బాధ్యతలు పెరుగుతూండటంతో ప్రత్యేక అధికారుల బృందాన్ని నియమించారు. వాస్తవానికి ప్రత్యేక బృందాన్ని నియమించాలని శనివారమే ప్రభుత్వం భావించినప్పటికీ సమర్థులైన అధికారుల కోసం ఉన్నతాధికారులు పరిశీలించి నియామకం చేసినట్లు తెలిసింది. ప్రత్యేక అధికారులు మంగళవారం నుంచి తమ విధులను ప్రారంభించనున్నారు.

మంగళవారం 1 ఆగస్టు 2017

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆంతరంగిక చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పూజలు, వేడుకల్లో పాల్గొంటారు. విరాళాలు, దానధర్మాలకు ఖర్చు చేస్తారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రియతముల కలయికతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. సమావేశాల్లో మార్పులకు ప్రయత్నిస్తారు. వేడుకలు, శుభకార్యాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి అనుకూలం.

మిథునరాశి:(మే21-జూన్21): వృత్తి, వ్యాపారాలకు అవసరమైన పత్రాలు, సరకుల రవాణాకు అనుకూలం. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి. రిజిస్ట్రేషన్లకు శుభతరుణం. సన్నిహితుల ఆరోగ్య విషయాలపై దృష్టి సారిస్తారు.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): పొదుపు పథకాలు లాభిస్తాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): బదిలీలు, మార్పులకు అనుకూలం. దూరంలో ఉన్న బంధుమిత్రులను కలుసుకుంటారు. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆర్థికపరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆర్థిక సంస్థలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ప్రేమానుబంధాలు బలపడతాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): సంకల్పం నెరవేరుతుంది. ప్రభుత్వ సంస్థలు, రాజకీయ రంగాల వారు గౌరవ, మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వృత్తి, వ్యాపారాల విషయంలో కీలక నిర్ణయాల తీసుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): దూరంలో ఉన్న ప్రియతములను కలుసుకుంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు, ఉత్సవాలకు నిధులు సమకూరుతాయి. ముఖ్య సమాచారం అందుకుంటారు. సినీ, రాజకీయ రంగాల వారికి ప్రోత్సాహకరం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): బృందకార్యక్రమాలు, వేడుకలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. షాపింగ్ ఆనందం కలిగిస్తుంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో సమావేశాలు ఫలిస్తాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఉన్నత పదవులు అందుకుంటారు. భాగస్వామి సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. జనసంబంధాలు మెరుగుపడతాయి. వేడుకలు, శుభకార్యాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి. ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఆలయ సమాచారం..

జమలాపురం వెంకన్న



కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
టీటీడీ సత్రం	12	00
సీహెచ్ఎన్ఎన్	10	05

సంప్రదించాల్సిన ఫోన్ నెం: 08749-279855
ఈవో రమణమూర్తి: 94910 00705
ప్రధాన అర్చకుడు ఉప్పల శ్రీనివాసశర్మ : 99895 07300

- తెల్లవారుజామున 4.30గంటలకు ఆలయాన్ని తెరుస్తారు.
- 5గంటలకు తీర్థబిందెలు తెచ్చే కార్యక్రమం.
- 6.30కి మంగళహారతి, మంత్రపుష్పం సమర్పణ.
- ఉదయం 7.00గంటలకు బాలభోగ నివేదన.
- 7.10 నుంచి 12గంటల వరకు సర్వదర్శనం, ఆర్జిత సేవలు.
- 10.30 గంటలకు స్వామివారి నిత్య కల్యాణం.
- సాయంత్రం 3గంటల నుంచి తిరిగి ఆర్జిత సేవలు.

కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
కాటేజీలు	26	21
వందగదుల సదనం	62	49
శ్రీరామ సదనం	18	12
టీటీడీ సదనం	26	16
సౌమిత్రి సదనం	30	21

సంప్రదించండి..
దేవస్థానం కేంద్రీయ విచారణ కార్యాలయం : 08743-232467, 7660007671

భద్రాచలం రామయ్య



తెల్లవారుజామున 4.30 నుంచి 5.30 వరకు, ఉదయం 7 గంటల నుంచి 1గంట వరకు, మధ్యాహ్నం 3 నుంచి 8.30 వరకు సర్వదర్శనం.

ప్రత్యేక దర్శనం టిక్కెట్టు ధర ఒకటికి : రూ.20

నిత్య సేవలు ఇలా..

- తెల్లవారుజామున 4.30కి సుప్రభాతసేవ.
- 5.30 నుంచి 7గంటల వరకు బాలభోగం, నివేదన సేవాకాలం.
- ఉదయం 8.30 గంటల నుంచి 9.30 గంటల వరకు సహస్రనామార్చన.
- 8.30 నుంచి 11.30 వరకు, 12.30 నుంచి 1గంట వరకు, 3 నుంచి 8 గంటల వరకు మూల వరుల వద్ద అర్చన.
- 9.30 నుంచి మధ్యాహ్నం 11.30 వరకు నిత్య కల్యాణం.
- 11.30 నుంచి 12గంటల వరకు రాజభోగం.
- మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకు ఆలయ తలుపులు మూస్తారు.
- రాత్రి 7గంటల నుంచి 8 వరకు దర్బారు సేవ.
- 8.30 నుంచి 9 గంటల వరకు నివేద బోగం అనంతరం పవళింపు సేవ. ఆ తర్వాత ఆలయం తలుపులు మూస్తారు.

ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో పంటల ధరలు (క్వింటాలుకు రూపాయల్లో)

పంట	కనిష్ఠం	నమూనా	గరిష్ఠం
పత్తి	3,400	4,900	5,025
మిర్చి	2,000	3,600	5,500
మిర్చి (తాలు)	1,000	1,200	1,500
కందులు	2,525	3,350	3,451
పెసలు	3,500	3,600	3,850
మొక్కజొన్న	1,350	1,350	1,500
బొబ్బర్లు	-	-	-
మినుములు	-	-	-
వేరుశనగ	-	-	-





- ఖమ్మం స్పోర్ట్స్

ఉష్ణోగ్రత వివరాలు సెల్సియస్ డిగ్రీల్లో..

	కనిష్ఠం	గరిష్ఠం
ఖమ్మం	27	35
కొత్తగూడెం	27	35

లబ్ధిదారులే గొర్రెలు కొనుగోలు చేయాలి

దళారులను ఆశ్రయించవద్దు ● డీవీఏహెచ్‌వో డాక్టర్ నర్సింహులు, పెంపకందారుల సహకార సంఘం అధ్యక్షుడు మల్లిబాబుయాదవ్

ఖమ్మంవ్యవసాయం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గొర్రెల పథకం దుర్వినియోగం కాకుండా దళారుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్దిదారులేకొనుగోలు చేసుకోవాలని పశుసంవర్ధకశాఖ జిల్లా అధికారి నర్సింహులు, గొర్రెలపెంపకందారుల సహకార యూనియన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మేకల మల్లిబాబుయాదవ్ అన్నారు. సోమవారం మల్లిబాబు అధ్యక్షతన పశుసంవర్ధకశాఖ కార్యాలయంలో గొర్రెల పెంపకందారుల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ నర్సింహులు మాట్లాడుతూ గొర్రెల పెంపకందారుల నాణ్యమైన గొర్రెల కోసం దళారులను ఆశ్రయించవద్దని స్వయంగా లబ్ధిదారులే కొనుగోలు చేస్తే వెటర్నరీ డాక్టర్ద్వారా సర్టిఫై చేయిస్తామన్నారు. అనంతరం మల్లిబాబుయాదవ్ మాట్లాడుతూ గొర్రెలకు ఇన్సూరెన్సు క్లెయిమ్ విషయంలో జాప్యం జరుగుతుందని ఎన్‌సీడీసీ పథకం ద్వారా పెద్ద రుణాల 20శాతం రాయితీతో నిరుద్యోగులైన కురుము, యాదవులకు మంజూరు చేయాలన్నారు. ఎన్‌సీడీసీ పథకం అమ లు విషయంలో వచ్చిన ఆరోపణలు ఖండించారు. అనంతరం సమావేశంలో పలు అంశాలు చర్చించి ఏకగ్రీంగా తీర్మానం చేసి ఆమోదించారు. ఈసమావేశంలో ఈడీ డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ సంజీవరెడ్డి, సంఘంనాయకులు భద్రయ్య, డైరెక్టర్లు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, పిచ్చయ్య, మల్సూర్, తదితరులు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న మల్లిబాబుయాదవ్, హాజరైన యాదవులు

మొక్కలను సంరక్షించాలి: వనజీవి

వేంసూరు: వేంసూరు మండలం కందుకూరు గ్రామంలో సోమవారం పద్మశ్రీ వనజీవి రామయ్య దంపతులు మొక్కలు నాటారు. హైస్కూల్ ఆవరణలో జరిగిన హరితహారం కార్యక్రమంలో భాగంగా ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వనజీవి రామయ్య మాట్లాడుతూ హరితహారం కార్యక్రమం ద్వారా నాటిన మొక్కలను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు బండి గుర్నాధరెడ్డి, ఎస్ఐ వెంకన్న, ప్రధానోపాధ్యాయుడు సుధాకరరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.



మొక్క నాటుతున్న రామయ్యదంపతులు

ఎన్నెస్పీ ఎస్ఈగా సాయిబాబా

● నీటిపారుదల శాఖలో ముగ్గురు బదిలీ

ఖమ్మం కలెక్టరేట్: నాగార్జునసాగర్ టేకులపల్లి సర్కిల్ పర్యవేక్షక ఇంజనీర్‌గా (ఎస్ఈ)సాయిబాబాను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. ఈ మేరకు నీటిపారుదల శాఖలో పనిచేస్తున్న ముగ్గురు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లను బదిలీలను చేసింది. ప్రస్తుతం సెలవులో ఉన్న సాయిబాబాను ఎన్నెస్పీ డిప్యూటీ ఎస్‌గా నియమించింది. దీనితో పాటు ఎస్ఈగా అదనపు బాధ్యతలను అప్పగించింది. ఇప్పటి వరకు ఎన్నెస్పీ ఎస్ఈగా అదనపు బాధ్యతలను నిర్వహిస్తున్న వెంకటేశ్వర్లును ఈఈగా కొనసాగిస్తున్నారు.నీటిపారుదల శాఖలో డిప్యూటీ ఎస్ఈగా పనిచేస్తున్న కెఎల్ శ్రీనివాసాచార్యులను సీతారామా ప్రాజెక్టు ఖమ్మం డివిజన్3కి ఈఈగా నియమిస్తూ బదిలీ చేశారు. దీనితో పాటు డిప్యూటీ ఎస్ఈగా అదనపు బాధ్యతలను అప్పగించారు. ఖమ్మం ఎన్నెస్పీ టేకులపల్లి సర్కిల్ కార్యాలయంలో డిప్యూటీ ఎస్ఈగా విధులు నిర్వహిస్తున్న ఆర్ పుల్లయ్యను ఎన్నెస్పీ మానిటరింగ్ ఈఈ గా నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శైలేంద్రకుమార్ సోమవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు.

నవ్వుల్ నవ్వుల్

మిస్టర్ మేధావి : అరేయ్! ఈ రోజు టీవీలో 30 అడుగుల పామును చూపిస్తారట! కానీ ఏం లాభం నేను మాత్రం కేవలం తోకనే చూడగలను.



నిరంజన్ : అలా ఎందుకు రా?

మిస్టర్ మేధావి : మా టీవీ 24 అంగుళాలదే రా!

నిరంజన్ : !!!!!!!!!!!!!

ఔనా !

ఉత్తరంపై అడ్రస్ రాస్తేనే.. గమ్యస్థానానికి చేరవేస్తారనేది అందరికీ తెలిసిన విషయం. కానీ ఐస్‌లాండ్‌లో అడ్రస్ రాయకపోయినా.. గమ్యం తాలూకు మ్యాప్ గీస్తే సరిపోతుంది.



మీకు తెలుసా?



మనిషి మెదడు పెరుగుదల... 18 ఏళ్లకు ఆగిపోతుంది.

చెప్పగలరా?

సరుకులో ఉన్నా గానీ ఉరుకులో లేను

మరుపులో ఉన్నా గానీ మెరుపులో లేను

గాయంలో ఉన్నా గానీ గానంలో లేను

అయితే ఇంతకీ నేనెవరో చెప్పగలరా?



చిట్టి హృదయాలు

పదకొండు ఫేస్‌బుక్ పోస్టులు.. యాభై ఏడు ఈ-మెయిల్స్.. వంద ఫోన్ కాల్స్.. రెండొందల వాట్సాప్ మెసేజ్‌లు.. మూడొందల ఎస్‌ఎమ్‌ఎస్‌లు... ఐదుగురికి ప్రాణం పోశాయి. ఎలా?

C C C

అందరూ స్కూలు విద్యార్థులే. కానీ అందరిలోనూ ఏదో చేయాలనే ఆరాటమే. వాళ్ల ముందున్నది.. కొండంత లక్ష్యం అయినా అధైర్యపడకుండా అడుగు ముందుకు వేశారు. హృదయ సంబంధ లోపంతో బాధపడుతున్న 41 మంది చిన్నారుల బతుకుల్లో నవ్వుల వెలుగులు పూయించారు.

అద్భుతం చేశాయ్!

కాంజెన్షియన్ హార్ట్ డిసీజ్(సీహెచ్‌డీ).. అంటే హృదయాకార లోపంతో పుట్టడం. ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది చిన్నారులు ఈ వ్యాధితో బాధపడుతున్నారు. మన దేశంలో ఏటా 1.6 లక్షల పిల్లలు.. హృదయ సంబంధ లోపాలతో పుడుతున్నారు. వారిలో దాదాపు 78 వేల మంది చనిపోతున్నారు. 33 శాతం మంది మాత్రమే ఈ వ్యాధికి చికిత్స చేయిస్తున్నారు. పేదలు, దిగువ మధ్యతరగతి కుటుంబాలు మాత్రం తమ పిల్లలకు ప్రాణాంతక వ్యాధి ఉందని తెలిసినా.. నయం చేయించడానికి తగినంత డబ్బులు లేక వారిని కోల్పోతున్నారు. ఎంతో తీవ్ర సమస్యగా పరిణమిస్తున్న దీని గురించి తెలుసుకున్న 'ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బెంగళూరు నార్త్' (డీపీఎస్‌బీఎన్) విద్యార్థులు తమ వంతుగా ఏమైనా చేయాలని భావించారు. అందుకోసం 60 రోజుల్లో 20 లక్షల రూపాయల విరాళాలు సేకరించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. సీహెచ్‌డీతో బాధపడే పేద చిన్నారులకు గుండె ఆపరేషన్ చేయించే ఉద్దేశంతో 'డీపీఎస్ బిగ్ హార్ట్స్' పేరుతో ఆన్‌లైన్ క్యాంపెయిన్‌కు శ్రీకారం చుట్టారు. 'ఫ్యుయల్ ఏ డ్రీమ్' ఆన్‌లైన్ క్రౌడ్ ఫండింగ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో క్యాంపెయిన్‌ను ముందుకు నడిపించారు.

ఇంటింటికీ వెళ్లి విరాళాలు సేకరించాలంటే.. ఎంతో సమయం వృథా అవుతుంది. అందుకే విద్యార్థులంతా ఆన్‌లైన్ మార్గాన్ని ఎంచుకున్నారు. విద్యార్థులు తమ కాంటాక్ట్ లిస్ట్‌లో ఉన్న వాళ్ల అందరికీ మెసేజ్‌ల రూపంలో తమ సందేశాన్ని పంపించారు. ఫేస్‌బుక్, యూట్యూబ్, వాట్సాప్, ఈ-మెయిల్.. ఇలా ప్రతి మాధ్యమాన్నీ వాడుకున్నారు.

- ఒక పిల్లోడికి 'గుండె ఆపరేషన్' చేయించాలంటే.. కనిష్ఠంగా 40 వేల రూపాయలు ఖర్చవుతుంది.
- 'డీపీఎస్‌బీఎన్'లో చదువుతున్న యాభై మంది విద్యార్థులు స్వచ్ఛందంగా ఈ క్యాంపెయిన్‌లో పాల్గొన్నారు.
- ఒక్కో విద్యార్థి విరాళాల ద్వారా మినిమమ్ 40 వేల రూపాయల సేకరించాలి.
- ఈ క్యాంపెయిన్ ద్వారా విద్యార్థులు 17 లక్షల రూపాయలను సేకరించారు. దాదాపు 41 మంది పేద చిన్నారులకు ఆయువు పోశారు.

'రెండు నెలల్లోనే.. మా విద్యార్థులు 41మంది చిన్నారుల జీవితాలను కాపాడారంటే. ఒక్కసారి ఊహించండి.. మనం తలుచుకుంటే ఎంతోమందికి జీవితాన్నివ్వగలం. సంతోషాలను పంచగలం. మంచి కోసం సమయాన్ని కేటాయించండి. వీలైనంత సాయం చేయండి. అందుకోసం టెక్నాలజీని వాడుకోండి'

- డీపీఎస్‌బీఎన్ ప్రిన్సిపాల్



'24 గంటల్లోనే నేను అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్నాను. 40 వేలు పోగయ్యాయి. నాకు డబ్బులు ఇచ్చిన వాళ్లంతా సాయం చేయలేదు. ఓ ప్రాణాన్ని కాపాడారు. కేవలం ఒకే ఒక్క రోజులో.. ఓ ప్రాణం నిలబడింది. అప్పుడే నాకో ఆలోచన మొదలైంది. ఎంతోమంది మనసున్నవారున్నారు. సాయం చేయడానికి ముందుకు వస్తున్నారు. ఇక్కడితో ఆగిపోకూడదని అనుకున్నాను. ఐదు వారాలు నిరంతరాయంగా ఫోన్‌కాల్స్, మేసేజెస్, ఈమెయిల్స్ చేస్తూనే ఉన్నాను. నా ప్రయత్నం ఫలించింది. మొత్తంగా 2 లక్షల ఐదు వందల రూపాయల విరాళాలు సేకరించాను. ఐదుగురు చిన్నారుల ప్రాణం కాపాడాను. ఈ ఆనందాన్ని మాటల్లో చెప్పలేకపోతున్నాను'


- క్రిష్ చెంగప్ప

పదవినోదం

ఆధారాలకు సరైన ఆంగ్లపదాలను గడుల్లో రాయండి

1. మంచు			W
2. తక్కువ			W
3. విల్లు			W
4. ఆవు			W
5. వరుస			W

బొమ్మ గీయండి



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. సపంమీ ....
2. జబులు ....
3. వుకొలు ....

దారి కనుక్కోండి



జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. CWRO ....
2. CERA ....
3. DWIN ....

- పత్తిపాక అంకిత, హైదరాబాద్

చుక్కలు కలపండి



జవాబులు

చెప్పగలరా? : సమయం జంబ్లింగ్ వర్డ్స్ : 1.CROW 2.RACE 3.WIND
జంతర్‌మంతర్ : 1. సమీపం 2. జలుబు 3. కొలువు పదవినోదం : 1.dew 2.low 3.bow 4.cow 5.row 6.new

20రోజులు.. 55శాతం



భద్రాద్రిలో మొక్క నాటుతున్న తుమ్మల (ఫైల్)

● జిల్లాలో ముమ్మరంగా మూడోవిడత హరితహారం
● లక్ష్యం 1.60కోట్లు.. నాటిన మొక్కలు 87.58 లక్షలు
● ఉత్సాహంగా పాల్గొంటున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

(ఆంధ్రజ్యోతి - కొత్తగూడెం)

పర్యావరణ పరిరక్షణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం మూడో విడత కార్యక్రమం జిల్లాలో ఉత్సాహంగా సాగుతోంది. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని విమర్శలకు తావివ్వకుండా మొక్కల పెంపకాన్ని లక్ష్యంగా పెట్టుకున్న యంత్రాంగం హరితహారాన్ని విజయవంతం చేసే దిశగా అడుగులు వేస్తోంది. అటవీశాఖ నేతృత్వంలో వివిధ శాఖల అధికారులు.. ఈ కార్యక్రమంలో ప్రతీ ఒక్కరిని భాగస్వామ్యం చేసేలా కృషి చేస్తున్నారు. 20రోజులుగా సాగుతున్న ఈ కార్యక్రమంలో ఇప్పటి వరకు 55శాతం మొక్కలు నాటారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా, స్థానిక ప్రజాప్రతినిధులు, అ దికారులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భద్రాచలం, దమ్మపేట, అశ్వారావుపేట, తదితర ప్రాంతాల్లో మొక్కలు నాటే కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే జలగం వెంకటరావు కొత్తగూడెం నియోజకవర్గంలో కొత్తగూడెం, పాల్వంచ, పట్టణాల్లో, మండలాల్లో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరే కాకుండా మిగిలిన అశ్వారావుపేట, ఇల్లెందు, భద్రాచలం నియోజకవర్గాల ఎమ్మెల్యేలు తాటి వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, సున్నం రాజయ్య, పాయం వెంకటేశ్వర్లుతోపాటు ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గడిపెల్లి కవిత తదితరులతోపాటు స్థానిక సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, కౌన్సెలర్లు, మున్సిపల్ చైర్‌పర్సన్లు హరిత హారంలో భాగస్వాములయ్యారు. ఈ క్రమంలో కార్యక్రమ విజ యవంతానికి కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు, ఎస్పీ అంబర్ కిషోర్ ఝా, జాయింట్ కలెక్టర్ రాంకిష న్ రావు, డీఎఫ్‌వో రాంబాబు, డీఆర్‌డీఏ పీడీ జగత్‌కు మార్‌రెడ్డి ఆయా శాఖల అధికారులు కృషి చేస్తున్నారు.

లక్ష్యం ఇదీ..

జిల్లాలో మొత్తం 19శాఖల ఆధ్వర్యంలో 1.60కోట్ల మొక్కలు నాటడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటివరకు అంటే 20 రోజులుగా 87.58లక్షల మొక్కలను నాటారు. ఇంకా 72.43లక్షల మొక్కలు నాటాల్సి ఉంది. అటవీ శాఖ 45.71లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా పెట్టుకుంది. కొత్తగూడెం, ఇల్లెందు, పాల్వంచ, మణుగూరు, భద్రాచలం, డబ్ల్యూఎల్‌ఎం కిన్నెరసాని ప్రాంతాల్లో మొక్కలు నాటుతున్నారు. వీరేగాకుండా పోలీసు, ఇరిగేషన్, డీఆర్‌డీఏ, టీఎస్‌ఎఫ్‌డీసీ, వ్యవసాయశాఖ, ఐటీసీ, సింగరేణి, పరిశ్రమలు, విద్యశాఖ, గిరిజన, బీసీ సంక్షేమ, సెరికల్చర్, హార్టికల్చర్, పంచాయతీరాజ్, మున్సిపల్, మార్కెటింగ్, ఎస్సీ హాస్టళ్లు, మెడికల్ హెల్త్ తదితర 19శాఖల ఆధ్వర్యంలో ఈ హరితహారం కార్యక్రమాన్ని మొక్క లు నాటుతున్నారు. జిల్లాలో 23మండ లాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఆయా ప్రభుత్వ విభాగాలకు సంబంధించిన అధికా రులు, సిబ్బంది, విద్యార్థులు, ఉద్యోగులు, పోలీసుశాఖ, డీఆర్‌డీఏ అధికార యంత్రాంగం ఈ మొక్కలు నాటే కార్యక్రమాల్లో పాలుపంచుకుంటున్నారు. అయితే కార్యక్రమ అమలుకు వర్షాలు కాస్త అడ్డంకిగా మారాయి. పదిహేను రోజుల క్రితం జిల్లాను ముద్దచేసిన వానలు.. ఆ తర్వాత ముఖం చాటేశాయి. దీంతో మొక్కలు నాటే కార్యక్రమానికి కొన్ని అవరోధాలు ఎదురవుతున్నాయి. సకాలంలో వర్షాలు పడితే హరితహారం కార్యక్రమం మరింత ఉత్సాహంగా సాగుతుందని పలువురు పేర్కొంటున్నారు.

కార్యక్రమం సాగుతోందిలా..

● అటవీశాఖ లక్ష్యం 45.71లక్షలు మొక్కలుగా 33.40లక్షలు నాటారు. వీటిలో కొత్తగూడెంలో 10.88 లక్షలు లక్ష్యంకాగా 7.32లక్షల మొక్కలు నాటారు. ఇల్లెందు 11.14లక్షలకుగాను 9.46లక్షలు ఇంకా 1.67 లక్షల మొక్కలు నాటాలి. పాల్వంచలో 8.20 లక్షలకుగాను 5.46లక్షలు ఇంకా 2.74లక్షలు నాటాలి. మణుగూరు పరిధిలో 6.29లక్షలకు గాను 4.70లక్షలు నాటారు. ఇంకా 1.59లక్షలు నాటాలి. భద్రాచలం 3.34లక్షలకుగాను 1.31లక్షలు, ఇంకా 2.03లక్షలు నాటాలి. వీఎల్‌ఎం కిన్నెరసాని 5.84లక్షలకుగాను 5.13లక్షలు ఇంకా 70వేల మొక్కలు నాటాలి.

● పోలీసుశాఖ ఆధ్వర్యంలో... 5.50లక్షలకుగాను 1.04లక్షలు నాటారు. ఇంకా 4.45లక్షలు నాటాల్సి ఉంది.

● నీటిపారుదలశాఖ లక్ష్యం 2లక్షలకుగాను 75వేలు మొక్కలు మాత్రమే నాటారు.

● ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో 2లక్షల మొక్కలు నా టాల్సి ఉండగా, 65మొక్కలు నాటారు. ఇంకా 1.34లక్షల మొక్కలు నాటాలి.

● డీఆర్‌డీవో లక్ష్యం 2.77లక్షలకుగాను 2.15లక్షలు మొక్కలు నాటారు. ఇంకా 61వేల మొక్కలు నాటాల్సి ఉంది.

● టీఎస్ ఎఫ్‌డీసీ కొత్తగూడెం, పాల్వంచ 50వేలు మొక్కలు నాటాల్సి ఉండగా, ఇప్పటి వరకు ఒక మొక్కను కూడా నాటలేదు.

● వ్యవసాయశాఖ 16లక్షలు మొక్కలు నాటాల్సి ఉండగా, 1.35లక్షలు మొక్కలు మాత్రమే నాటారు. ఇంకా 14.64లక్షల మొక్కలు నాటాల్సి ఉంది.

● ఐటీసీ బీపీఎల్‌లో 40లక్షల మొక్కలకుగాను 16.86లక్షల మొక్కలు నాటారు. ఇంకా 23.13లక్షలు మొక్కలు నాటాలి.

● సింగరేణి సంస్థ 13లక్షల మొక్కలకుగాను 8.17 లక్షలు నాటారు. ఇంకా 4.82లక్షలు మొక్కలు నాటాలి.

● పరిశ్రమల శాఖ 40వేలకుగాను 17వేలు మొక్కలు నాటారు. ఇంకా 23వేలు మొక్కలు నాటాలి.

● విద్యాశాఖ 48వేల మొక్కలకుగాను 48,553 మొక్కలు నాటారు. విద్యాశాఖ లక్ష్యం 100శాతం పూర్తయిందని చెప్పొచ్చు. ట్రైబల్ వెల్ఫేర్ 5లక్షల మొక్కలు నాటే లక్ష్యంగా పెట్టుకోగా 1.31లక్షలు మొక్కలు నాటారు. ఇంకా 3.68లక్షలు నాటాల్సి ఉంది.

● ఎస్‌డబ్ల్యూ బీసీ వెల్ఫేర్ 1242 మొక్కలకు గాను 1572మొక్కలు నాటి లక్ష్యాన్ని అధిగమించారు. సెరీకల్చర్, హార్టీకల్చర్ 5.40లక్షలగాను 2.42 లక్షల మొక్కలు నాటారు. ఇంకా 2.98లక్షల మొక్కలు నాటాలి.

● పంచాయతీరాజ్‌శాఖ 60వేల మొక్కలకుగాను 20వేల మొక్కలు నాటారు. ఇంకా 40వేల మొక్కలు నాటాల్సి ఉంది.

● కొత్తగూడెం మున్సిపాలిటీలో 50వేల మొక్కలకుగాను 17,180మొక్కలు నాటారు. ఇంకా 32 వేల మొక్కలు నాటాలి.

ఇల్లెందులో 50వేల మొక్కలకుగాను 11,500 మొక్కలు నాటగా, ఇంకా 38వేలకు పైచిలుకు మొక్కలు నాటాలి. మణుగూరు 50వేల మొక్కలకుగాను 15,019 మొక్కలు నాటారు. ఇంకా 48,500 మొక్కలు నాటాలి.

పాల్వంచలో 50వేల మొక్కలకుగాను 16వేల మొక్కలు నాటగా, ఇంకా 34వేలు మొక్కలు నాటాలి. మార్కెటింగ్‌శాఖ 5,545 మొక్కలకుగాను 6,145 మొక్కలు నాటారు. 100శాతం పూర్తిచేశారు.

● ఎస్సీ హాస్టళ్లలో 2,893మొక్కలకుగాను 3,027 మొక్కలు నాటి లక్ష్యం పూర్తిచేశారు. మెడికల్ అండ్ హెల్త్ 3,045 మొక్కలకుగాను 3,045 మొక్కలు నాటి వంద శాతం పూర్తిచేశారు. మొత్తంగా 52శాతం మాత్రమే జిల్లాలో మొక్కలు నా టే కార్యక్రమం పూర్తయిందని చెప్పొచ్చు.ఇంకా 48శాతం మొక్కలు నాటే కార్యక్రమం ఉంది. మరో 20రోజులకు పైగా వివిధ శాఖలకు సంబం ధించి ఈ మొక్కలు నాటే కార్యక్రమంలో నిమగ్నమవుతారని సమాచారం. లక్ష్యం పూర్తయ్యేదాకా మొక్కలు నాటే అవసరం ఎంతైనా ఉందని అధికారులు పేర్కొంటున్నారు



మొక్క నాటుతున్నఎమ్మెల్యే జలగం



హరితహారం ప్రారంభం సందర్భంగా ర్యాలీ



పోస్టాఫీసు సెంటర్‌లో మానవహారం(ఫైల్ ఫొటోలు)

నూతన ఒర'బడి'

● పాఠశాలల్లో '3ఆర్స్'కు నేడు శ్రీకారం ● అభ్యసనా శక్తే లక్ష్యంగా కార్యక్రమ రూపకల్పన
● 60రోజుల యాక్షన్‌ప్లాన్‌తో అంతా సిద్ధం ● ఇరుజిల్లాల్లో పూర్తయిన బేస్‌లైన్ టెస్ట్

ఇల్లెందు: ఎనిమిది, తొమ్మిది తరగతులు చదువుతున్న విద్యార్థులకు కనీసం చదవడం, రాయడం, చేయలేకపోతున్నారు. గణితంలో చతుర్విధ ప్రక్రియలను సైతం అవగతం చేసుకోలేకపోతున్నారు. ఈనేపథ్యంలో నష్ట నివారణ చర్యలకు దిగిన రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో ఆర్ఆర్ఆర్(రీడింగ్, రైటింగ్, అర్థమెటిక్) పేరిట వినూత్న అభ్యసన ప్రక్రియను రూపొందించింది. దీంతో పాఠశాలల్లో కోలాహలం కనిపిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా 60 రోజుల్లోనే 3ఆర్స్ పథకం అమలు చేయనుంది.

నివ్వెరపోయే వాస్తవాలు...

ఇటీవల జరిగిన జాతీయ, మధ్యంతర మూల్యాంకన ఫలితాలు, ప్రథమ్ స్వచ్ఛంద సంస్థ 'అసర్' నివేదిక ఫలితాలు, ఎన్‌సీఈఆర్‌టీ రాష్ట్రస్థాయి మూల్యాంకన ఫలితాలు.. వివిధ జిల్లాల్లో కలెక్టర్ల తనిఖీల్లో విద్యార్థులు కనీస సామర్థ్యాలను ప్రదర్శించకపోవడంతో పాఠశాల విద్య ఉన్నతాధికారులు నివ్వెరపోయారు. ఈ నేపథ్యంలోనే యుద్ధప్రాతిపదికన 60రోజుల వ్యవధిలో 3ఆర్స్ కార్యక్రమాన్ని అమలు చేయాలని నిర్ణయించారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో అభ్యసనాభివృద్ధికి(ఎల్ఈపీ) అమలుకు ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించి ఆగస్టు ఒకటి నుంచి అమలు చేయాలని నిర్ణయించారు. ఇందుకోసం తొలుత మూడు నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థుల అవగాహన సామర్థ్యాలను పరిశీలించేందుకు గత శనివారం నుంచి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని అన్ని పాఠశాలల్లో బేస్‌లైన్ పరీక్ష (సామర్థ్యాల అంచనా) నిర్వహించారు. 3ఆర్స్ కార్యక్రమాన్ని ఎలా అమలు చేయాలి. 60రోజుల్లో లక్ష్యాలను ఎలా సాధించాలనే అంశాలపై ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు.

3ఆర్స్ లక్ష్యం ఏమిటంటే....

కార్యక్రమం పూర్తయ్యే నాటికి 3ఆర్స్ రాని విద్యార్థులంతా తెలుగు, ఇంగ్లీష్ ధారాళంగా చదవడం, రాయడం, అర్థం చేసుకొని వ్యక్తీకరించాలి. గణితంలో చతుర్విధ ప్రక్రియలు చేయాలి. ఈ లక్ష్యాలు సాధించాలనే కృత నిశ్చయంతో ప్రభుత్వం పథకాన్ని రూపొందించింది. 3ఆర్స్ వచ్చిన విద్యార్థులు తెలుగు, ఇంగ్లీష్ భాషలు కథలు, పాటలు, గేయాలు, వ్యాసాలు, పద్యాలు చదవడం, రాయడం, గణితంలో కూడికలు, తీసేవేతలు, గుణకారాలు, భాగాహరాలు చతుర్విధ ప్రక్రియలు చేయగలగాలి. 3 ఆర్స్ పథకం ద్వారా ఉపాధ్యాయులు చేపట్టవలసిన చర్యలపై స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి.

ఎలా అమలు చేస్తారంటే..

విద్యార్థులు 3ఆర్స్ వచ్చిన వారిని, రాని వారిని గుర్తించేం దుకు తొలుత వారికి ఆదివారం బేస్‌లైన్ టెస్ట్ నిర్వహించారు. ఈ మేరకు ప్రారంభ పరీక్ష నమూనా పత్రాలను ప్రధానోపాధ్యాయులకు శిక్షణాకాలంలో అందజేశారు. 10వ తరగతి విద్యార్థులను ఈ కార్యక్రమం నుంచి మినహాయించారు. పాఠశాలల్లో ఈ పథకం అమలుకు ప్రతిరోజు 6, 7, 8 పీరియడ్లను కేటాయించారు. రెండు నెలల యాక్షన్‌ప్లాన్ కోసం తాత్కాలిక టైం టేబుల్ ఏర్పాటు చేసుకొని తెలుగు, ఇంగ్లీష్, గణితం సబ్జెక్టులు ఒక్కో పీరియడ్‌ను కేటాయించి తర్ఫీదునివ్వాల్సివుంటుంది. బేస్ లైన్‌టెస్ట్ ఆధారంగా 3ఆర్స్ రాని వారిని, వచ్చిన వారిని వేర్వేరు గ్రూపులుగా విభజించి ఒక్కో గ్రూపు బాధ్యత ఒక్కో ఉపాధ్యాయుడికి అప్పగిస్తుండటం గమనార్హం. 3ఆర్స్ రానివారికి నేర్పించడం, 3ఆర్స్ వచ్చిన వారికి ఆయా తరగతులకు అవసరమైన సామర్థ్యాలపై తర్ఫీదునివ్వాల్సి వుంటుంది.

కాకిలెక్కలకు చెల్లు చీటీ..

ఇప్పటిదాకా విద్యార్థుల సామర్థ్యాలపై తోచిన విధంగా మా ర్కులు వేసి చేతులు దులుపుకున్న ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో కాకి లెక్కలు, తప్పుడు నమోదులు చేసే అవకాశం లేకుండా ప్రతిరోజూ సామర్థ్యాలు నమోదు చేయాలి. బేస్‌లైన్ టెస్ట్‌లో విద్యార్థి సామర్థ్యాలు మొదలుకొని 60 రోజుల వ్యవధిలో ఏరోజు ఏ అంశం బోధించాలో పేర్కొంటూ ప్రత్యేక మాడ్యుల్స్ రూపొందించారు. రోజువారీ విద్యార్థుల అభ్యసనా ప్రక్రియలను ప్రత్యేకంగా నమోదు చేయాలి. ఫలితంగా 60రోజుల్లో ఉపాధ్యాయులు యాక్షన్‌ప్లాన్ ప్రకారం బోధించడం, పరిశీలించడంతోపాటు జరిగిన అభ్యసనా ప్రక్రియలపై పరీక్షలు జరిపి, మార్కులు నమోదు చేయడం, ఆ మేరకు విద్యార్థుల నోటు పుస్తకాల్లో అభ్యసనా కృత్యాలుండటం తప్పనిసరి చేశారు.

ఉపాధ్యాయులకు పెనుసవాల్

వినూత్నంగా చేపడుతున్న 60రోజుల యాక్షన్‌ప్లాన్.. ఒక్క మాటలో చెప్పాలంటే ఉపాధ్యాయుల టాస్క్ కార్యక్రమంగా భావించాల్సి ఉంటుంది. విద్యారంగంలో మునుపెన్నడూ ప్రాథమిక సామర్థ్యాలపై ఇలాంటి పథకం అమలవలేదు. 45నుంచి 60రోజుల్లో జరగాల్సిన యాక్షన్ ప్లాన్ ఉపాధ్యాయులకు సవాల్‌గా మారనుంది. నిజంగా ఇప్పటివరకు జరిగిన బోధనా ప్రక్రియలపై ఆత్మవిమర్శ చేసుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపైనే మోపారన్న వాదనలు కూడా వినిపిస్తున్నాయి. ఒక్కో గ్రూపు విద్యార్థి సామర్థ్యాల పెంపు బాధ్యత ఒక్కో టీచర్‌కు అప్పగించడం వల్ల కాలపరిమితి ముగిసిన తర్వాత లక్ష్యాలు సాధించని వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో అనే భయం వారిని వెంటాడుతోంది. ఇప్పటికే ఐటీడీఏలో 'పది' ఫలితాలపై టీచర్లకు ఇంక్రిమెంట్‌లో కోత విధిస్తున్న విషయం తెలిసిందే.



మాట్లాడుతున్న టీబీజీకేఎస్ నాయకుడు కెంగెర్ల మల్లయ్య

హక్కులు సాధించిన ఘనత మాదే

● టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి కెంగెర్ల మల్లయ్య

ఇల్లెందుటౌన్: సింగరేణిలో పలు కార్మిక హక్కులు సాధించిన ఘనత తమదేనని టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెంగెర్ల మల్లయ్య తెలిపారు. సోమవారం ఇల్లెందు సింగరేణి అతిథి గృహంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత సంఘాల పోగొట్టిన హక్కులను తిరిగి తీసుకురావడం జరిగిందన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వారసత్వ ఉద్యోగాలు కేసీఆర్ ప్రకటిస్తే కుట్రపూరితంగా జాతీయ సంఘాలు కోర్టుకు వెళ్లి రద్దు చేయించాయన్నారు. హెచ్‌ఎంఎస్ నాయకులు రియాజ్ అహ్మదే స్వయంగా ఈ విషయాన్ని ప్రకటించాడని గుర్తుచేశారు. వారసత్వ సాధన కోసం ఢిల్లీ వెళ్ళి సుప్రీం కోర్టు న్యాయవాదులను కలిసినట్లు తెలిపారు. 10వ వేజ్ బోర్డ్‌లో కార్మికులకు అన్యాయం జరుగుతుందన్నారు. జాతీయ సంఘాలను కార్మికులను నిరాశకు గురిచేస్తున్నాయని తెలిపారు. ఎలాంటి ఒప్పందాలు లేనప్పటికీ జాతీయ సంఘాలు 10వ వేజ్ బోర్డ్‌లో అనేకం సాధించినట్లు తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో ఇల్లెందు డివిజన్ ఉపాధ్యక్షులు ఎల్. జగన్నాధం, కార్యదర్శి ఎస్వీ. రమణ, గడ్డం వెంకటేశ్వర్లు, ఆరుట్ల మాధవరెడ్డి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభాకర్‌రావు

లాభాల వాటాను ప్రకటించాలి

● ఎస్‌సీఎంఎల్‌యూ నేత ప్రభాకర్‌రావు

మణుగూరు: సింగరేణి సంస్థ 2016-17 ఆర్థిక సంవత్సరంలో ఆర్జించిన లాభాలను వెంటనే ప్రకటించి... అందులో 30 శాతాన్ని కార్మికులకు లాభాలవాటాగా ప్రకటించాలని ఎస్‌సీఎంఎల్‌యూ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు వి.ప్రభాకర్‌రావు యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పీవీ కాలనీ యూనియన్ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. యాజమాన్యం నికర లాభాలను ప్రకటించి.. కార్మికుల వాటాను వెంటనే ఇవ్వాలన్నారు. కోడిపుంజుల వాగుపై నూతన బ్రిడ్జిని నిర్మిస్తున్న క్రమంలో ట్రాఫిక్ మొత్తం పివి కాలనీ మీదుగా మళ్లించిన నేపథ్యంలో సింగరేణీయుల సౌకర్యార్థం మల్లారం రైల్వేగేట్ వద్ద తాత్కాలిక బస్‌షెల్టర్‌ను నిర్మించాలని యాజమాన్యాన్ని కోరారు. సమావేశంలో నాయకులు వీరభద్రయ్య, సమ్మారావు, శ్రీనివాసరావు, శివాజీ, భూపాల్‌రెడ్డి, భద్రయ్య, ఆదిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ జీఎం

ఇల్లెందుటౌన్: సింగరేణి కార్మికుల, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం యాజమాన్యం చేపట్టిన డయల్ యువర్ జీఎం కార్యక్రమం మంగళవారం నిర్వహిస్తున్నట్లు పర్సనల్ మేనేజర్ సీహెచ్. లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో యాజమాన్యం నిర్వహించే డయల్ యువర్ జీఎంలో తమ సమస్యలను దృష్టికి తీసుకు రావాలన్నారు. మంగళవారం సాయంత్రం 4:30 గంటల నుంచి 5:00 గంటలవరకు కార్మికులు, ఉద్యోగులు తమ సమస్యలను 241414కు డయల్ చేసి జీఎంకు వివరించాలన్నారు.

రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలి: జీఎం

ఇల్లెందుటౌన్: రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించేందుకు సింగరేణి కార్మికులు, ఉద్యోగులు సమష్టిగా కృషి చేయాలని జీఎం కందుకూరి లక్ష్మీనారాయణ కోరారు. సోమవారం జేకే-5 ఓసీలో మే నెలలో అత్యుత్తమ విధులు నిర్వహించి రవాణాలో రికార్డు సాధించిన కార్మికులకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్మికులు, ఉద్యోగులు గత ఆర్థిక సంవత్సరంలో షిఫ్ట్ పద్దతుల్లో రికార్డులు సృష్టించడం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో బొగ్గు రవాణాను కొనసాగించాలన్నారు. అధికారులు, సూపర్‌వైజర్లు, కార్మికులు సమష్టిగా ఉత్పత్తిని సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ మల్లయ్య, ఫిట్ ఇంజనీర్ ప్రభాకర్‌రావు, సంక్షేమాధికారి శ్రీహరి, కార్మిక సంఘాల నాయకులు ఎస్. రంగనాథ్, జి. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జీఎం లక్ష్మీనారాయణ

కలిసుండాలి....

ఇల్లెందుటౌన్: కొంతకాలంగా వైరివర్గాలుగా కొనసాగిన టీబీజీకేఎస్ నాయకులు గడ్డం వెంకటేశ్వర్లు, లింగాల జగన్నాధం ఒక్కటయ్యారు. సోమవారం పరస్పరం మిఠాయిలు తినిపించుకుని కలిసిపోయారు. టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెంగెర్ల మల్లయ్య సమక్షంలో వీరు ఏకమయ్యారు. ఈ బంధం ఇలాగే కొనసాగాలని.. కలిసుండాలని ఈ సందర్భంగా కెంగెర్ల మల్లయ్య ఆకాంక్షించారు.



ఏకమైన నాయకులు వీరే...

ప్రజావాణిలో వినతుల వెల్లువ

ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం: కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి వినతులు వెల్లువెత్తాయి. కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు జిల్లా అధికారులతో కలిసి వినతులు స్వీకరించారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రజలు అందజేసిన దరఖాస్తులను తక్షణం సంబంధిత శాఖల అధికారులకు తగు చర్యలు నిమిత్తం సిఫార్సు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజావాణి లో ఉద్యోగావకాశాలు కల్పించే అవకాశం లేదని, ప్రభుత్వం ప్రకటనలు జారీ చేసిన సందర్భంలో ఆయా పోస్టులను బట్టి అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించి రానున్న రోజుల్లో ఉద్యోగావకాశం కల్పించాలని దరఖాస్తులు చేయవద్దని సూచించారు. అధికారులు ప్రజలు అందజేసిన దరఖాస్తును పరిశీలన చేసి సమస్య పరిష్కారానికి శ్రద్ధ చూపాలని తెలిపారు.ఈ ప్రజావాణిలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి జగత్ కుమార్‌రెడ్డి, ఆర్డీవో రవీంద్రనాథ్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందజేసిన దరఖాస్తులు కొన్ని....

● ఏజెన్సీలో గంగపుత్రులకు మత్స్య సహకార సంఘాలు ఏర్పాటుచేసి, గోదావరికి ఇరువైపులా రేపు పాటలు సహకార సంఘాలకు ఇప్పించాలని, గ్రామ పంచాయతీ పరిధిలోని చెరువులను లీజుకు ఇప్పించాలని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు గొర్రె సాంబయ్య దరఖాస్తు అందజేశారు.

● భద్రాచలం ఏఎస్‌ఆర్ కాలనీకి చెందిన మాంతి లలిత తన భర్త రోడ్డు ప్రమాదంలో మరణించాడని, ఆపద్బంధు పథకం ద్వారా ఆర్థిక సహాయం అందజేయాలని కోరారు.

● మీసేవా కేంద్రం ఏర్పాటు కోసం గతంలో రెండు పర్యాయాలు దరఖాస్తులు చేశానని, తనకు మంజూరు చేయాలని దుమ్ముగూడెం మండలం కాటాయిగూడెం గ్రామానికి చెందిన కె. రమేష్ వినతిని అందించారు.

● తన భార్య పాలడుగు సత్యావతి మరణించిందని, ఆమె పేరున ఉన్న భూమిని తన పేరున బదలాయించాలని అశ్వాపురం మండలం నెల్లిపాక బంజర గ్రామానికి చెందిన పి. రాఘవయ్య దరఖాస్తు చేశారు.



సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రాలు అందిస్తున్న దృశ్యం

● తన భర్త 50శాతం అంగవైకల్యంతో ఉన్నాడని, కులాంతర వివాహం చేసుకున్నామని ఏదేని ప్రభుత్వ కార్యాలయంలో పొరుగు సేవల ఉద్యోగిగా అవకాశం కల్పించాలని కొత్తగూడెం-గాజులరాజం బస్తీకి చెందిన బానోతు సోని వినతిని అందించారు.

● మణుగూరు మండలం రామానుజవరం రెవెన్యూ గ్రామ పరిధిలోని సర్వే నెం. 853/103లో తనకు 20కుంటల భూమి ఉందని, దాన్ని భద్రాద్రి విద్యుత్ కేంద్రం నిర్మాణం కోసం తీసుకున్నారని, కానీ ఇంత వరకు పరిహారం చెల్లించలేదని, తనకు పరిహారం అందజేయాలని మునిగెల వెంకయ్య దరఖాస్తు చేశారు.

ఏజెన్సీ దళితులపై ప్రభుత్వం చిన్నచూపు

● ఎమ్మెల్యే సున్నం రాజయ్య ● కేవీపీఎస్ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన, ధర్నా ● కలెక్టర్‌కు వినతిపత్రం

కొత్తగూడెం టౌన్: ఏజెన్సీ దళితుల పట్ల టీఆర్ఎస్ ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని, ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో సీఎం కేసీఆర్ విఫలమయ్యారని భద్రాచలం ఎమ్మెల్యే సున్నం రాజయ్య, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు జాన్‌వెస్లీ విమర్శించారు. కేవీపీఎస్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. కలెక్టరేట్ ఎదుట మహాధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఓ ప్రత్యేక కమిటీ గత నెల 22నుంచి 31తేదీ వరకు జిల్లాలో 23 మండలాల్లో, 225 దళితవాడల్లో జరిపిన దళిత పోరు గర్జన యాత్ర ముగిసిందన్నారు. ఏజెన్సీ దళితులకు ఇచ్చిన వాగ్దానాలు అమలుచేయకపోతే దళితుల నుంచి తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా 43వేల దళిత కుటుంబాలుంటే ఏ ఒక్క కుటుంబానికి మూడెకరాల భూమి ఇవ్వలేదని, ఏజెన్సీ చట్టాలు అడ్డువస్తున్నాయని పాలకులు కుంటిసాకులు చెబుతున్నారన్నారు. దళితవాడల్లో శ్మశాన వాటికలకు స్థలాలులేక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, బంగారు తెలంగాణలో దళితులు నివసించే స్థలాలనే బొందలగడ్డగా మార్చారని ఎద్దేవా చేశారు. తక్షణమే దళితుల సంక్షేమం కోసం ఇళ్ల స్థలాలు మంజూరు చేసి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఋణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మచ్చా వెంకటేశ్వర్లు, కార్యదర్శి మేరుగు ముత్తయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల రవి, మోహన్‌రావు, కె. రాములు, రమేష్, నర్సింహం పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న కేవీపీఎస్ నాయకులు, కార్యకర్తలు



మాట్లాడుతున్న భద్రాచలం ఎమ్మెల్యే సున్నం రాజయ్య

అభ్యసనాభివృద్ధిపై ఉపాధ్యాయులు దృష్టిపెట్టాలి: ఎంఈవో

అశ్వారావుపేట టౌన్: విద్యార్థుల అభ్యసనాభివృద్ధిపై ఉపాధ్యాయులు దృష్టినిలపాలని మండల విద్యాశాఖ అధికారి పి.కృష్ణయ్య సూచించారు. అశ్వారావుపేట మండల విద్యాశాఖ కార్యాలయంలో సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుల సమావేశాన్ని నిర్వహించారు. వివిధ అంశాలపై చర్చించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సీఆర్‌పీలు రామారావు, ప్రభాకరాచార్యులు, మహబూబ్, రమేశ్ పాల్గొన్నారు.

'రైతుబంధు'ను సద్వినియోగం చేసుకోవాలి'

కొత్తగూడెం మార్కెట్ కమిటీ కార్యదర్శి నిర్మల


వేబ్రిడ్జి పనులను పరిశీలిస్తున్న దృశ్యం

చంద్రుగొండ: మార్కెట్ గోదాములల్లో నిల్వ చేసుకున్న పంటలపై రుణాలు ఇచ్చేందుకు ప్రవేశపెట్టిన రైతుబంధు పతకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొత్తగూడెం మార్కెట్ కమిటీ కార్యదర్శి పీ. నిర్మల రైతులకు సూచించారు. సోమవారం చంద్రుగొండ యార్డులో నిర్మిస్తున్న వేబ్రిడ్జ్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జులురుపాడు చంద్రుగొండ మార్కెట్లకు 5వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గోదాములను రూ.6కోట్ల తో నిర్మిస్తున్నామన్నారు. చంద్రుగొండ గోదాములో సీసీఐ కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఏఈవో నరేష్ సిబ్బంది రాము, శ్రీనివాస్, విశాల్ ఆమె వెంట ఉన్నారు.

వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

● రాష్ట్ర ఓపెన్ స్కూల్ డైరెక్టర్ బాలయ్య ● చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి కస్తూర్బా పాఠశాలల్లో తనిఖీలు


చంద్రుగొండలో విద్యార్థుల ప్రతిభ పరీక్షిస్తున్న బాలయ్య, డీఈవో


అన్నపురెడ్డిపల్లిలోని కస్తూర్బా ఆవరణను పరిశీలిస్తున్న దృశ్యం

చంద్రుగొండ/అన్నపురెడ్డిపల్లి: వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని రాష్ట్ర ఓపెన్ స్కూల్ డైరెక్టర్ బాలయ్య, డీఈవో హయగ్రీవాచారీ సూచించారు. చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాల్లోని కస్తూర్బా పాఠశాలలను సోమవారం రాష్ట్ర ఓపెన్ స్కూల్ డైరెక్టర్ బాలయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని వసతులు, విద్యార్థుల హాజరు, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా 10వ తరగతి విద్యార్దుల ప్రతిభను పరిక్షించారు. 10వ తరగతిలో 100శాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం అన్నపురెడ్డిపల్లిలో నూతనంగా ఎర్పాటు చేయనున్న కస్తూర్బా పాఠశాల భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరుగుదొడ్లు, మౌలిక వసతుల కల్పనకు నివేదిక పంపాలని సిబ్బందిని ఆదేశించారు. అయన వెంట డీఈవో హయగ్రీవాచారీ, ఎంఈవో సత్యనారాయణ, స్పెషల్‌ఆఫసర్ కాంతకుమారి, ఆయా పాఠశాలల బాధ్యులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఆయిల్‌ఫెడ్ డివిజనల్ మేనేజర్‌గా రాజశేఖర్‌రెడ్డి


ఉత్తర్వులు అందుకుంటున్న దృశ్యం

అశ్వారావుపేట రూరల్: ఆయిల్‌ఫెడ్ డివిజనల్ మేనేజర్‌గా ఏపీడీ రాజశేఖర్‌రెడ్డి సోమవారం అదనపు బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం డివిజనల్ మేనేజర్‌గా పనిచేస్తున్న ఉదయ్‌ధీర్‌రెడ్డి పదవీ ఉద్యోగ విరమణ పొందారు. ఆయన స్థానంలో ఏపీడీ మేనేజర్‌గా రాజశేఖర్‌రెడ్డిని నియమిస్తూ హెచ్‌ఆర్‌డీ భక్తారావు ఉత్తర్వులు జారీ చేశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రాజశేఖర్‌రెడ్డిని పామాయిల్ సంఘ నాయకులు కలిసి అభినందనలు తెలిపారు.

'క్షేత్రస్థాయి సమస్యలపై దృష్టిసారించాలి'

అశ్వారావుపేట: పరిష్కృతిలో వచ్చే దరఖాస్తులతోపాటు క్షేత్రస్థాయిలో ఉండే సమస్యలపై అధికారులు దృష్టిపెట్టాలని తహసీల్దారు వెంకటేశ్వర్లు సూచించారు. అశ్వారావుపేట మండల పరిషత్తు కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్‌డేను నిర్వహించారు. వివిధ గ్రామాల ప్రజలు రెండు పడక గదుల ఇళ్లు మంజూరు చేయాలని, రేషన్‌కార్డులు జారీచేయాలని, భూసమస్యలు పరిష్కరించాలని దరఖాస్తులు అందించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీలలిత, ఎంఈవో పి.కృష్ణయ్య, సీడీపీవో అన్నపూర్ణ, డీటీ విల్సన్‌బాబు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

'రుణాలు సద్వినియోగం చేసుకోవాలి'

చంద్రుగొండ/అన్నపురెడ్డిపల్లి: సారా తయారీ, విక్రయాలకు పాల్పడి మానేసిన వారికి ప్రభుత్వం కల్పిస్తున్న పునరావాస రుణం రూ.2లక్షలను సద్వినియోగం చేసుకోని జీవనోపాధి పొందాలని తహసీల్దార్లు కనకదుర్గ, మాలతి సూచించారు. సోమవారం కొత్తగూడెం ఎక్సైజ్ సిబ్బంది రుణాలు మంజురైన లబ్ధిదారులను చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి తహసీల్దార్ల ఎదుట బైండోవర్ చేశారు. రుణాలు పోందిన లబ్ధిదారులు సారాతయారీ, విక్రయాలకు పాల్పడితే ప్రభుత్వ సంక్షేమ పథకాలు రద్దు చేస్తామని హెచ్చరించారు. అనంతరం రూ. లక్ష పూచికత్తుతో వారిని బైండోవర్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ ఈడీఎస్ స్వామి, హెడ్ కానిస్టెబుల్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

'వృద్ధులకు సేవచేయటం అదృష్టం'


అన్నదానం దృశ్యం

అశ్వారావుపేట: వృద్ధులకు సేవచేయటం మహా అదృష్టమని లయన్స్‌క్లబ్ మండల అధ్యక్షుడు యూఎస్. ప్రకాశరావు తెలిపారు. లయన్స్ లెజెండ్ పి.బాబురావు జన్మదినం సందర్భంగా ఆదివారం రాత్రి అశ్వారావుపేటలోని వృద్ధుల అనాథశ్రమంలో మురళీకృష్ణ, హరిబాబు ఆర్థిక సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కార్యదర్శి కె.మోహనరావు, కోరుకొండ రాంమోహనరావు, నూతక్కి నాగేశ్వరరావు, అత్యం వెంకటేశ్వరరావు, దారా మల్లికార్జునరావు, చక్రధరరావు, బ్రహ్మారావు, రమేశ్, పెన్నాడ శ్రీనివాసరావు, నిర్వాహకురాలు అనసూయ పాల్గొన్నారు.

పోలీసు వాహనాన్ని ఢీకొన్న కారు

అశ్వారావుపేట రూరల్: నిలిపి ఉంచిన పోలీస్ వాహనాన్ని కారు ఢీకొనగా త్రుటిలో ప్రాణనష్టం తప్పిన ఘటన మండలంలో ఆదివారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దమ్మపేటకు చెందిన పోలీస్ సిబ్బంది పాల్వంచలో బందోబస్తు నిమిత్తం అశ్వారావుపేట వచ్చి తిరిగి దమ్మపేట వైపుకు వెళుతున్నారు. రాత్రి పదకొండున్నర ప్రాంతంలో సిబ్బంది కాల కృత్యాలు తీర్చుకోడానికి వాహనాన్ని రోడ్డు పక్కన ఆపారు. అశ్వారావుపేట వైపు నుంచి ఖమ్మంకు వెళుతున్న కారు అతివేగంగా వచ్చి పోలీస్ వాహనాన్ని ఢీకొంది. ప్రమాదంలో పోలీస్‌సుమో, కారు దెబ్బతిన్నాయి. సిబ్బంది దూరంగా ఉండటంతో ప్రాణనష్టం జరగలేదు. కారు నడుపుతున్న మేడవరపు సురేశ్‌కు స్వల్పంగా గాయాలయ్యాయి. సిబ్బంది సుబ్బారావు ఫిర్యాదు మేరకు సురేశ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అశ్వారావుపేట పోలీసులు వివరించారు.

సమస్యలు పరిష్కరించాలి

ఎంపీడీవోకు సీపీఐ నాయకుల వినతి

దమ్మపేట: గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నేత యార్లగడ్డ భాస్కరావు మాట్లాడుతూ మరుగుదొడ్ల బిల్లులను చెల్లించాలని, అంతర్గత రోడ్లకు మరమ్మతులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. వైద్య బృందాలను అన్ని గ్రామాల్లో అందుబాటులో ఉంచాలన్నారు. కార్యక్రమంలో వీరబాబు, జాన్‌బీ, జాను, ప్రసాద్, సత్యనారాయణ, వెంకమ్మ పాల్గొన్నారు.

'సిబ్బంది గ్రామాల్లో పర్యవేక్షించాలి'

అశ్వారావుపేట రూరల్: గిరిజన గ్రామాల్లో మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు ప్రభలకుండా సిబ్బంది నిత్యం గ్రామాల్లో పర్యవేక్షిస్తూ ఉండాలని సబ్‌యూనిట్ అధికారి వెంకటేశ్వరరావు సూచించారు. అశ్వారావుపేటలో సోమవారం వినాయకపురం ప్రభుత్వ వైద్యశాల సిబ్బందితో మలేరియాపై సమావేశాన్ని నిర్వహించారు. నెలవారీ నివేధికలతో పాటు పలు అంశాలపై చర్చించారు. సమావేశంలో పీహెచ్‌ఎన్ నళిని, సీహెచ్‌వో రేణుక, హెచ్‌ఈవో రాజు, హెచ్‌వీ రాణి, హెచ్‌ఎస్ శ్రీను పాల్గొన్నారు.

గుట్కాల పట్టివేత

అన్నపురెడ్డిపల్లి: మండలంలోని యర్రగుంట గ్రామంలోని పలు కిరాణాషాపులపై సోమవారం రాత్రి ఎస్ఐ కె.నరేష్ అధ్వర్యంలో పోలీసులు దాడి చేశారు. షాపులలో అక్రమంగా నిల్వ ఉంచిన రూ.20వేల విలువైన గుట్కాలను స్వాదీనం చేసుకున్నారు. పలు షాపుల యాజమానులపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు.

సీపీఎం నాయకుల వర్ధంతి

దమ్మపేట: మండలంలో పలువురు సీపీఎం దివంగత నాయకుల వర్ధంతి సభలు సోమవారం జరిగాయి. మొద్దులగూడెంలో మురహరి మస్తాన్ రావు, ముష్టిబండలో కొలికపోగు పిచ్చియ్య, తంగెళ్లమూడి సత్యాలు వర్ధంతి సభలు జరిగాయి. ఈ సభలకు మోరంపూడి శ్రీనివాసరావు, రావి విశ్వనాథం అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ మండల కార్యదర్శి దొడ్డా లక్ష్మినారాయణ, పిల్లి నాయుడు, జగపతి, చిట్టీరావు పాల్గొన్నారు.

'పోడుపై ఆదివాసీలకు హక్కు కల్పించాలి'

ములకలపల్లి: పోడు సాగు చేసుకుంటున్న ఆదివాసీలకు భూ హక్కు కల్పించాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు కాటబోయిన నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో కుంజా రామ్మూర్తి అధ్యక్షతన సంఘ మండల సమావేశం జరిగింది. ప్రతీ గిరిజన కుటుంబానికి అర్హతను బట్టి ట్రైకార్ సంస్థ ద్వారా బ్యాంకు రుణాలు మంజూరు చేసి స్వయం ఉపాధి కల్పించాలన్నారు. సమావేశంలో సంఘ జిల్లా నాయకులు తానం రవీందర్, గౌరి నాగేశ్వరారవు, పొడియం వెంకటేశ్వర్లు, ఒగ్గెల భద్రయ్య, దుబ్బా వెంకటేశ్వర్లు, కృష్ణ పాల్గొన్నారు.

'మధ్యాహ్న' పథకం అమలుచేయాలి

ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

ములకలపల్లి: ప్రభుత్వ కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు వెంటనే మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట విద్యార్థులు ధర్నా నిర్వహించి తహసీల్దార్ రాజేంద్రకుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ముందుగా స్థానిక కళాశాల నుంచి ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ జిల్లా కార్యదర్శి ఉప్పుశెట్టి రాహుల్ మాట్లాడుతూ విద్యాసంవత్సరం ప్రారంభమై మూడు నెలల గడుస్తున్నా సమస్యలు పరిష్కరించడంలో టీఆర్‌ఎస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు చంటి, గజ్జల సందీప్, రాకేష్, బీబినేని భద్రం పాల్గొన్నారు.

గ్రామాలు పచ్చదనంతో కళకళలాడాలి: ఎంపీపీ

అశ్వారావుపేట రూరల్: హరితహారం ద్వారా పల్లెలన్నీ పచ్చదనంతో కళకళలాడాలని ఎంపీపీ బరగడ కృష్ణారావు అన్నారు. మండలంలోని అనంతారం పంచాయతీలో సోమవారం హరితహారంలో భాగంగా 2,600 మొక్కలను గ్రామస్థులకు పంపిణీ చేపట్టారు. సర్పంచ్ కాంతమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ కృష్ణారావు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ మొక్కలు పెంచాలని కోరారు. అనంతరం పంచాయతీకి వచ్చిన రెండు స్వచ్ఛభారత్ రిక్షాలను ప్రజా ప్రతినిధులు ప్రారంభించారు. కార్యక్రమంలో కార్యదర్శి గోపి, ఉపసర్పంచ్ నాగేంద్రరావుతో పాటు పలువురు పాల్గొన్నారు.

గాలివాన బీభత్సంతో రేకుల ఇల్లు ధ్వంసం

అన్నపురెడ్డిపల్లి: అన్నపురెడ్డిపల్లి పంచాయతీ శివారు వెంకటాపురంలో సోమవారం గాలివాన భీభత్సంతో గ్రామంలోని మాడే.విజయలక్ష్మికి చెందిన రెకుల ఇల్లు ధ్వంసమైంది. మొగరాలతో పాటు ఇంటిపై రెకులు నేలమట్టమయ్యాయి. రూ.60వేల ఆస్థి నష్టం సంభవించినట్లు, ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు వాపోయారు. గాలివాన వచ్చిన సమయంలో ఇంట్లో కుటుంబ సభ్యులంతా కులిపనికి పోవడంతో ప్రమాదం తప్పింది.

టీఆర్ఎస్వీ సభ్యత్వ పుస్తకాల అందజేత

చంద్రుగొండ: చంద్రుగొండ మండల టీఆర్ఎస్ విద్యార్థి విభాగం నమోదు చేసిన సభ్యత్వ పుస్తకాలను పార్టీ బాధ్యులకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో టీఆర్ఎస్ జిల్లా నాయకుడు కోడగండ్ల. వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు బోజ్జానాయక్, నాయకులు ఆదయ్య, లచ్చు, శ్రీనివాస్, విద్యార్థి విభాగం నాయకులు హరీష్, రఘుపతి, హరిక్రిష్ణ, శివ, రవి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తుకు గడువు పెంపు

దమ్మపేట: ఎస్సీ కార్పరేషన్ ద్వారా ఇచ్చే రాయతీ రుణాలకు ఆగష్టు 15వ తేదీ వరకు గడువు పెంచినట్లు ఎంపీడీఓ నాగేశ్వరరావు తెలిపారు. ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడారు. గతంలో రుణాలు పొందలేని వారు తిరిగి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

At present member nations of NATO?

Current Affairs & GK



A. Ravi Prakash Reddy
Senior Faculty

1. **ICC Women's Cricket World Cup 2017 won by…**
   1) England 2) India
   3) South Africa 4) Australia
2. **105th Indian Science Congress 2018 to be held in**
   1) Osmania University, Hyderabad
   2) S.V.University, Tirupati
   3) University of Mysore, Mysore
   4) University of Mumbai, Mumbai
3. **Find the wrong pair?**
   1) National Voters Day : January 25
   2) National Science Day : February 28
   3) National Mathematics Day : March 22
   4) National Civil Services Day : April 21
4. **Name the largest economy in the European Union (EU)?**
   1) United Kingdom 2) France
   3) Germany 4) None of these
5. **Which union ministry has launched an online complaint system "sexual harassment e-box" at workplace?**
   1) Ministry of Home Affairs
   2) Ministry of Law and Justice
   3) Ministry of Women and Child Development
   4) Ministry of Human Resource Development
6. **The United Nations declared 2017 as…..**
   1) International Year of Family Farming
   2) International Year of Soils
   3) International Year of Pulses
   4) International Year of Sustainable Tourism for Development
7. **Nobel Prizes are awarded every year in …..**
   1) 5 categories 2) 6 categories
   3) 7 categories 4) 8 categories
8. **Find the Indirect Tax?**
   1) Income Tax 2) Corporate Tax
   3) Gift Tax 4) Goods and Service Tax
9. **National Democratic Alliance (NDA) was founded in**
   1) 1998 2) 1999 3) 2000 4) None of these
10. **At present member nations of NATO?**
    1) 27 2) 28 3) 29 4) None of these
11. **Who is associated with Bachpan Bachao Andolan?**
    1) Medha Patkar 2) Anna Hazare
    3) Baba Amte 4) Kailash Satyarthi
12. **Income Tax Day observed every year in India on…..**
    1) June 29 2) July 24
    3) August 29 4) September 15
13. **Which country has recently declared total independence from IMF and World Bank (WB)?**
    1) North Korea 2) South Korea
    3) Bolivia 4) Myanmar
14. **Who is Takehiko Nakao?**
    1) The President of New Development Bank
    2) The President of Asian Development Bank
    3) The President of World Bank
    4) The President of Asian Infrastructure Investment Bank
15. **Who is the captain of Indian Cricket Team in ICC Women's World Cup 2017?**
    1) Harmanpreet Kaur 2) Poonam Raut
    3) Rajeshwari Gayakwad
    4) Mithali Raj
16. **Mossack Fonseca & Co., a law firm and corporate service provider, belongs to**
    1) Mauritius 2) Trinidad and Tobago
    3) Jamaica 4) Panama
17. **Ram Nath Kovind, the 14th President of India, assumed office on…..**
    1) 24 July 2017 2) 25 July 2017
    3) 26 July 2017 4) 27 July 2017
18. **Who was conferred with the Japan's imperial decoration 'Order of the Rising Sun' award for his contribution to fostering Japan-India ties?**
    1) Veerappa Moily 2) Shashi Tharoor
    3) Ashwani Kumar 4) None of these
19. **Rahul Chaudhari is associated with which sport?**
    1) Billiards 2) Hockey
    3) Shooting 4) Kabaddi
20. **Who among the following person is NOT associated with BRICS countries?**
    1) Mauricio Macri 2) Vladimir Putin
    3) Jacob Zuma 4) Xi Jinping
21. **Which of the following is correct regarding Grand Slim (Tennis) 2017?**
    1) Roger Federer (Switzerland) is the winner of Men's Singles in Australia Open 2017, by defeating Rafael Nadal (Spain).
    2) Rafael Nadal (Spain) is the winner of Men's Singles in French Open 2017, by

FOR ALL COMPETITIVE EXAMS

defeating Stan Wawrinka (Switzerland).
    3) Roger Federer (Switzerland) is the winner of Men's Singles in Wimbledon Open 2017, by defeating Marin Cilic (Croatia).
    4) All of the above
22. **Who is the ambassador for Central Government's flagship Skill India campaign, with the National Skill Development Corporation?**



    1) Amitabh Bachchan
    2) Shah Rukh Khan
    3) Priyanka Chopra 4) None of these
23. **Match the following?**

Company	Chairman
A. Amazon.com	(i) Mary Barra
B. General Motors	(ii) Jeff Bezos
C. IBM	(iii) Larry Ellison
D. Orcale Corporation	(iv) Mark Zuckerberg
E. Facebook	(v) Ginni Rometty

	A	B	C	D	E
1)	(v)	(iv)	(iii)	(ii)	(i)
2)	(i)	(ii)	(iii)	(iv)	(v)
3)	(i)	(iii)	(v)	(ii)	(iv)
4)	(ii)	(i)	(v)	(iii)	(iv)

24. **Shikha Sharma is the MD & CEO of……**
    1) Kotak Mahindra 2) AXIS Bank
    3) HDFC Bank 4) ICICI Bank
25. **The Fiscal Responsibility and Budget Management (FRBM) Committee headed by...**
    1) Arvind Subramanian
    2) Arvind Panagariya
    3) Ajit Kumar Doval
    4) Nand Kishore Singh (N. K. Singh)
26. **The 18th Anniversary of 'Kargil Vijay Diwas' was observed recently on…..**
    1) 24 July 2) 25 July 3) 26 July 4) 27 July
27. **The Insurance Regulatory and Development Authority of India (IRDAI) is head quartered at..**
    1) New Delhi 2) Mumbai
    3) Chennai 4) Hyderabad
28. **Mayawati is resigned from Rajya Sabha recently. She is the national President of …..**
    1) Bahujan Samaj Party (BSP)
    2) Samajwadi Party (SP)
    3) Nationalist Congress Party (NCP)
    4) All India Trinamool Congress (AITC)
29. **The World Economic Outlook (WEO) is a survey conducted and published by…..**
    1) World Trade Organisation (WTO)
    2) World Economic Forum (WEF)
    3) International Monetary Fund (IMF)
    4) Organisation for Economic Co-operation and Development (OECD)
30. **Which of the following is a nodal statutory agency responsible for protecting and promoting public health in India through the regulation and supervision of food safety?**
    1) FICCI 2) FIPO
    3) FSSAI 4) None of these
31. **Which of these are payment banks in India?**
    1) Airtel Payments Bank
    2) Paytm Payments Bank
    3) India Post Payments Bank
    4) All of the above
32. **Global Conference on Cyber Space (GCCS) 2017, the world's largest conference on cyber space and related issues, will be held in November 2017 in..**
    1) New Delhi 2) Mumbai
    3) Bengaluru 4) Hyderabad
33. **What is the 'Malabar Exercise 2017'?**
    1) It is the naval exercise amongst USA, UK and India.
    2) It is the naval exercise amongst Russia, Japan and India.
    3) It is the naval exercise amongst USA, Japan and South Korea.
    4) It is the naval exercise amongst USA, India and Japan.
34. **Which country faced highest number of terrorist attacks in 2016? (According to the Country Report on Terrorism released by the US State Department)**
    1) Iraq 2) Afghanistan 3) India 4) Pakistan
35. **Tedros Adhanom Ghebreyesus (Ethiopia) is the Director General of………**
    1) WTO 2) WHO 3) ILO 4) WEF
36. **Find the correct statement?**
    1) The Cabinet Committee on Economic Affairs (CCEA) has approved sale of government's 51.11% stake along with management control in HPCL to ONGC.
    2) The Union Ministry of Rural Development launched Aarambh mobile app for performance based maintenance contracting and community contracting for maintenance of rural roads.
    3) The Union Ministry of Earth Science has launched Sagar Vani, an integrated information dissemination system that will serve the coastal community, especially the fishermen community with the advisories and alerts towards their livelihood as well as their safety at Sea.
    4) All of the above
37. **Name the trophies/Cups which are associated with Tennis?**
    1) Davis Cup 2) Hopman Cup
    3) Fed Cup 4) All of the above
38. **The current Central Vigilance Commissioner of India?**
    1) K.K.Venugopal 2) K.V.Chowdary
    3) Achal Kumar Jyoti 4) R.K.Mathur

Answers

		11) 4	18) 3	25) 4	32) 1
		12) 2	19)4	26) 3	33) 4
1) 1	6) 4	13) 3	20) 1	27) 4	34) 1
2) 1	7) 2	14) 2	21) 4	28) 1	35) 2
3) 3	8) 4	15) 4	22) 3	29) 3	36) 4
4) 3	9) 1	16) 4	23) 4	30) 3	37) 4
5) 3	10) 3	17) 2	24) 2	31) 4	38) 2

JOBS ఉద్యోగాలు

పవర్ గ్రిడ్

న్యూఢిల్లీలోని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్-నార్త్ ఈస్టరన్ రీజియన్ పవర్ సిస్టం ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్ట్‌కోసం కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 382
పోస్టులు - ఖాళీలు: ఫీల్డ్ ఇంజనీర్(ఎలక్ట్రికల్ 80, సివిల్ 42), ఫీల్డ్ సూపర్‌వైజర్(ఎలక్ట్రికల్ 192, సివిల్ 63), ఫీల్డ్ ఆఫీసర్(ఎన్విరాన్‌మెంట్ & సోషల్ మేనేజ్‌మెంట్)5
కాంట్రాక్ట్ వ్యవధి: రెండేళ్లు
అర్హత: 55 శాతం మార్కులతో ఇంజనీర్ పోస్టులకు (బిఇ/ బిటెక్)(సివిల్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్స్)/ బిఎస్సీ ఉత్తీర్ణులై ఉండాలి. సూపర్‌వైజర్ పోస్టులకు సంబంధిత విభాగంలో 55 శాతం మార్కులతో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 29 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఇంజనీర్ పోస్టులకు అభ్యర్థులను రిటెన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేస్తారు. సూపర్‌వైజర్ పోస్టులకు టెక్నికల్ నాలెడ్జ్ టెస్ట్, ఆప్టిట్యూడ్ టెస్ట్, డాక్యుమెంట్స్ వెరిఫికేషన్ ద్వారా ఎంపిక ఉంటుంది.
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 3 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 16
వెబ్‌సైట్: www.powergridindia.com

హెచ్‌సిఎల్

హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్(హెచ్‌సిఎల్)- ట్రేడ్ అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్‌కు దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 42
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 20, ఎలక్ట్రీషియన్ 16, వెల్డర్ 3, మెషినిస్ట్ 1, టర్నర్ 2
అర్హత: పదోతరగతి ఉత్తీర్ణతతోపాటు 60 శాతం మార్కులతో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి.
వయసు: ఆగస్టు 10 నాటికి 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: రెండేళ్ల ఐటిఐ అభ్యర్థులకు నెలకు రూ.5148 కాగా ఏడాది ఐటిఐ కోర్సు చేసిన అభ్యర్థులకు రూ.4576
ఎంపిక: రాత పరీక్ష ద్వారా
రాత పరీక్ష: సెప్టెంబరు 10న
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: ఆగస్టు 19
చిరునామా: Ch Mgr.(HR)R&E, Indian Copper Complex, PO- Moubhandar - 832103, East Singhbhum, Jharkhand
వెబ్‌సైట్: www.hindustancopper.com

బిఇసిఐఎల్

బ్రాడ్‌కాస్ట్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్(బిఇసిఐఎల్)- **ఆఫీస్ అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 25
అర్హత: గుర్తింపు పొందిన సంస్థ నుంచి డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. అడ్మినిస్ట్రేషన్ రంగంలో మూడేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 21 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి
వేతనం: నెలకు రూ.21,000
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటరాక్షన్/ డిస్కషన్ ద్వారా
పరీక్షల వివరాలు: జనరల్ అవేర్‌నెస్, ఇంగ్లీష్ గ్రామర్, ఇంగ్లీష్ రైటింగ్ అంశాలకు సంబంధించి రాత పరీక్ష ఉంటుంది. స్కిల్ టెస్ట్‌లో వర్డ్, ఎక్సెల్& పవర్ పాయింట్ అంశాలమీద కంప్యూటర్ నాలెడ్జ్ టెస్ట్, టైపింగ్ టెస్ట్ ఉంటాయి.
దరఖాస్తు ఫీజు: 300
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 18
చిరునామా: Assistant General Manager (HR), Corporate Office , BECIL Bhawan, c - 56/ A-17, Sector - 62, Noida 201307
వెబ్‌సైట్: www.becil.com

స్కేటింగ్ ఏ సూత్రంపై ఆధారపడుతుంది?

ఉష్ణం

1. ఆర్‌సిసి రూఫ్‌లో స్టీలు కడ్డీలను వాడడానికి కారణం?
ఎ) కాంక్రీటులోకి స్టీలు వ్యాపనం
బి) స్టీలు, కాంక్రీటు వ్యాకోచ గుణకాలు సమానం
సి) స్టీలు వ్యాకోచ గుణకం, కాంక్రీటు వ్యాకోచ గుణకం కంటే చాలా తక్కువ
డి) స్టీలు, కాంక్రీటు మధ్య ససంజన బలం, అసంజన బలం ఏర్పడేందుకు

2. పరమ శూన్య ఉష్ణోగ్రతలను కొలిచేందుకు ఉపయోగించే ఉష్ణమాపకం?
ఎ) వికిరణ ఉష్ణమాపకం
బి) పైరో హీలియో ఉష్ణమాపకం
సి) అయస్కాంత ఉష్ణమాపకం
డి) సీబెక్ ఉష్ణమాపకం

3. ఒక లోహపు పలకలో వృత్తాకార రంధ్రం ఉన్న పలకను వేడిచేస్తే రంధ్రం వ్యాసం?
ఎ) పెరుగుతుంది బి) మారదు
సి) తగ్గుతుంది డి) పైవేవీకావు

4. కిందివాటిలో ఉష్ణోగ్రత మారినపుడు స్థితిస్థాపకత స్థిరత్వం కల్గిన పదార్థం?
ఎ) ద్విలోహ పలక బి) ఎలిన్ వాక్
సి) ఇన్‌వార్ స్టీల్ డి) ఆల్‌నికో

5. ఘనపరిమాణ వ్యాకోచ గుణకం?
ఎ) దైర్ఘ్య వ్యాకోచ గుణకం కంటే తక్కువ
బి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి రెట్టింపు
సి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి సమానం
డి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి మూడు రెట్లు

6. కింది వానిలో సరైన దానిని గుర్తించండి
ఎ) $1^0C < 1^0F$ బి) $1^0C > 1^0F$
సి) $1\ ^0C \leq 1\ ^0F$ డి) $1^0C \geq 1\ ^0F$

7. ఒక కెలోరి/ గ్రా. సెంటిగ్రేడ్ = -------- జౌల్/ కిగ్రా. కెల్విన్
ఎ) 10^3 బి) 4.186 సి) 4.2×10^3 డి) 4.186×10^2

8. ఒక స్టీలు కడ్డీ ఉష్ణోగ్రత 330K. దాని ఉష్ణోగ్రత సెంటిగ్రేడ్స్‌లో
ఎ) 55 బి) 57 సి) 59 డి) 63

9. బాహ్య పీడనం పెరిగితే
ఎ) నీరు మరిగే ఉష్ణోగ్రత పెరుగుతుంది
బి) మంచు ద్రవీభవన ఉష్ణోగ్రత పెరుగుతుంది
సి) రెండూ పెరుగుతాయి డి) రెండూ తగ్గుతాయి

10. విశిష్టోష్ణం--------- పై ఆధారపడుతుంది
ఎ) పదార్థ ఉనికి బి) పదార్థ తొలి ఉష్ణోగ్రత
సి) పదార్థ తుది ఉష్ణోగ్రత డి) పదార్థ ద్రవ్యరాశి

11. a, b, g మధ్య సంబంధం?
ఎ) 2:3:1 బి) 1:2:3 సి) 2:1:3 డి) 3:2:1

12. పైరో హీలియో మీటర్‌ను దేనిని కొలవడానికి ఉపయోగిస్తారు?
ఎ) అల్ప ఉష్ణోగ్రత బి) అధిక ఉష్ణోగ్రత
సి) సౌర స్థిరాంకం డి) శోషణ సామర్థ్యం

13. సూర్యుని ఉపరితల ఉష్ణోగ్రతను ఏ సూత్రం నుంచి అంచనా వేయవచ్చు?
ఎ) న్యూటన్ శీతలీకరణ సూత్రం
బి) కిర్చాఫ్ సూత్రం సి) జౌల్ సూత్రం
డి) స్టీఫెన్ సూత్రం

14. అధమ ఉష్ణ శోషకాలు?
ఎ) అధమ ఉద్గారిణులు
బి) ఉత్తమ ఉద్గారిణులు
సి) ఎక్కువ పాలిష్‌తో ఉంటాయి
డి) ఉద్గారాలు కావు

15. వికిరణ శక్తిని కొలవడానికి ఉపయోగపడని పరికరం
ఎ) పైరోమీటర్ బి) బారోమీటర్
సి) కెలోరిమీటర్ డి) రేడియో మైకోర మీటర్

16. సూర్యుని నుంచి వచ్చే ఉష్ణం భూమికి ఎలా చేరుతుంది?
ఎ) వహనం బి) సంవహనం
సి) కణ పుంజం డి) వికిరణం



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

గ్రూప్స్ ప్రత్యేకం - జనరల్ స్టడీస్ - ఫిజిక్స్

17. ఏ ఉష్ణోగ్రత వద్ద వస్తువు వికిరణాన్ని ఉద్గారించదు?
ఎ) 0^0C బి) -273^0C సి) 100^0C డి) 273^0C

18. మానవ శరీర ఉష్ణోగ్రత?
ఎ) $37^\circ C$ బి) $98.4^\circ F$ సి) $36.9^\circ C$ డి) ఎ, బి

19. ప్రెషర్ కుక్కర్‌లో ఎంత వరకు ఉష్ణోగ్రత పెరుగుతుంది?
ఎ) $110^\circ C$ బి) $120^\circ C$ సి) $130^\circ C$ డి) $150^\circ C$

20. $10^\circ C$ గల A అనే వస్తువుకు 10K వద్ద B వస్తువుతో ఉష్ణీయ స్పర్శలో ఉంచితే ఉష్ణం ప్రవహించే దిశ?
ఎ) B నుంచి A బి) B నుంచి B
సి) A నుంచి B డి) A నుంచి A

21. సురక్షిత అగ్గిపుల్ల తల భాగంలో ----- ఉంటుంది?
ఎ) ఆంటిమొని ట్రై సల్ఫైడ్
బి) ఆంటిమొని డై సల్ఫైడ్
సి) ఆంటిమొని ట్రై సల్ఫేట్
డి) ఆంటిమొని డై సల్ఫేట్

22. సురక్షిత అగ్గి పెట్టె పక్క తలంలో ------ ఉంటుంది?
ఎ) తెల్ల ఫాస్ఫరస్ బి) ఎర్ర ఫాస్ఫరస్
సి) పిండి డి) బంకమన్ను

13. వేసవి రోజుల్లో ఉక్కపోతకు కారణం?
ఎ) అధిక బాష్పీభవనం బి) అధిక ఉష్ణోగ్రత
సి) కరెంట్ కోత డి) సాంద్రీకరణం

24. ఊర్ధ్వ స్థిర స్థానాన్ని గుర్తించేందుకు వాడే సాధనం?
ఎ) ఆల్టిమీటర్ బి) హైగ్రో మీటర్
సి) హైడ్రో మీటర్ డి) హిప్సా మీటర్

25. ఒక పదార్థ విశిష్టోష్ణం, దాని కెలోరిఫిక్ విలువలు సాధారణంగా
ఎ) సమానం బి) అసమానం
సి) పోల్చలేం డి) పైవేవీకావు

26. తాపన నియంత్రకాల్లో ఉపయోగించేది?
ఎ) స్విచ్ బి) డయోడ్
సి) ద్విలోహ పట్టీ డి) ట్రయోడ్

27. నీటి విశిష్టోష్ణం --------- cal/gr°C
ఎ) 1 బి) 0.94 సి) 0.03 డి) 0.52

28. స్కేటింగ్ ఏ సూత్రంపై ఆధారపడుతుంది?
ఎ) పీడనం ఎక్కువైతే ద్రవీభవన స్థానం తగ్గుతుంది
బి) పీడనం ఎక్కువైతే నీరు మరిగే స్థానం పెరుగుతుంది
సి) పీడనం తక్కువైతే మంచు ద్రవీభవన స్థానం తగ్గుతుంది
డి) పీడనం తక్కువైతే నీరు మరిగే స్థానం తగ్గుతుంది

29. అధిక దైర్ఘ్య వ్యాకోచ గుణకం గల పదార్థం?
ఎ) అల్యూమినియం బి) రాగి సి) మంచు డి) సీసం

30. ఉష్ణగతిక శాస్త్ర మొదటి నియమం?
ఎ) du = dq +dw బి) dw= dq + dv
సి) dq = du + pdv డి) dw = dq + pdv

31. అత్యధిక విశిష్టోష్ణం గల పదార్థం?
ఎ) పాదరసం బి) నీరు సి) ఇనుము డి) వజ్రం

32. ఏ ఉష్ణోగ్రత వద్ద సెంటీగ్రేడ్, ఫారన్‌హీట్ కొలతలు సమానంగా ఉంటాయి?
ఎ) $0^\circ C$ బి) $32^\circ C$ సి) $-40^\circ C$ డి) $40^\circ F$

33. ఏ ఉష్ణోగ్రత వద్ద వాయు ఘనపరిమాణం సున్న అవుతుంది?
ఎ) $0^\circ C$ బి) $273^\circ C$ సి) $-273^\circ C$ డి) $546^\circ C$

34. ఎస్‌టిపి వద్ద 1 మోల్ వాయువు ఘనపరిమాణం విలువ లీటర్లలో
ఎ) 11.2 బి) 22.4 సి) 5.2 డి) 18.6

35. pv = nRT సమీకరణంలో n అనేది?
ఎ) అవగాడ్రో సంఖ్య బి) మోల్స్ సంఖ్య
సి) వాయు పరమాణువుల సంఖ్య
డి) వాయు భారం

36. టార్ అనేది దేని ప్రమాణం?
ఎ) పీడనం బి) ఘనపరిమాణం
సి) సాంద్రత డి) ఉష్ణోగ్రత

37. వాయు ఘనపరిమాణం, పీడనానికి మధ్య సంబంధాన్ని తెలిపేది?
ఎ) చార్లెస్ నియమం బి) గెలూసాక్ నియమం
సి) బాయిల్ నియమం డి) డాల్టన్ నియమం

38. ఒకే వ్యాపన వేగం గల వాయువుల జంటను గుర్తించండి?
ఎ) CO, NO బి) N_2O, CO_2
సి) N_2O, CO డి) CO_3, CO_2

39. కింది వాటిలో శీతలీకరణ పదార్థం?
ఎ) క్లోరిన్ ద్రవం బి) అమ్మోనియా ద్రవం
సి) సంపీడ్యత ఆక్సిజన్ డి) సంపీడ్యత హీలియం

40. స్థిరోష్ణక ప్రక్రియలో వాయువు వ్యాకోచం చెందితే అది
ఎ) చల్లగా మారుతుంది బి) వేడెక్కుతుంది
సి) చల్లగా మారదు, వేడెక్కదు డి) పైవేవీ కాదు

41. వాయువుపై ---------పెంచి ద్రవీకరిస్తారు
ఎ) ద్రవ్యరాశి బి) ఘనపరిమాణం
సి) పీడనం డి) ఉష్ణోగ్రత

42. వాయువుల అణు సిద్ధాంతాన్ని మొదట ప్రతిపాదించింది?
ఎ) న్యూటన్ బి) బాయిల్ సి) బెర్నౌలి డి) క్లాసియస్

43. పీడనాన్ని పెంచి వాయు ఘనపరిమాణాన్ని తగ్గించే విధానాన్ని ఏమంటారు?
ఎ) సంపీడ్యత బి) వ్యాపనం
సి) విసరణం డి) అధిశోషణం

44. గ్రాహం విసరణ నియమాన్ని ఉపయోగించి బొగ్గు గనుల్లోని ఏ వాయువును గుర్తించవచ్చు?
ఎ) ఆక్సిజన్ బి) మార్ష్ సి) హైడ్రోజన్ డి) క్లోరిన్

45. O_2, N_2, H_2, CO_2 వంటి వాయువుల పీడనాన్ని దేని ద్వారా నిర్ణయిస్తారు?
ఎ) బారోమీటర్ బి) మానోమీటర్
సి) స్టెరోమీటర్ డి) హైడ్రోమీటర్

46. కింది వానిలో మంచి ఉష్ణ వాహకం?
ఎ) గాజు బి) చెక్క సి) రాగి డి) కాగితం

47. రసాయన శక్తిని ఉష్ణ శక్తిగా మార్చేది?
ఎ) విద్యుత్ హీటర్ బి) టార్చిలైట్
సి) గ్యాస్ స్టవ్ డి) ఎలక్ట్రిక్ బల్బ్

48. గాలిని ద్రవీకరించిన శాస్త్రవేత్త?
ఎ) ఫారడే బి) లిండే
సి) దేవార్ డి) కామర్ లింగ్ ఓన్స్


49. హైడ్రోజన్‌ను ద్రవీకరించిన మొదటి శాస్త్రవేత్త?
ఎ) ఫారడే బి) లిడే సి) దేవార్ డి) కపిట్జా

50. సీబెక్ ప్రభావానికి విపర్యం?
ఎ) ఓమ్ నియమం బి) కిర్చాఫ్ నియమం
సి) జౌల్ నియమం డి) కూలోంబ్ నియమం

సమాధానాలు

1) బి	9) ఎ	17) బి	25) సి	34) బి	43) ఎ
2) సి	10) ఎ	18) డి	26) సి	35) బి	44) బి
3) ఎ	11) బి	19) బి	27) ఎ	36) ఎ	45) బి
4) బి	12) సి	20) సి	28) ఎ	37) సి	46) సి
5) డి	13) డి	21) ఎ	29) సి	38) బి	47) సి
6) బి	14) ఎ	22) బి	30) సి	39) బి	48) బి
7) సి	15) సి	23) ఎ	31) బి	40) ఎ	49) సి
8) బి	16) సి	24) డి	32) సి	41) సి	50) సి
			33) సి	42) సి	

అడ్మిషన్స్



బార్క్

బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్(బార్క్) - **డిప్లొమా** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఇది ఏడాది వ్యవధి గల పోస్ట్ ఎమ్మెస్సీ ప్రోగ్రామ్.
విభాగం: రేడియోలాజికల్ ఫిజిక్స్
సీట్లు: 30(నాన్ స్పాన్సర్డ్ 25 కాగా స్పాన్సర్డ్ 5)
అర్హత: 60 శాతం మార్కులతో పీజీ(ఫిజిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 26 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: నాన్ స్పాన్సర్డ్ అభ్యర్థులకు నెలకు రూ.9,300 ఇస్తారు
ఎంపిక: కామన్ ఎంట్రెన్స్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
కామన్ ఎంట్రెన్స్ టెస్ట్: సెప్టెంబరు 3
ఇంటర్వ్యూ: సెప్టెంబరు 4 నుంచి 6 వరకు
పరీక్ష కేంద్రం & ఇంటర్వ్యూ వేదిక: New Training School Complex, Anushakti nagar, BARC, Trombay, Mumbai- 400094
అడ్మిషన్ ఫీజు: రూ.3000 **దరఖాస్తు ఫీజు:** రూ.200
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 21
వెబ్‌సైట్: recruit.barc.gov.in

క్యాట్ 2017

దేశంలోని పలు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) & ఇతర మేనేజ్‌మెంట్ సంస్థల్లో ప్రవేశానికి ఉద్దేశించిన **కామన్ అడ్మిషన్ టెస్ట్** (క్యాట్) 2017కు ప్రకటన విడుదలయింది.
అర్హత: ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
క్యాట్ 2017 స్కోర్ వ్యాలిడిటి: 2018 డిసెంబరు 31 వరకు
అభ్యర్థుల ఎంపిక: షార్ట్ లిస్ట్, రిటెన్ ఎబిలిటీ టెస్ట్, గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
క్యాట్ 2017 జరుగు తేదీ: నవంబరు 26న
అడ్మిట్ కార్డ్ డౌన్‌లోడింగ్: అక్టోబరు 18 నుంచి
దరఖాస్తు ఫీజు: రూ.1800(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు రూ.900)
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం ప్రారంభం: ఆగస్టు 9 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 20
వెబ్‌సైట్: www.iimcat.ac.in

JOBS ఉద్యోగాలు

విశాఖ వైద్య విధాన పరిషత్

విశాఖపట్నంలోని ఏపీ వైద్య విధాన పరిషత్ - సంబంధిత ఆసుపత్రుల్లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 35
పోస్టులు - ఖాళీలు: గైనకాలజిస్ట్ 3, అనెస్థటిస్ట్ 5, పీడియాట్రీషియన్ 6, స్టాఫ్ నర్స్ 21
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణత + సంబంధిత విభాగంలో పీజీ పూర్తిచేసి ఉండాలి. నర్స్ పోస్టులకు ఇంటర్ + డిప్లొమా(జనరల్ నర్సింగ్/ మిడ్ వైఫరీ) పూర్తిచేసి ఉండాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 5
చిరునామా: District Coordinator of Hospital Services, Peda Waltair, Opp. Govt. ENT Hospital, Dt. Cold Chain Complex Building, Visakhapatnam.

ఎన్ఐఆర్‌డిపిఆర్

హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ & పంచాయితీ రాజ్ (ఎన్ఐఆర్‌డిపిఆర్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
జాయింట్ డైరెక్టర్
విభాగం: ట్రైనింగ్ & డెవలప్‌మెంట్
అసిస్టెంట్ డైరెక్టర్ **ఖాళీలు:** 2
విభాగం: మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం
ప్రాజెక్ట్ ఆఫీసర్ **ఖాళీలు:** 5
విభాగం: మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 12
వెబ్‌సైట్: www.nird.org.in, www.ddugky.info


భద్రాద్రి మాస్టర్ ప్లాన్‌కు గ్రీన్‌సిగ్నల్!


చిన్న జీయర్‌తో చర్చిస్తున్న ఆలయ అర్చకులు, అధికారులు

హైదరాబాద్‌లో చినజీయర్‌స్వామిని కలిసిన మంత్రి తుమ్మల, ఆర్కిటెక్ట్ ఆనంద్‌సాయి

వారంలోగా సీఎం ఆమోదానికి రామాలయ నమూనా

భద్రాచలం: భద్రాద్రి వాసులతో పాటు రామభక్తులు ఎప్పుడెప్పుడా అని ఆత్రంగా ఎదురుచూస్తున్న భద్రాద్రి మాస్టర్ ప్లాన్‌కు చినజీయర్‌స్వామి నుంచి ఆమోదం లభించింది. సోమవారం రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మంత్రితుమ్మల నాగేశ్వరరావు, ఆర్కిటెక్ట్ ఆనంద్‌సాయి, భద్రాద్రి దేవస్థానం ఈవో కె. ప్రభాకర శ్రీనివాస్, అదర్వ వేద పండితులు గుదిమెళ్ల మురళీకృష్ణమాచార్యులు చినజీయర్‌స్వామిని హైదరాబాద్‌లో కలిశారు. ఈసందర్భంగా భద్రాద్రి మాస్టర్ ప్లాన్‌కు సంబంధించిన నమూనాను ఆర్కిటెక్ట్ ఆనంద్‌సాయి చినజీయర్‌స్వామికి వివరించారు. ఇదే సమయంలో దేవస్థానం అదర్వ వేద పండితులు మురళీకృష్ణమాచార్యులు ఇందుకు సంబంధించి పలు కీలక అంశా


మాస్టర్ ప్లాన్ నమూనా

లను చినజీయర్‌స్వామికి తెలిపారు. దీంతో చినజీయర్‌స్వామి భద్రాద్రి మాస్టర్ ప్లాన్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

రాబోయే వారంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావుకు ఈ మాస్టర్ ప్లాన్‌ను రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ఆర్కిటెక్ట్ ఆనంద్ సాయి అందజేయ నున్నారు. ఇదే సమయంలో ఈ మాస్టర్ ప్లాన్‌కు సంబంధించిన కీలక అంశాలను సీఎంకు వివరించనున్నారు.

భద్రాద్రి దేవస్థానం మాస్టర్ ప్లాన్‌లో మొదటి ప్రాకారంలోస్వామి వారి కైంకర్యాలకు కేటాయించారు. ప్రధాన ఆలయం, లక్ష్మీతాయారు ఆలయం, భద్రుని కోవెల, చుట్టు ఆలయాలు, చిన్న యాగశాల, కనక సీతమ్మవారి కోవెల ఉండనున్నట్లు సమాచారం. ఉత్తరం కంటే దక్షణం తక్కువగా ఉండటంతో ఉత్తరం ఎంత వెడల్పు ఉందో అంత వెడల్పుతో దక్షిణ భాగాన్ని విస్తరింపజేయనున్నారు. దీంతో దక్షిణం వైపు 35 అడులు వెడల్పు మొదటి ప్రాకారం విస్తరించనుంది. ఈ క్రమంలో గత కొన్ని దశాబ్దాలుగా ఉన్న చిత్రకూట మండపంను సైతం తొలగించనున్నట్లు విశ్వసనీయ సమాచారం. రెండో ప్రాకారం 50 అడుగులు విస్తరించనుంది. ఇందులో నిత్య కల్యాణాలు, దర్బారు మండపం, భక్తులు వేచి ఉండేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నారు. ఇదిలా ఉండగా దక్షిణం వైపు ఇటీవల మాడ వీధుల అభివృద్ధిలో భాగంగా తొలగించిన ఇళ్ల స్థానంలో నూతనంగా నిర్మించిన ఇళ్లు సైతం ఈ అభివృద్ధి పనుల్లో భాగంగా తొలగించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

బాలకార్మిక వ్యవస్థ.. ఓ శాపం

నిర్మూలనకు తల్లిదండ్రులు సహకరించాలి

జిల్లా వ్యాప్తంగా 130 కేసుల నమోదు

30 మంది తల్లిదండ్రులకు కౌన్సెలింగ్

సీడబ్ల్యూసీ సభ్యురాలు రాజేశ్వరి


తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ చేస్తున్న సీడబ్ల్యూసీ సభ్యులు

చుంచుపల్లి (పోస్టాఫీస్ సెంటర్): బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన తల్లిదండ్రులు సహకరిస్తేనే సాధ్యమవుతుందని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సీడబ్ల్యుసీ) సభ్యురాలు రాజేశ్వరి అన్నారు. సోమవారం చుంచుపల్లి మండలం లోని జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ కార్యాలయంలో 'ఆపరేషన్ ముస్కాన్' కార్యక్రమంలో భాగంగా బాల కార్మికులుగా పనిచేస్తున్న చిన్నారుల తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలకార్మికులను ప్రోత్సహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చదువుకునే వయస్సులో వారిని బడికి పంపాల్సిందిగా తల్లిదండ్రులకు సూచించారు. బాల బాలికలను షాపుల్లో, వివిధ రకాలుగా వివిధ ప్రాంతాల్లో పని చేస్తున్న కూడా యజమానులపై, తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ ఆపరేషన్ ముస్కాన్‌లో జిల్లా వ్యాప్తంగా 130 కేసులు నమోదు చేయగా, కేవలం కొత్తగూడెంలో 30 మందిపై నమోదు చేశామన్నారు. జూలై 14నుంచి 31తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ ముస్కాన్‌లో సహకరించిన సిబ్బందికి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు గాంధీబాబు, రామ్మూర్తి, జిల్లా ఆపరేషన్ ముస్కాన్ ఇన్‌చార్జ్ ఎస్ఐ శ్రీకాంత్, ఐసీపీఎస్ అధికారి శివ కుమారి, పోలీసు సిబ్బంది కొత్తగూడెం త్రీ టౌన్ కానిస్టేబుల్ వెంకట్, సుజాతనగర్ కానిస్టేబుల్ నర్సింహారావు, కొత్తగూడెం హోంగార్డు ఝాన్సీ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పిల్లలను పనికి పంపడం నేరం



బాల, బాలికలను పనికి పంపడం నేరం. పని చేయించే తల్లిదండ్రులు, యజమానులు నేరస్థులే. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. కేసులు నమోదు చేసి, కౌన్సెలింగ్ ఇచ్చి అవగాహన కల్పిస్తున్నాం.

- ఝాన్సీ లక్ష్మీబాయి,
జిల్లా స్త్రీ, శిశు సంక్షేమాధికారి

చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తాం



బాల కార్మికుల చట్టం ప్రకారం బాల, బాలికలు పని చేస్తున్న షాపు యజమానులపై కేసులు నమోదు చేస్తున్నాం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 130మంది బాలకార్మికులను గుర్తించి కేసులు నమోదు చేశాం.డ్రైవ్ కొనసాగిస్తాం.

- శివ కుమారి,
జిల్లా ఐసీపీఎస్ అధికారి

మోదం...ఖేదం

ఉద్రిక్తంగా కేటీపీఎస్

అయోమయంలో కాంట్రాక్టు కార్మికులు

కొందరు వేడుకల్లో..

మరికొందరు నిర్వేదంలో..

కేటీపీఎస్(పాల్వంచ): ఏళ్లతరబడి ఉద్యోగాలకోసం ఎదురుచూసిన కొందరు కేటీపీఎస్ కాంట్రాక్టు కార్మికుల్లో తీవ్రమైన నిరాశ నిస్పృహలు చోటు చేసుకున్నాయి. విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను విద్యుత్ సంస్థల్లో విలీనం చేసుకుంటామని ఇచ్చిన హామీ మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని కేటీపీఎస్ కాంప్లెక్స్ నుంచి 2,619మంది విలీనంకోసం దరఖాస్తు చేసుకున్నారు. కేటీపీఎస్ ఓఅండ్ఎం(పాతప్లాంట్) నుంచి మొత్తం 1,122మందికి గాను 411మందికి, కేటీపీఎస్ 5,6దశల్లో(కొత్తప్లాంట్) 1,497మందికి గాను 1,203మందికి జాబితాలో స్థానం లభించింది. విలీనంలో పేర్లు వచ్చినవారు మిఠాయిలు పంచుకుంటూ వేడుకలు జరుపుకొంటుండగా పాతప్లాంట్ జాబితాలో పేర్లు రాని 711మంది, కొత్తప్లాంట్‌లో ఉద్యోగానికి నోచుకోని 294మంది ఆందోళన బాటపట్టారు. పాతప్లాంట్ కార్మికులు కర్మాగారం ఎదుట బైఠాయించి నిరసన తెలపారు. కొత్తప్లాంట్ కార్మికులు చీఫ్ ఇంజనీర్ కార్యాలయం ఎదుట బైఠాయించారు. కొందరు కాంట్రాక్టు కార్మికులు ఒంటిపై కిరోసిన్, పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం చేయగా.. కేటీపీఎస్ వోఅండ్ఎం ఎదురుగా ఉన్న ఫ్లైయాష్‌ను ట్యాంకర్లలోకి నింపే సుమారు 30మీటర్ల ఎత్తుఉండే సైలోల పైకి ఎక్కి దూకుతామని బెదిరించారు. డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ షుకూర్, ఎస్‌పీఎఫ్ డీఎస్పీ రంగరాజుభాస్కర్ భద్రత చర్యలు చేపట్టడంతో కొంత ఉద్రిక్తత తగ్గింది. కేటీపీఎస్ వోఅండ్ఎం చీఫ్ఇంజనీర్ సమ్మయ్య, 5,6వదశల చీఫ్ఇంజనీర్ మూర్తిలు జెన్కో సీఎండీ దేవులపల్లి ప్రభాకర్‌రావుతో ఫోన్‌లో మాట్లాడారు.


కేటీపీఎస్ ఎదుట కాంట్రాక్టు కార్మికుల ఆందోళన దృశ్యం

రామయ్యను దర్శించుకున్న కోల్ ఇండియా ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రసాద్


రామాలయంలో ప్రిన్సిపల్ సెక్రటరీ

భద్రాచలం: భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయాన్ని కోల్ ఇండియా ప్రిన్సిపల్ సెక్రటరీ డీఎన్ ప్రసాద్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. లక్ష్మీతాయారు ఆలయం, ఆంజనేయ స్వామి ఆలయాల్లో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట దేవస్థానం సిబ్బంది ఉన్నారు.

క్లిక్



భద్రాచలం గోదావరి వరద కరకట్టపై ఉన్న ప్రజారోగ్యశాఖ పైపులైను ఎయిర్ లాక్ పాయింట్ వద్ద 48 గంటలుగా నీరు ఇలా వృథాగా పోతోంది. అయినా ప్రజారోగ్యశాఖ అధికారులు స్పందించడం లేదు. నీటిని పొదుపు చేయాలంటూ ఓ వైపు ప్రభుత్వం, అధికారులు ప్రచారం చేస్తుండగా... మరో వైపు ప్రజారోగ్యశాఖ నిర్లక్ష్యానికి నిలువుటద్దం ఈ దృశ్యం.

- శ్రీపాద శ్రీధర్,
ఆంధ్రజ్యోతి, భద్రాచలం



ప్రణాళికకే ప్రధానం..

● దుక్కులు దున్నే విధానంలో మెళకువలు పాటించాలి
● వరి నారుమడుల యాజమాన్యంపై ఏఆర్ఎస్ శాస్త్రవేత్త శ్రీనివాసరావు

మధిర: ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభమైంది. వర్షాలు కురిసి జలాశయాల్లోకి నీరు రావడంతో రైతులు వరినార్లు పోసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో.. వరి నారుమడుల తయారీ, దమ్ము చేసే విధానాల్లో రైతులు పాటించాల్సిన మెళకువలను మధిర ఏఆర్ఎస్ శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు వివరించారు. సోమవారం 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడిన ఆయన రైతులు సూచనలు చేశారు.

నారుమడి తయారీ..

నాటు వేసేందుకు ఒకనెల ముందుగానే నారుమడి తయారుచేసుకోవాలి. నారు మడిని రెండుసార్లు దున్ని నీరు పెట్టి, రెండు మూడుసార్లు దమ్ము చేసుకొని నేలను చదునుచేసుకోవాలి. ఆ తర్వాత ఒక మీటరు వెడల్పుతో ఎత్తు మడులు లేదా దమ్ము నారుమడులు చేసుకోవాలి. పశువుల ఎరువు లేదా కంపోస్టు ఎరువును 5 సెంట్ల నారుమడికి 200 కేజీలు వేసుకోవచ్చు. విత్తనం నారుమడుల్లో వేయటానికి ముందు కార్బండిజం ఒక గ్రాము లేదా డైథేన్ 2.5గ్రాముల మందును ఒక కిలో విత్తనానికి పట్టించి విత్తనశుద్ధి చేసుకోవాలి. వరి విత్తనాన్ని 16నుంచి 24గంటలు నానబెట్టి, 24నుంచి 36గంటల వరకు మండెకట్టుకోవాలి. మొలకశాతాన్ని గమనించి మొలకొచ్చిన విత్తనాన్ని నారుమడుల్లో సమానంగా వెదజల్లాలి. 5సెంట్ల నారుమడికి రెండు కిలోల నత్రజని (4.4 కేజీల యూరియా), ఒక కిలో పాస్ఫరస్(6.25కేజీల ఎస్ఎస్‌పీ) ఒక కిలో పొటాష్(1.6కేజీ ఎంవోపీ) ఎరువులను దమ్ములో సగం నత్రజని, మొత్తం భాస్వరం, పొటాష్‌నిచ్చే ఎరువులను వేయాలి. మిగతా సగం నత్రజని ఎరువును 10నుంచి 15రోజుల వ్యవధిలో వేయాలి.

నారుమడుల్లో సస్యరక్షణ..

ఒక సెంటు నారుమడికి ఐదు కిలోల మొలకెత్తిన విత్తనాన్ని వేసుకోవాలి. నారుమడుల్లో పలుచటి పొరలాంటి నీరు ఉంచాలి. ఈ నీటిని ప్రతీ ఉదయం బయటకు పంపాలి. ఇలా చేయడం వల్ల మొలకశాతం పెరుగుతుంది. మొలకవేసిన మొదటివారం నారుమడుల్లో ఆరుతడులు పెట్టాలి. ఆ తర్వాత 2-3సెంటీమీటర్ల లోతు నీటిని ఉంచుకోవచ్చు. నారుమడుల్లో కలుపు నివారణకు ముందుగా బెంథియోకార్బ్(75మిల్లీ లీటర్లు) లేదా పెటిలాక్లోర్ 40మిల్లీ లీటర్లు లేదా బ్యూటాక్లోర్ 50మిల్లీ లీటర్లు లేదా ఫైరజోస్‌సల్ఫ్యూరాన్‌ఇథైల్ 5 గ్రాముల మందును పదిలీటర్ల నీటిలో కలిపి 5సెంట్ల నారుమడిలో వేసుకోవాలి. ఊద వంటి కలుపు నివారణకు 12నుంచి 15రోజుల తర్వాత సైహాలోఫాస్-పి-బుటైల్ 20మిల్లీలీటర్ల మందును పది లీటర్ల మందులో కలిపి పిచికారీ చేయాలి.

కాండంతొలుచు పురుగు నివారణ..

నార్లు తీయడానికి వారంరోజులు ముందుగా నారుమడుల్లో కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలను 160గ్రాములు వేసుకుంటే కాండంతొలుచు వంటి పురుగులను అరికట్టవచ్చు. నారుమడుల్లో ఇనుముధాతు వంటి లోపం, ఆకులు తెలుపు రంగులో రావడం గమనిస్తే.. ఫెర్రస్‌సల్ఫేట్ పదిగ్రాములు లీటరు నీటిలో, రాక్‌సాల్ట్ ఒక గ్రాము లీటరు నీటిలో పిచికారీ చేయాలి.

ప్రధానం పొలం దుక్కులు..

ప్రధాన పొలాన్ని 15నుంచి 20రోజుల ముందు నుంచి తయారుచేసుకోవాలి. ముందుగా పొలాన్ని 1లేదా 2సార్లు వేసవి దుక్కులు దున్నుకోవాలి. పొలంలో పచ్చిరొట్ట పైర్లను జీలుగ, జనుము వేసుకొని భూమిలో కలియదున్నాలి. 15రోజులు నాటు వేయటానికి ముందు పొలంలో నీరుపెట్టి దమ్ము చేసుకోవాలి. దమ్మును పవర్‌టిల్లర్‌తో కూడా 15సెంటీమీటర్ల లోతులో చేసుకోవచ్చు. పొలాన్ని 2-3రోజులు నాటు వేయటానికి ముందు చదును చేసుకొని పలుచని నీరు ఉంచాలి. ఇలా తయారైన పొలంలో 25రోజుల వయస్సున్న నారు 4-6ఆకుల దశను గమనించి నాటుకోవాలి.

పంటకాలాన్ని బట్టి నారు వయసు..

పంట కాలాన్ని బట్టి నారు నాటే వయస్సు ఉంటుంది. తక్కువ కాలపరిమితిగల నారు రకాలను 30 రోజుల్లో నాటాలి. మధ్య కాలపరిమితి గల రకాలు 40రోజులు, దీర్ఘకాలపరిమితి గల రకాలు 50రోజుల వయసు మించకూడదు. ఒకవేళ అధిక వయస్సుగల నారు వాడినప్పుడు ఎక్కువ కుదులు ఉండేవిధంగా చూసుకోవాలి. ప్రధాన పొలంలో కాలిబాటలు ప్రతి రెండుమీటర్లకు 20సెంటీమీటర్ల బాట చేస్తే పంట ఏపుగా పెరుగుతుంది. ప్రధాన పొలంలో నాటు వేసిన తర్వాత ఆరు తడులు ఇస్తుండాలి. ఆ తర్వాత ఐదుసెంటీమీటర్లు, పిలకల దశలో 2-3సెంటీమీటర్లు, పూత దశ నుంచి కోతకు పదిరోజుల ముందువరకు ఐదుసెంటీమీటర్ల నీరు ఉండేలా చూసుకోవాలి. మెళకువలు పాటిస్తే వరిసాగు అధిక దిగుబడులు వచ్చి లాభదాయకంగా ఉంటుందని శాస్త్రవేత్త శ్రీనివాసరావు తెలిపారు.

తండాలకు.. పంచాయతీ యోగం..?

● గుర్తింపునకు ప్రభుత్వ యోచన ● ఖమ్మం జిల్లాలో 65, భద్రాద్రి జిల్లాలో 137 కొత్త పంచాయతీలు..?

ఖమ్మం కలెక్టరేట్: తండాలకు పంచాయతీల యోగం పట్టనుందా..? అంటే.. అవుననే సంకేతాలే కనిపిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా కొత్త గ్రామపంచాయతీల ఏర్పాటుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్న నేపథ్యంలో.. ఇది సాకారం కానుందనే ప్రచారం సాగుతోంది. ఎన్నికలకు ముందు వాగ్దానం మేరకు టీఆర్ఎస్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. దీనిలో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తండాల గుర్తింపు ప్రక్రియను జిల్లా పంచాయతీ అధికారులు సిద్ధంచేసి, ప్రభుత్వానికి పంపించారు.

2011 జనాభాలెక్కల ప్రకారం..

జిల్లా పునర్విభజనకు ముందే 245 తండాలను పంచాయతీలుగా మార్చాలని జిల్లా అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. ఈ నేపథ్యంలో 2011 జనాభా లెక్కల ప్రకారం 500 జనాభా దాటిన తండాలను అధికారులు గుర్తించారు. ఆయా తండాలకు సంబంధించిన వివరాలను సేకరించారు. గ్రామ సరిహద్దులు అనుసంధానంగా చిన్న చిన్న తండాలతో నూతన గ్రామాల మ్యాపులను కూడా సిద్ధం చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో దీనిపై ఇటీవలె చర్చ జరగడంతో పాటు, రాష్ట్రవ్యాప్తంగా 2వేల పంచాయతీలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తున్న నేపథ్యంలో వీటికి మరింత ప్రాధాన్యత లభించనుంది.

తండాలకు ప్రాధాన్యం...

5వేల లోపు జనాభా కలిగిన మేజర్ గ్రామపంచాయతీలు ఉన్నాయి. వీటిని కూడా విడదీసి కొత్త పంచాయతీలను ఏర్పాటు చేసే అవకాశం ఉన్నట్లు తెలిసింది. గతంలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లా వ్యాప్తంగా ఉన్న తండాలు వాటి భౌగోళిక స్వరూపం ఆధారంగా తండాలను లెక్కకట్టారు. వీటిలో 500 నుంచి వెయ్యి జనాభా ఉన్న తండాలను వేర్వేరుగా గుర్తించినట్లు అధికారులు చెబుతున్నారు.

ఖమ్మంలో 65, భద్రాద్రి కొత్తగూడెంలో 137..

ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం జనాభా ప్రాతిపదికన తండాలను గుర్తించారు. 500జనాభా కలిగిన తండాల వివరాలను ప్రత్యేకంగా రూపొందించారు. ఖమ్మం జిల్లాలో ప్రస్తుతం 427 పంచాయతీలు ఉండగా.. అదనంగా 65 తండాలకు పంచాయతీలుగా మారే అవకాశం లభించనుంది. ఇక భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనూ 205 పంచాయతీలు ఉండగా కొత్తగా 137 తండాలకు పంచాయతీలుగా అవకాశం లభించనుంది. ఇప్పటి వరకు తండాలకు కనీసం రహదారి సౌకర్యం కూడా అంతంతమాత్రంగానే ఉంది. అయితే.. పంచాయతీలుగా గుర్తిస్తే అభివృద్ధి పనులు మరింత వేగవంతం కానున్నాయి. పారిశుధ్యంతోపాటు గ్రామాల అభివృద్ధి మరింత మెరుగుపడుతుంది.

ఖమ్మం జిల్లాలో ప్రస్తుతం ఉన్నవి, కొత్తగా ఏర్పడే పంచాయతీలు

మండలం	పంచాయతీల సంఖ్య	ప్రతిపాదించినవి
ఏన్కూరు	14	10
సింగరేణి	19	15
కామేపల్లి	17	08
కల్లూరు	23	02
రఘునాదపాలెం	17	03
ఖమ్మం రూరల్	25	14
కొణిజర్ల	22	04
కూసుమంచి	29	07
నేలకొండపల్లి	26	02
పెనుబల్లి	22	01
తల్లాడ	22	01
తిరుమలాయపాలెం	28	04
వేంసూర్	19	01



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో....

మండలం	పంచాయతీల సంఖ్య	ప్రతిపాదించినవి
అశ్వాపురం	13	04
అశ్వారావుపేట	16	09
బూర్గంపాడు	09	04
చంద్రుగొండ	17	08
చర్ల	14	12
దమ్మపేట	18	12
దుమ్ముగూడెం	21	14
గుండాల	06	17
జూలూరుపాడు	12	13
కొత్తగూడెం	21	15
పాల్వంచ	11	07
పినపాక	17	04
టేకులపల్లి	12	11
ఇల్లెందు	08	07



సమాచారం సిద్ధంగా ఉంది

శ్రీనివాసరెడ్డి, డీపీవో ఖమ్మం

ప్రభుత్వం 500 పైగా జనాభా ఉన్న గిరిజన తండాలను ఇప్పటికే సర్వే చేసి సిద్ధం చేశాం. అయితే.. 5వేల జనాభా ఉన్న పంచాయతీలను కొత్తగా ఏర్పాటు చేయాలన్న యోచనలో ప్రభుత్వం ఉన్నప్పటికీ ఇంకా ఆదేశాలు రాలేదు. తండాలను గుర్తించి ఇప్పటికే ప్రభుత్వ పరిశీలనకు పంపించాం.



అమ్మపాలు.. అమృతం

దేవతలు సేవిస్తారని చెప్పుకునే అమృతం ఉందో లేదోకానీ.. మనుషులు తాగడానికి మాత్రం అమృతం ఉంది..! శిశువు ఆరోగ్యానికి పురిటిలోనే పునాది వేసే ఆ అమృతమే అమ్మపాలు..! ప్రసవం అయిన తర్వాత కొన్ని నిమిషాలపాటే నిల్వ ఉండే ముర్రుపాలు మొదలు.. ఎదిగే క్రమంలో తాగే తల్లిపాలతో బిడ్డ ఆరోగ్యం వెలిగిపోతుంది. కానీ.. అంతటి ప్రయోజనాన్ని చేకూర్చే పాలను నేలపాలు చేస్తున్నారు కొందరు.. అసలు బిడ్డకు అమృతాన్నే(పాలు) పంచట్లేదు మరికొందరు..!!



● బిడ్డ ఆరోగ్యానికి తల్లిపాలే శ్రేయస్కరం
● ముర్రుపాలతో ఎదుగుదలకు పునాది
● అపోహలు వీడండి.. అవగాహన పెంచుకోండి

నేటి నుంచి తల్లిపాల వారోత్సవాలు

ఇదీ షెడ్యూల్..

బిడ్డ ఎదుగుదల తల్లిపాలతోనే సాధ్యమని.. ముర్రుపాలు వ్యాక్సిన్‌గా పనిచేస్తాయని డీడబ్ల్యూవో(జిల్లా సంక్షేమఅధికారి) రాయపుడి వరలక్ష్మి అన్నారు. ఆగస్టు ఒకటోతేదీనుంచి ఏడోతేదీ వరకు తల్లిపాలవారోత్సవాలను నిర్వహించనున్నట్టు సోమవారం ఆమె కార్యాలయంలో విలేకరులకు తెలిపారు. వారోత్సవాల ద్వారా బాలింతల్లో అవగాహన పెరగాలని సూచించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గత 25ఏళ్లుగా తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తూ.. అవగాహన కలిగిస్తున్నామన్నారు. ఒకటోతేదీన జిల్లాస్థాయి పరిస్థితిని సమీక్షించి, తల్లిపాల ఉపయోగాలపై బాలింతలకు వైద్యులద్వారా కౌన్సెలింగ్ కార్యక్రమం, రెండోతేదీన ప్రాజెక్టుస్థాయిలో 'ఐవైసీఎఫ్' ప్రాక్టీనెస్‌పై సమీక్ష, మూడోతేదీన గర్భిణి, బాలింతలఇళ్లను సందర్శించి.. వారికి అవగాహన కలిగించటం, నాలుగోతేదీన అంగన్‌వాడీ కేంద్రస్థాయిలో తల్లిపాల పాముఖ్యతపై గర్భిణి, బాలింతులకు అవగాహన కార్యక్రమం, 5,6 తేదీల్లో అంగన్‌వాడీ కేంద్రస్థాయి, సెక్టార్ ప్రాజెక్టుస్థాయి పరిధిలో ఆసుపత్రులను సందర్శించి.. వైద్యసిబ్బందితో కలిసి గంటలోపు పిల్లలకు ముర్రుపాలు పట్టించే విషయాన్ని వివరించటం, ఏడో తేదీన అంగన్‌వాడీ కేంద్రస్థాయిలో గ్రామసభలకు హాజరై.. తల్లిపాలగురించి అవగాహన కలిగించడం తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు డీడబ్ల్యూవో వరలక్ష్మి వివరించారు.

ఇరు జిల్లాల్లో అవగాహన కార్యక్రమాలు

భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు జరగనున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 11ప్రాజెక్టుల పరిధిలో 2,060 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. ఆయా కేంద్రాల పరిధిలో గర్భిణులు, బాలింతలు 17,756మంది, చిన్నారులు సుమారు 77వేల మంది ఉన్నారు. ఖమ్మం జిల్లాలో మెయిన్ సెంటర్లు 1650 ఉండగా.. మినీ అంగన్‌వాడీలు 291 ఉన్నాయి. ఆయా.. అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు 22వేల మంది ఉండగా.. మూడు సంవత్సరాలలోపు వయసున్న చిన్నారులు 42వేల మంది ఉన్నారు. మహిళా శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంత మహిళలకు ఆరోగ్యం పట్ల, పోషకాహారం తీసుకోవటం పట్ల అనేక జాగ్రత్తలు చెబుతున్నారు. అవగాహన కార్యక్రమాలు ఏర్పాటుచేస్తూ తల్లి శిశువు క్షేమంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. తల్లిపాల వారోత్సవాల నేపథ్యంలో.. ప్రతీరోజూ ర్యాలీలు, సదస్సులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

అశ్వారావుపేట రూరల్/ఖమ్మం కమాన్‌బజార్: శిశువు ఆరోగ్యంగా ఉండటానికి తల్లిపాలే అత్యుత్తమైన, బలవర్ధకమైన ఆహారం. ఈ భూమ్మీద అడుగుపెట్టే చిన్నారికి తల్లిపాలు ఎంతో శ్రేష్టమైనవి. కానీ.. కొందరు పిల్లలకు పాలివ్వడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. శరీర సౌందర్యం తగ్గుతుందనే అపోహతో, అవగాహన లోపంతో చిన్నారులకు పాలు ఇవ్వట్లేదు. దీంతో.. పిల్లల్లో ఎదుగుదల లోపించటంతోపాటు ఆరోగ్యపరమైన అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ నేపథ్యంలో.. తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తూ.. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో వారోత్సవాలు నిర్వహిస్తున్నారు...

వ్యాధినిరోధ శక్తి పెంపు..

తల్లిపాలు తాగిన శిశువు పౌష్టికాహారం పొందడంతోపాటు వ్యాధి నిరోధక శక్తి కూడా పెంపొందుతుంది. పేదరికంలో ఉన్న తల్లులు పిల్లలకు పాలు ఇచ్చేందుకు సరైన పరిజ్ఞానం ఉండని పరిస్థితి. దీంతో శిశువుల పలు రకాల వ్యాధుల బారినపడి అనారోగ్యంపాలు అయ్యి ప్రాణాపాయ స్థితికి చేరుకుంటారు. తల్లిపాల వల్ల శిశువులలో 35శాతం మధుమేహ వ్యాధిని తగ్గించవచ్చు. నేటికాలంలో ఎంతోమంది మధుమేహం బారిన పడి అనారోగ్యం పాలు అవుతున్నారు. ఇందుకు ప్రధాన కారణం తల్లిపాలు అందకపోవడమే. తల్లిపాలు సరైన విధంగా శిశువుకు అందించని మహిళలకు ప్రధానంగా రొమ్ము క్యాన్సర్లు అధికంగా వస్తున్నాయి. శిశువు జన్మించిన మొదటి గంటలోనే తల్లిపాలు తాగిస్తే 22 శాతం నవజాత శిశువు మరణాలు తగ్గించవచ్చు. మొదటి ఆరునెలల వరకు తల్లిపాలు అందిస్తే 15శాతం, ఆరునెలల తరువాత ఇంటిలో వండిన పౌష్టికాహారాన్ని బిడ్డకు అందనంగా అందిస్తే మంచిది

పాలు పట్టకపోతే రొమ్ము కేన్సర్..

ధనిక దేశాలతోపాటు మన దేశంలోనూ తల్లులకు అధికశాతం రొమ్ము కేన్సర్ బారిన డుతున్నారు. దీనికి ప్రధాన కారణం బిడ్డకు తల్లిపాలు పట్టకపోవడ మేనని వైద్య నిపుణు లు తేల్చి చెబుతున్నారు. మహిళలందరికి తల్లిపాల ఆరోగ్య సౌలభ్యాలపై అవగాహ న కల్పించాలి. ఈసమస్య ఉద్యోగం చేస్తున్న మహిళలపై అధికంగా ఉంటుంది. సమయంలేకనో.. ఆరోగ్యం చెడుతుందనే అపోహతోనో పిల్లలకు పాలివ్వడాన్ని మానేస్తున్నారు. తద్వారా తల్లులకు రొమ్ము కేన్సర్, పిల్లల ఆయుష్షు తగ్గిపోతోంది. పిల్లలకు పాలివ్వడం అదృష్టంగా భావిస్తే చిన్నారుల ఆరోగ్యానికి అదే శ్రీరామరక్ష.



డబ్బా పాలతో పిల్లలకు ఎన్నో అనర్థాలు

మొదటి వ్యాధి నిరోధక వేక్సిన్..

ప్రసవించిన తరువాత వచ్చే పాలను 'ముర్రు పాలు' అంటారు. దీనికి 'కీలస్ట్రామ్' అని కూడా అంటారు. ముర్రుపాలను పిండి పారవేయకూడదు. బిడ్డ పుట్టిన అరగంట లోపలే ముర్రు పాలను శిశువుకు తాగిపిస్తే బిడ్డ దీర్ఘకాలం ఆరోగ్యంగా ఉండటానికి తోడ్పడుతుంది. ఇందులో పోషకాలు అధికంగా ఉండటమే కాకుండా వ్యాధి నిరోధక శక్తి కూడా కలిగి ఉంటుంది. ఆరోగ్యాభివృద్ధికి ప్రకృతి వర ప్రసాదం. ఖర్చులేని పద్ధతి కావడంతో తల్లి పాలు ఇవ్వడం వలన తల్లికి బిడ్డకు మంచి సంబంధం, ప్రేమ, అభిమానం ఆప్యాయత పెరుగుతుంది. శిశువుకి తన పాలు ఇవ్వడం వల్ల తల్లి శరీరంలో 'ఆర్సిటిసిన్' హార్మోన్ విడుదలవుతుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం తల్లిపాలు తాగించడం వల్ల శిశు మరణాలు చాలా వరకు తగ్గాయని తేలింది. ప్రసవం తరువాత గర్భాశయం తొందరగా సహజ పరిమాణానికి తగ్గడానికి ఈహార్మోను సహాయపడుతుంది. తరుచుగా శిశువుకు పాలు ఇవ్వడం వల్ల రొమ్ములు గడ్డ కట్టవు. నొప్పి ఉండదు. స్థూలకాయం ఏర్పడటం తగ్గుతుంది. తల్లి పాలు బిడ్డకు మొదటి వ్యాధి నిరోధక టీకాగా ఉపయోగపడుతుంది. బిడ్డల్ని వదిలి కూలి పనికి వెళ్లే తల్లులు తమ పాలను ఒక పరిశుభ్రమైన గ్లాసులో పించి సురక్షిత ప్రాంతంలో ఉంచి ఎనిమిది గంటలలోగా ఆ పాలను శిశువులకు చెంచాతో గానీ ఉగ్గుగిన్నెతో గానీ పట్టించవచ్చు. ఒక తల్లి మరో తల్లి బిడ్డలకు అత్యవసరమైన సమయాలలో పాలు పట్టించవచ్చు. దీర్ఘకాల వ్యాధులు ఉన్న తల్లులు వైద్యుల సలహా మేరకు శిశువుకు పాలివ్వాలి. హెచ్ఐవీ ఇన్‌ఫెక్షన్ ఉన్న తల్లులు పోతపాలు సురక్షితంగా ఇవ్వలేనప్పుడు కేవలం పాలను ఆరు నెలల వరకు శిశువుకు ఇవ్వడం ఎంతో శ్రేయస్కరం

తల్లిపాలు ఎక్కువగా రావాలంటే...

గర్భవతిగా ఉన్న సమయంలోనే ఎటువంటి మానసిక సమస్యలు లేకుండా, ఆహ్లాదకర వాతావరణంలో తల్లి ఉండాలి. తాను ఆరోగ్యంగా ఉంటేనే.. పుట్టే బిడ్డ ఎదుగుదల సక్రమంగా ఉంటుంది. పౌష్టికరమైన ఆహారం తీసుకోవటం ద్వారానే తల్లికి పూర్తిస్థాయిలో పాలు పడతాయి.

అవగాహన అంతంతే...

ఐసీడీఎస్‌తోపాటు వివిధ శాఖల ద్వారా తల్లిపాలపై అవగాహన కల్పిస్తున్నా.. ప్రయోజనం అంతంతే కనిపిస్తోంది. అపోహలతో అనేకమంది ఇప్పటికీ పిల్లలకు పాలు ఇవ్వటం లేదు. ముర్రుపాలు మంచివి కావని కొందరు, తమ సౌందర్యం దెబ్బతింటుందని మరికొందరు పిల్లలకు పాలివ్వకపోవట్లేదు. దీనివల్ల ఇటు పిల్లలు, అటు తల్లులు ఇద్దరూ అనారోగ్యం బారిన పడుతున్నారు. ఇప్పటికైనా జనం తల్లిపాల అవసరాన్ని గుర్తించాలని అందరూ కోరుతున్నారు.

పోషకాహారం.. జాగ్రత్తలు

తల్లి సరియైన పోషకాహారం తీసుకోకపోతే రక్తహీనత బారినపడే అవకాశం ఉంది. తల్లి గర్భంలో శిశువు ఉన్న సమయంలో తల్లి ఎర్ర రక్తకణాలు, ఇనుము ధాతువు, మృతకణజాల నిర్వహణకు రోజుకు ఎనిమిది మిల్లీ గ్రాముల ఇనుము అదనంగా అవసరం. దాంతోపాటు, పిండం, కాలేయంలో ఇనుము నిల్వ చేయటం కోసం కూడా అవసరమవుతుంది. తల్లిలో ఇనుము లోపం లేకుండా ఉండటానికి ప్రతి రోజూ ఐఎఫ్ఏ మాత్రలు తీసుకోవాలి. సాధారణ మహిళ రోజుకు 100 మైక్రోగ్రాముల ఫోలిక్‌యాసిడ్ మాత్రలు తీసుకుంటే గర్భిణులు సుమారు 400 మైక్రోగ్రాముల ఫోలిక్‌యాసిడ్ మాత్రలు వేసుకోవాలి. బెల్లం, ఖర్జూర, ఆకుకూరలు ఎక్కువగా తినటం ద్వారా ఐరన్‌శాతం పెరిగే అవకాశం ఉంది.

పాలివ్వకపోతే అనర్థమే..

భూక్యా జ్యోతి, వైద్యురాలు, అశ్వారావుపేట



పిల్లలకు పాలివ్వడం తల్లిబిడ్డకు శ్రేయస్కరం. పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి పెరగాలంటే పాలు ఇవ్వడమే ఏకైకమార్గం. తల్లులు ఎంత ఎక్కువగా పాలు ఇస్తే అంత మంచిది. చిన్నప్పటి నుంచే డబ్బాపాలు పట్టిస్తే వ్యాధి నిరోధక శక్తి తగ్గి వ్యాధుల బారినపడతారు.

రెండేళ్ల వరకు ఇవ్వొచ్చు..

వరలక్ష్మి, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్, ఖమ్మం



పుట్టినప్పటి నుంచి ఆరు నెలల వరకు పూర్తిగా తల్లిపాలే ఇవ్వాలి. ఆరు నెలల తరువాత అదనపు ఆహారం ఇస్తూ పాలను ఇవ్వాలి. దాదాపు రెండేళ్ల వరకు నిరభ్యతరంగా బిడ్డకు పాలివ్వాలి. తల్లిపాల వారోత్సవాలు విజయవంతం చేసేందుకు అన్ని రకాల చర్యలూ తీసుకున్నాం.

పాలిస్తే కలిగే ఆనందమే వేరు...

చిన్నంశెట్టి పల్లవి, నారాయణపురం

తొమ్మిది నెలల పాటు మోసి కన్న బిడ్డలకు కొందరు పాలివ్వటం భారంగా భావిస్తారు. ఏవేవో కారణాలుచూపుతూ పిల్లలకు పాలివ్వట్లేదు. అసలు, బిడ్డలకు పాలిచ్చే సమయంలో తల్లికి కలిగే ఆనందమే వేరుగా ఉంటుంది. తన ప్రతిరూపాన్ని చూసుకుని అమ్మ మురిసిపోతుంది.



అవగాహన కార్యక్రమాల ద్వారానే మార్పు..

ఝాన్సీ లక్ష్మీబాయి, ఐసీడీఎస్ పీడీ, భద్రాద్రి కొత్తగూడెం

ఆగస్టు ఒకటో తేదీ నుంచి 7వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నాం. అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో ర్యాలీలు, అవగాహన సదస్సులు జరుపుతాం. తల్లిపాలే బిడ్డకు ముఖ్య పోషకాహారమని తెలియజేస్తాం. అందరితో కలిసి తల్లిపాల గొప్పతనాన్ని చాటుతాం.



నేడు మాజీ సైనిక కుటుంబసభ్యులకు అవగాహన సమావేశం

కొత్తగూడెం క్రైం: మాజీ సైనికులు, వారి కుటుంబసభ్యులతో కొత్తగూడెంఎక్స్‌సర్వీస్‌మెన్‌కాలనీ పతంజలి సమావేశమందిరంలో సోమవారం అవగామన సమావేశం జరుగుతుంద ప్రాంతీయ సంక్షేమాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కుటుంబ ఫించన్ పొందేందుకు పాటించాల్సిన, సమర్పించాల్సిన డాక్యుమెంట్లు వివరాలు, పెన్షన్ లేని మాజీ సైనికులు, వారి కుటుంబసభ్యులకు ఆర్థిక సహాయం ఎలా పొందవచ్చు అనే అంశాలు తెలియజేస్తామన్నారు. ఇంకా నమోదు కానీ మాజీ సైనికులు, మాజీ సైనిక వితంతుల నమోదు కార్యక్రమం ఉంటుందన్నారు.

సకాలంలో దొడ్లు నిర్మించుకుంటే

తక్షణం బిల్లులు మంజూరు

● ఎంపీడీవో భారతి

జూలూరుపాడు: ప్రభుత్వం మంజూరు చేసిన మరుగుదొడ్లను సకాలంలో నిర్మించుకుంటే బిల్లులు మంజూరవుతాయని జూలూరుపాడు ఎంపీడీవో బి.భారతి తెలిపారు. సోమవారం ఆమె మండలంలోని మాచినేనిపేటతండా గ్రామంలో మరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మాచినేని పేట తండాలోని 13 మంది మరుగుదొడ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు రూ.6 వేల చొప్పున బిల్లులు మంజూరయ్యాయని తెలిపారు. ప్రతి ఒక్కరు తప్పని సరిగా మరుగుదొడ్లను నిర్మించుకొని బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని తెలిపారు.

ప్రయాణం.. ప్రమాదం

● ఐదేళ్లకే కుంగిన గోదుమవాగు బ్రిడ్జి

● నామమాత్రంగా మరమ్మతులు ● ఆందోళనలో స్థానికులు




గుంత పడినచోట మరమ్మతులు నిర్వహించిన దృశ్యం (ఫైల్)

కొత్తగూడెం టౌన్: కొత్తగూడెం, రామవరం ప్రాంతాల మధ్య నిర్మించిన గోదుమవాగు బ్రిడ్జి ప్రమాదపుటంచున ఉంది. నిర్మించి ఐదేళ్లు పూర్తి కాక ముందే అధ్వాన స్థితికి చేరుకుంది. నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడమే ఇందుకు కారణమన్న విమర్శలు వినిపిస్తున్నాయి.బ్రిడ్జి నిర్మాణ పనుల్లో అధికారుల పర్యవేక్షణ కొరవడిందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఈ బ్రిడ్జి నిర్మాణానికి 2009లో రూ.8.67 కోట్లతో శ్రీకారం చుట్టారు. 2012లో నాటి ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు.

వర్షాకాలంలో..

నిన్న మొన్నటి వరకు తేలికపాటి వర్షాలు కురిస్తేనే ఆ బ్రిడ్జి పైభాగాన నీరు నిలిచి పెద్ద గుంత పడింది. దీంతో వాహనాదారులు అనేక ఇబ్బందులు పడ్డారు. ఆ గుంతను కూడా తూతూ మంత్రంగా పూడ్చారన్న ఆరోపణలున్నాయి. గుంత అడుగుభాగాన సపోర్టుగా ఇసుక బస్తాలను అమర్చారు. పెద్ద వర్షాలు కురిసి..వాగు ఉధృతంగా ప్రవహిస్తే.. అడుగు భాగాన ఇసుక బస్తాలు కొట్టుకుపోయి మళ్లీ ప్రమాదపుటంచున నిలిచే పరిస్థితే. ప్రతి రోజూ వేలాది వాహనాలు రాకపోకలు సాగించేఈ బ్రిడ్జి నిర్మాణంపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని స్థానికులు కోరుతున్నారు. పారేటి వాగుపై దీర్ఘకాలిక మన్నికతో వంతెన నిర్మించాల్సిన అధికారులు పట్టించుకోక పోవడంతో కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా పనులు చేపట్టి చేతులు దులుపుకు న్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గుంతపడిన స్థానంలో పూర్తిస్థాయిలో పగడ్బందీగా మరమ్మతులు నిర్వహించాలని, దీర్ఘకాలికంగా నాణ్యతాయుతంగా ఉండేటట్టు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



వర్షాలకు బ్రిడ్జిపై ఏర్పడిన గుంత(ఫైల్)



గోదుమవాగు బ్రిడ్జి ఇదే..



గుంతకు సపోర్టుగా అడుగుభాగాన ఇసుక బస్తాలు అమర్చిన దృశ్యం

సినిమాలు

కొత్తగూడెం

- దుర్గా: ఫిదా
- పూర్ణ: గౌతమ్‌నంద
- పరమేశ్వరి: మాయామార్
- విశ్వరూప: వాసుకి
- మహేశ్వరి: నిన్నుకోరి

పాల్వంచ

- వెంకటేశ్వర ఫిదా
- వేణుగోపాల్ వాసుకి
- శాంతి గౌతమ్‌నంద

ప్రధాన ఆసుపత్రి

సూపరింటెండెంట్
డాక్టర్ జనార్దన్ 8008553195
మంగళవారం డ్యూటీ డాక్టర్
అనూష

గ్యాస్ సమాచారం

కొత్తగూడెం ఇండియన్ గ్యాస్ గోడౌన్ నుంచి 1న గ్యాస్ బుక్ చేసుకున్న వారికి 8న సిలిండర్ అందజేస్తారు.
గ్యాస్ ఆన్‌లైన్ బుకింగ్
9848824365

రైతు బజార్ ధరలు

కిలోకి (రూ.ల్లో)			
టమోట	40	క్యాబేజీ	30
పచ్చిమిర్చి	50	ఉల్లిగడ్డలు (రైతుబజారు)	15
వంకాయ	40	గోరుచిక్కుళ్లు	30
బెండకాయ	40	చామగడ్డ	50
కాకరకాయ	40	అలుగడ్డ	20
బోడకాకర	180	క్యారెట్	80
బీరకాయ	25	తెల్లవంకాయ	30
దొండకాయ	15	తోటకూర	4
చిక్కుళ్లు	40	కొత్తిమీర	20
దోసకాయ	20	చుక్కకూర	3
సొరకాయ	12	బచ్చలకూర	3

పోలీస్ సమాచారం

- డీఎస్పీ 9440795310
- వన్‌టౌన్ సీఐ 9440795314
- టు టౌన్ సీఐ 9440904304
- త్రీ టౌన్ సీఐ 9440904305
- ఓఎస్‌డీ 9440795302

ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్‌లకు

దరఖాస్తు చేసుకోండి: ఎంఈవో

జూలూరుపాడు: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అయిదో తరగతి నుంచి 10వ తరగతి చదువుతున్న ఎస్టీ విద్యార్థులు ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్‌ల కోసం దరఖాస్తులు చేసుకోవాలని ఎంఈవో జి.వెంకట్ కోరారు. సోమవారం జూలూరుపాడులోని తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. విద్యార్థులు ఆన్‌లైన్‌లో ఉపకార వేతనాల కోసం దరఖాస్తులు చేసుకోవాలన్నారు. స్టడీ, ఆధార్ కార్డులను సమర్పించాలన్నారు. వాటిని పరిశీలించి ప్రభుత్వం అర్హులైన విద్యార్థులకు ఉపకార వేతనాలను మంజూరు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని ఎస్టీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, చదువుల్లో రాణించాలని ఆయన కోరారు.

ప్రొఫెసర్ జయశంకర్ కాలనీలో దోమతెరల పంపిణీ

లక్ష్మీదేవిపల్లి (సాంస్కృతికం): లక్ష్మీదేవిపల్లి మండలంలో నూతనంగా ఏర్పాటైన ప్రొఫెసర్ జయశంకర్ కాలనీని స్థానిక శాసన సభ్యుడు జలగం వెంకటరావు సోమవారం సందర్శించారు. స్థానికులతో మాట్లాడారు. సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దోమతెరలను పంపిణీ చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి దయానందస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాలనీ గురించి తహసీల్దార్ సునిల్‌రెడ్డి ఎమ్మెల్యేకు వివరించారు. 80 గృహాలపైగా ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి కుటుంబానికి ఒక దోమ తెరను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు. తెరలను జాగ్రత్తగా వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో దయానందస్వామి, తహసీల్దార్ సునిల్‌రెడ్డి, సర్పంచ్ వశ్యానాయక్, వార్డు మెంబర్లు మహేష్, రేణుక, ఏవో వినోద్ తదితరులు పాల్గొన్నారు.



దోమ తెరలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జలగం

టీఎన్‌ఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి

కొత్తగూడెం టౌన్: విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సోమవారం తెలుగునాడు విద్యార్థి సమాఖ్య (టీఎన్‌ఎస్‌ఎఫ్) ఆధ్వర్యంలో కొత్తగూడెంలో భారీ ప్రదర్శన నిర్వహించి కలెక్టరేట్‌ను ముట్టడించారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోనేరు సత్యనారాయణ సంఘీభావం పాల్గొని సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా టీఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి భూక్యా మంగీలాల్ నాయక్ మాట్లాడారు. పాఠశాల స్థాయి నుంచి ఉన్నత విద్యాలయాల్లో చదువుకుంటున్న విద్యార్థులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతన బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. ఎస్ఎంహెచ్, సంక్షేమ హాస్టళ్లలో మౌళిక సదుపాయాలు కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నటరాజ్, హరి, రమేష్‌బాబు, తులసిరాం చారి, చుంచుపల్లి టీడీపీ అధ్యక్షుడు గుగులోతు కృష్ణ, రవి గౌడ్, స్టీఫెన్, మహబూబ్, రవి, చంటి, భద్రు, శేఖర్, వీరన్న పాల్గొన్నారు.



కలెక్టరేట్‌ను ముట్టడించిన టీఎన్‌ఎస్‌ఎఫ్ విద్యార్థి సంఘ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత: ట్రాన్స్‌కో ఏఈ

జూలూరుపాడు: మండలంలోని పాపకొల్లు, జూలూరుపాడు గ్రామాలలో మంగళ వారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో మండల ఏఈ ప్రతాప్‌కుమార్ తెలిపారు. సోమవారం జూలూరుపాడులోని తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. విద్యుత్ లైన్లకు మరమ్మతులను చేపడుతుండడంతో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండు గ్రామాలలో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తామని, వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

ఆంధ్రజ్యోతి కొత్తగూడెం
5
మంగళవారం 1 ఆగస్టు 2017
కొత్తగూడెం, పాల్వంచ, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, సుజాతనగర్, జూలూరుపాడు

బాలికల విద్యాభివృద్ధికి నిరంతర కృషి: రాష్ట్ర పరిశీలకుడు

కొత్తగూడెం అర్బన్: బాలికల విద్యాభివృద్ధికి నిరంతర కృషితోపాటు కస్తూర్బాల్లో ఎన్‌రోల్‌మెంట్ శాతాన్ని పెంచాలని రాష్ట్ర ప్రత్యేక పరిశీలకులు, డైరెక్టర్ వై. బాలయ్య కోరారు. సోమవారం డీఈవో కార్యాలయంలో కస్తూర్బాలకు ప్రత్యేక అధికారిణులు, సీఆర్‌పీలుగా ఎంపికైన వారికి నియామకపత్రాలను డీఈవో హయగ్రీవాచార్యతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లోని చదువుకు దూరంగా ఉన్న బాలికల కోసం ఏర్పాటు చేసిన ఈ పాఠశాలలో అన్ని వసతులూ ఉంటాయన్నారు. బాలికల అక్షరాస్యతా శాతం పెంచాలని, విద్యార్థులకు గుణాత్మకమైన విద్యనందించి ఉన్నత చదువులు చదవడానికి మార్గం చూపించాల్సిందిగా కోరారు.

సాదాబైనామాతో రైతుల్లో సంతోషం



వృద్ధులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జలగం

- ఎమ్మెల్యే జలగం వెంకటరావు

సుజాతనగర్: సాదా బైనామాలతో రైతులు సంతోషంగా ఉన్నారని, ప్రభుత్వ పథకాలతో ఆర్థికంగా అభివృద్ధిని సాధించా లని ఎమ్మెల్యే జలగం వెంకటరావు అన్నారు. సింగభూపాలెంలో సోమ వారం జరిగిన కార్యక్రమంలో రైతులు సాదాబైనామా లను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 30 ఏళ్లుగా పట్టా పాస్ పుస్తకాలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఎన్నో ఏళ్ల సమస్యకు నేడు పరిష్కారం లభించిందని చెప్పారు. సింగభూపాలెం పంచాయతీని బహిరంగ మల విసర్జన రహిత పంచాయతీగా తీర్చిదిద్దాలని కోరారు. ఉన్న నీటి వనరులను ఉపయోగించుకుని ఎకరాకు రూ.50వేలు లాభాన్ని సాధించాలని రైతులను కోరారు. పాత కాలపు వ్యవసాయ పద్ధతులను మానుకోని ఆధునిక వ్యవసాయ పద్ధతులను అలవర్చుకుని లాభాలు సాధించి కుటుంబాలు ఆర్థికంగా ఎదగాలని చెప్పారు. ఉద్యోగావకాశాలు, విలువలతో కూడిన విద్యనందించాలని అందుకు తల్లిదండ్రులు తమ పిల్లల చదువుల పట్ల ఏకాగ్రతతో పరిశీలిస్తూ ఉండాలని లక్ష్యంపై గురిపెట్టేలా విజయం సాధించేలా ప్రణాళికా బద్ధంగా చదివించుకోవాలని సూచించారు.

తాగునీటి సమస్యపై ఫిర్యాదు

సింగభూపాలెం ఎస్సీ కాలనీ తాగునీరు సమస్య నెలకొందని స్థానికులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన ఆయన సమస్య పరిష్కరించాలని అధికారులకు సూచించారు.



సాదాబైనామాను అందిస్తున్న దృశ్యం

అక్కడే ఉన్న ఓ వృద్ధురాలిని పలకరించారు. పింఛన్ సరిగా వస్తోందా అని అడిగారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రవీంద్రనాథ్, తహసీల్దార్ అశోక్ చక్రవర్తి, ఎంపీపీ బానోతు కేస్లీ, ఎంపీటీసీ భూక్యా సువాలి, సర్పంచ్ భూక్యా జ్యోతి, ఆత్మ కమిటీ చైర్మన్ లింగం పిచ్చిరెడ్డి, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

'ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి '

గుండాల: ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని 9న ఘనంగా నిర్వహించాలని తు డుందెబ్బ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుంపిడి వెంకటేశ్వర్లు కోరారు. సోమవారం గుండాలలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆ యన మాట్లాడారు. ఆదివాసీలకు అడవి హ క్కులు కల్పించేందుకు అనేక మంది మేధావులు త్యాగాలు చేశారని, వారి త్యాగాలను స్మరించుకుంటూ ఆదివాసీ దినోత్సవాన్ని ని ర్వహించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో తుడుందెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి జవ్వాజీ లక్ష్మీనారాయణ, మండల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, గోవింద నర్సింహ రావు, నాయకులు కిషన్ పాల్గొన్నారు.



గ్రీవెన్స్‌కు హాజరైన తహసీల్దార్ స్వర్ణ

గ్రీవెన్స్‌కు రారూ... సమస్యలు తీర్చరు!

- గం.11.45కూ హాజరుకాని వైనం

జూలూరుపాడు: సమస్యల పరిష్కారం కోసం గ్రీవెన్స్‌లో మండల అధికారులంతా పాల్గొనాలని, లేకుంటే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పదే పదే ఆదేశించినా.. జూలూరుపాడు మండల అధికారుల తీరుమారడం లేదు. సోమవారం తహసీల్దా ర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ లో 21 శాఖల అధికారులు పాల్గొనాల్సి ఉం ది. ఉదయం 11.30 గంటల వరకు తహసీ ల్దార్ జక్కని స్వర్ణ ఒక్కరే హాజరయ్యారు. ఎంపీడీవో భారతి హరితహారానికి వెళ్లారు. 11.45కు రెండు, మూడు శాఖల అధికారులు హాజరయ్యారు. మిగతా ఎవరూ రాలేదు. అధికారులు హాజరు కాకపోవడం బాధా కరమని ప్రజలు వాపోయారు. ఈ విషయమై తహసీల్దార్ స్వర్ణ స్పందిస్తూ.. మం డల స్థాయి అధికారులంతా గ్రీవెన్స్‌లో తప్పనిసరిగా పాల్గొనాలన్నారు. ప్రతి వారం గ్రీవెన్స్ హాజరు పట్టికను కలెక్టర్‌కు పంపుతున్నామన్నారు.

ఆస్పత్రుల్లో వసతులు కల్పించాలి

కొత్తగూడెంటౌన్: ఆస్పత్రుల్లో ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, మందులు అందుబాటులో ఉం చాలనిభారత ప్రజాతంత్ర యువజన సమా ఖ్య (డీవైఎఫ్ఐ) ఆధ్వర్యంలో కళ్లకు గంతలు కట్టుకుని కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ముహమ్మద్ జలాల్ మాట్లాడారు. జిల్లా ఆస్పత్రుల్లో అదనంగా గైనకాలజిస్టు పోస్టులను భర్తీచేయాలని, అన్ని అర్బన్, రూరల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీచేయాలని డిమాండ్ చేశారు. కుక్క, పాము, తేలు కాటుకు మందులు అందుబాటులో లేవని, తక్షణమే ఆ మందులను అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ గ్రామాల్లో ప్రజలకు వైద్య సౌకర్యాలు అందుబాటులోలేక గ్రామాల్లో ప్రజలు అనేక విష జ్వరాల బారినపడి ప్రాణాలు గాలిలోకి వదులుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



గంతలు కట్టుకుని నిరసన తెలుపుతున్న దృశ్యం

అనంతరం పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో నాయకులు నూనావత్ సూర్య, వెంకన్న, పూర్ణ, శ్రావణ్, విజయ, కుమార్, శ్రీకాంత్, కోటేశ్వరరావు, భూషణ్, చందు, దేవేందర్ పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాలను జయప్రదం చేయాలి



మాట్లాడుతున్న సూపర్ వైజర్ నాగమణి

జూలూరుపాడు: ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఒకటి నుంచి ఏడు వరకు జరిగే తల్లిపాల వారోత్సవాలను విజయవంతం చేయాలని ఐసీడీఎస్ జూలూరుపాడు సెక్టార్ సూపర్ వైజర్ నాగమణి కోరారు. వెంగన్నపాలెం అంగన్‌వాడీ-2 కేంద్రంలో సోమవారం జరిగిన సెక్టార్ సమావేశంలో రికార్డులను ఆమె పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడారు.తల్లిపాల వారోత్సవాలలో భాగంగా అంగన్‌వాడీ కార్యకర్తలు గ్రామాలలో పర్యటించి తల్లిపాల ప్రాముఖ్యతపై గర్భిణీలు, బాలింతల కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని సూచించారు. బిడ్డలు పుట్టిన గంటలోపే ముర్రుపాలు తాగించాలని, తల్లిపాలు అందించడం ద్వారానే చిన్నారుల్లో వ్యాధి నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. వారోత్సవాల సందర్భంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గ్రామాలలో ర్యాలీలు నిర్వహించాలని అన్నారు. అదేవిధంగా సిలబస్ ప్రకారం అంగన్‌వాడీ కేంద్రాలలో ప్రీస్కూల్ కార్యక్రమాలను నిర్వహించాని టీచ ర్‌లకు సూచించారు. సమయ పాలన పాటిస్తూ లబ్ధిదారులకు క్రమం తప్పకుండా పౌష్టికాహారాన్ని అందించాలని టీచర్‌లను కోరారు. ఈ సమావేశంలో అంగన్‌వాడీ టీచర్లు మణి, ఝాన్సీ, సీతామహాలక్ష్మీ, ఆదిలక్ష్మీ, సుభద్ర, రమాదేవి, విజయ తదితరులు పాల్గొన్నారు.



ఎల్‌ఈడీ లైట్లను మహిళలతో ప్రారంభింపజేస్తున్న ఎమ్మెల్యే జలగం

గోదుమవాగుకు ఎల్‌ఈడీలు

- ప్రారంభించిన ఎమ్మెల్యే

ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం: ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న గోదుమవాగు బ్రిడ్జిపై ఎల్‌ఈడీ లైట్లను ఆదివారం రాత్రి ఎమ్మెల్యే జలగం వెంకటరావు ప్రారంభించారు. బ్రిడ్జిపై 32 ఎల్‌ఈడీ లైట్ల వెలుగులను కౌన్సిలర్లతో కలిసి స్వయంగా పరిశీలించారు. ఈ ప్రాంతంలో లైట్లు లేక పోవడం వల్ల ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే దృష్టికి రావడంతో ఎల్‌ఈడీ లైట్లను శాశ్వత ప్రాతిపదికన ఏర్పాటు చేయించారు. ఎల్‌ఈడీ లైట్లతో విద్యుత్ ఆదా అవుతుందని, తద్వారా మునిసిపాలిటీకి కరెంట్ బిల్లుల రూపంలో నిధులు మిగిలిపోతాయన్నారు. ఖర్చును తగ్గించుకుంటూ పనులను పెంచుకుంటూ కొత్తగూడెం మునిసిపాలిటీని రాష్ట్రంలోనే నెంబర్ వన్ చేయాలన్న లక్ష్యంతో ముందుకు పోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



ఆంధ్రజ్యోతి ఇల్లెందు
13
మంగళవారం 1 ఆగస్టు 2017

పేరయ్య సేవలు అభినందనీయం

● ఎమ్మెల్యే కోరం కనకయ్య, మునిసిపల్ చైర్‌పర్సన్ మడతరమ



పేరయ్యను సన్మానిస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

ఇల్లెందుటౌన్: సింగరేణిలో 36 సంవత్సరాల పాటు వివిధ హోదాల్లో పనిచేసిన కనగాల పేరయ్య సేవలు అభినందనీయమని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మునిసిపల్ చైర్‌పర్సన్ మడతరమా, గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్ పేర్కొన్నారు. సోమవారం పదవీ విరమణ చేసిన టీబీజీకేఎస్ నాయకుడు కనగాల పేరయ్య అభినందన సభ ఇల్లెందు పట్టణంలోని వైసీవోఏ క్లబ్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ పురోభివృద్ధి కోసం పేరయ్య చేసిన కృషి ప్రశంసనీయమన్నారు. అనేక సంవత్సరాలు పనిచేసి బొగ్గు ఉత్పత్తి సాధనలో కీలకపాత్ర పోషించినట్లు తెలిపారు. ఇల్లెందుఏరియాలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎనలేని కృషి చేశారని కొనియాడారు. సింగరేణి గుర్తింపు సంఘం నేతగా వివిధ సమస్యలను యజమాన్యం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. కాగా కనగాల పేరయ్య పదవీవిరమణ సందర్భంగా సింగరేణి అధికారులు, కార్మికులు, బంధువులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కోఆప్షన్ సభ్యులు మడతవెంకట్‌గౌడ్, పలువురు కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గౌరిశెట్టి సత్యనారాయణ, ప్రముఖ వ్యాపారి నారాయణ్‌దాస్ లాహోటీ పలువురు టీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు పాల్గొన్నారు.



పేరయ్య దంపతులను సన్మానిస్తున్న బంధువులు

మాణిక్యారం ఉప సర్పంచ్‌గా ముడిగ రమేష్



ఎన్నికపత్రాన్ని అందుకుంటున్న రమేష్

ఇల్లెందురూరల్: మాణిక్యారం గ్రామపంచాయతీ పూసపల్లి సర్పంచ్‌గా మూడవ వార్డు మెంబర్ ముడిగ రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రవీణ్‌కుమార్ ఏర్పాటు చేసిన పంచాయతీ పాలకవర్గ సమావేశంలో ముడిగ రమేష్‌ను పంచాయతీ సభ్యులు ఎన్నుకునారు. ఉప సర్పంచ్‌గా పోటీకి ఎవరూ లేకపోవడంతో ముడిగ రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నిక అయినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. ఎన్నిక పత్రాన్ని రమేష్‌కు అందజేశారు. గతంలో ఉప సర్పంచ్‌గా పని చేసిన ముడిగ రవి అనారోగ్యంతో మృతిచెందడంతో ఈ ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నిక కార్యక్రమంలో సర్పంచ్ మోకాళ్ల కృష్ణ, పంచాయతీ కార్యదర్శి రజియా పాల్గొన్నారు.

నిరుద్యోగులకు 'వోల్వా' శిక్షణ అందించాలి



జీఎంకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఇల్లెందుటౌన్: సింగరేణి కార్మికుల పిల్లలకు యజమాన్యం వోల్వా డ్రైవర్లుగా శిక్షణ అందించాలని ఇఫ్టూ రాష్ట్ర నాయకులు ఎండీ రాసుద్దీన్, ఏరియా కార్యదర్శి ఎల్ రవి డిమాండ్ చేశారు. సోమవారం ఇల్లెందు ఏరియా జీఎంకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి మాజీ కార్మికుల పిల్లలకు కోల్‌ట్రాన్స్‌పోర్టు ఇతర రంగాలలో అవకాశాలు కల్పించాలని కోరారు. ఇల్లెందు ఏరియాలో కూడా వోల్వా శిక్షణ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టూ నాయకులు బి రాంసింగ్, లాలు, రాందాస్, మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీరాములు



మాట్లాడుతున్న శ్రీరాములు

ఇల్లెందురూరల్: ప్రజాస్వామ్య దేశంలో ఓటే వజ్రాయుధమని ఎన్నికల రిట్నరింగ్ అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీరాములు పేర్కొన్నారు. సోమవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓటు యొక్క ప్రాముఖ్యితపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారతదేశమని, నేతలను సమర్థంతంగా ఎన్నుకోవాలని సూచించారు. ఓటు హక్కు ద్వారా ఎటువంటి పరిస్థితుల్లో ప్రలోభాలకు లొంగకుండా మంచి నేతలను ఎన్నుకొని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు. అప్పుడే అభివృద్ధివైపు పయనించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, కళాశాల ప్రిన్సిపాల్ సెట్‌రామ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ యువమోర్చ రాష్ట్ర కో కన్వీనర్‌గా రాజు

ఇల్లెందుటౌన్: భారతీయ జనతాపార్టీ యువమోర్చ రాష్ట్ర ఫైనాన్స్ కమిటీ కో కన్వీనర్‌గా ఇల్లెందుకు చెందిన సిరిమళ్ల రాజు నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం రాష్ట్ర కన్వీనర్ గుండగాని భరత్‌గౌడ్ నుంచి ఉత్తర్వులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఇల్లెందులో జరిగిన విలేకరుల సమావేశంలో సిరిమళ్ల రాజు మాట్లాడుతూ బీజేపీ సిద్ధాంతంతో నీతి, నిజాయితీతో పనిచేస్తున్న తనకు రాష్ట్రస్థాయి బాధ్యతలు అప్పగించడంతో మరింత బాధ్యత పెరిగిందన్నారు. రాష్ట్రస్థాయిలో యువత ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు ఉద్యమాలు చేపడుతున్నట్లు తెలిపారు. తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్, జిల్లా అధ్యక్షుడుబైరెడ్డి వెంకట్‌రెడ్డి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు మిర్యాల వెంకటేశ్వర్‌రావు, మావునూరి మాధవ్, ముక్తి పుల్లయ్య, ఈసం నర్సింహరావు, శాసనాల రామయ్య, ద్రావ్‌సింగ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాజు

ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడిగా వెంకన్న



ఇల్లెందుటౌన్: ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా ఇల్లెందు పట్టణంలో నెం. 2 బస్తీకి చెందిన గీకురి వెంకన్న ఎన్నికయ్యారు. సోమవారం పట్టణంలోని మార్కెట్‌యార్డ్‌లో జరిగిన సంఘం పట్టణ, మండలస్థాయి సమావేశంలో ఈ మేరకు నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా పీకే. శ్రీను, ప్రధాన కార్యదర్శిగా రమేష్, సహాయ కార్యదర్శిగా మామిడి శ్రీను, కోశాధికారిగా గూళ్లపోశంను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నర్సింరావు, గందెసదానందం, బోళ్ల సాగర్, డాక్టర్ పురుషోత్తం పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం

జూలూరుపాడు: విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరిస్తామన్న సీఎం ప్రకటనతో సోమవారం జూలూరుపాడులో కాంట్రాక్ట్ కార్మికులు సబ్‌స్టేషన్ కార్యాలయ ఆవరణలో కార్మికులు సీఎం కేసీఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. టపాసులను కాల్చి మిఠాయిలను పంచారు. కార్యక్రమంలో టీఆర్‌వీకేఎస్ జిల్లా సహాయ కార్యదర్శి పూసాల లింగాచారి, పి.వెంకటేశ్వరరావు, కె.వినోద్, జి.రాజశేఖర్, గోపి, అనిల్, విజయ, వెంకట్, లాజర్ తదితరులు పాల్గొన్నారు.



క్షీరాభిషేకం చేస్తున్న కార్మికులు

ఎస్సీ హాస్టల్‌ను ఎత్తివేయొద్దు

పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా



ధర్నా చేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

ఇల్లెందురూరల్: ఇల్లెందులోని ఎస్సీ బాలుర హాస్టల్‌ను ఎత్తివేసే ఆలోచన విరమించుకోవాలని, వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో విద్యార్థులు తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పృధ్వీ, డివిజన్ కార్యదర్శి సీతారామరాజు మాట్లాడుతూ విద్యాసంవత్సరం ప్రారంభమై రెండు నెలలు పూర్తవుతున్నా విద్యార్థులకు సోప్ మనీ ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తూ వార్డెన్ విధులకు సక్రమంగా హాజరుకాకుండా ఎగనామం పెడుతున్నాడని ఆరోపించారు. హాస్టళ్లలల్లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, రెగ్యులర్‌వార్డెన్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. వర్షా కాలంలో విద్యార్థులకు వ్యాధులు ప్రభలకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. హాస్టల్ మూసివేయాలని ప్రయత్నిస్తున్న వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నరేష్, యశ్వంత్, నరేందర్, రాజు, సన్ని పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలి

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రదర్శన



ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యార్థులు

ఇల్లెందుటౌన్: ఇల్లెందు పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం ఇల్లెందు పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్‌కు అందించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కాళంగి హరికృష్ణ మాట్లాడుతూ ఎస్టీ బాలికల వసతిగృహంలో డైనింగ్ హాల్ లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దోమల నుంచి రక్షణ కోసం గుడ్‌నైట్ కాయిల్స్ ఇవ్వడంలేదన్నారు. మినిరల్ వాటర్ అందించడంలేదని తెలిపారు. అలాగే హైస్కూల్‌లలో బెంచీలు, విద్యుత్ లైట్లు, ఫ్యాన్‌లు మంచినీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి బయ్యా అభిమన్యూ, కళ్యాణ్, సాగర్, జ్యోతి, రమ్య, మమత, ప్రియాంక, సమత, అఖిల తదితరులు పాల్గొన్నారు.